సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 32 పేజీలు: 16 వెల: 8.00

చత్తీస్‌గఢ్‌లో బిజెపినేత దారుణ హత్య

పక్షం రోజుల్లోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్

5లో






## వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్‌నుంచి అమిత్‌షా

## బిజెపి తొలిజాబితాలో 195 మంది

### కేంద్ర మంత్రులు - 34, మహిళలు - 28

### ఒబిసి - 57, ఎస్సీ - 27, ఎస్టీ - 18

### తెలంగాణ నుంచి 9 మంది ఎంపిక

### పొత్తులు తేలని కారణంగా ఎపి వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశవ్యాప్తంగా బిజెపి ఆశావహులు ఎంతో ఆసక్తితోను, ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల జాబితా రానేవచ్చింది. తొలిజాబితాలో వందమంది పేర్లు ఉంటాయని అందరూ ఊహించారు. అంచనాలకు భిన్నంగా మొత్తం 195 మందితో బిజెపి తొలిజాబితాను సిద్ధంచేసింది. రాష్ట్రాలవారీగాచూస్తే పశ్చిమబెంగాల్ 27, మధ్యప్రదేశ్ 24, గుజరాత్ 15, రాజస్థాన్ 15, కేరళ 12, తెలంగాణ 9, జార్ఖండ్ 11, ఛత్తీస్‌ఘర్ 12, ఢిల్లీ ఐదు, జమ్ముకాశ్మీర్ రెండు, ఉత్తరాఖండ్‌లో ముగ్గురు, అరుణాచల్‌ప్రదేశ్ రెండు, గోవా ఒకటి, త్రిపుర ఒకటి అండమాన్ నికోబార్ ఒకటి, డామన్ అండ్ దయ్యూ ఒకటి చొప్పున అభ్యర్థులను ప్రకటించింది. తొలిజాబితాలో 28 మంది మహిళలు, యువతకు 47 స్థానాలిచ్చిన బిజెపి ఎస్సీలకు 27, ఎస్టీలకు 18స్థానాలు కేటాయించామని బిజెపినేత వినోద్ తావ్‌డే తెలిపారు. అలాగే తొలిజాబితాలో 57 మంది ఒబిసి అభ్యర్థులుంటే 34 మంది కేంద్ర మంత్రులకు కూడా టికెట్లు ఇచ్చింది.అయితే >>2

# కొత్త పథకాలతో మేనిఫెస్టో

- తుది మెరుగులు దిద్దుతున్న సిఎం జగన్
- ప్రత్యక్ష ఎన్నికల్లోకి విజయసాయి
- నెల్లూరు లోక్‌సభనుంచి పోటీకి అవకాశం
- తొమ్మిదవ జాబితాలో ఒక ఎంపి, రెండు అసెంబ్లీ సీట్లకు అభ్యర్థులు



**విజయవాడ,మార్చి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ 2024 సార్వత్రిక ఎన్నికలకు నూతన సంక్షేమ,అభివృద్ధి పథకాలతో నూతన మేనిపెస్టోను దాదాపు సిద్ధం చేసింది. వ్యవసాయం. విద్యా, వైద్యం,మహిళా సంక్షేమ,గ్రామీణాభివృద్ధి,ఉపాధి కల్పన, పారిశ్రామీకరణ, దీర్ఘకాలిక రుణాల మాఫీ తదితరంశాలు కీలకం పరిగణనలోకి తీసుకుని ఈ ఎన్నికల ప్రణాళికను రూపొందిస్తున్నారు. నవరత్నాల కార్యక్రమాలను అమలు చేస్తూనే మరో అయిదేళ్ల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ఈ ఎన్నికల ప్రణాళికను రూపొందిస్తున్నారు. దాదాపు పలు అంశాలల్లో పార్టీ సీనియర్‌నేతలతోను,సామాజిక,ఆర్థిక నిపుణులు, ఆర్థికవేత్తలతో సిఎం జగన్ చర్చించిన అనంతరమే ఈ ప్రణాళికను ఒక కొలిక్కి తెస్తారంటున్నారు. ఈ నెల 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మేనిఫేస్టోను సిఎం జగన్ విడుదల చేస్తారు. చంద్రబాబు,భవిష్యత్తు గ్యారెంటీ,ఆరు కీలక హామీలకు భిన్నంగా తాజా ఎన్నికల ప్రణాళికలో అమలుకు వీలైన అనేక అనుహ్యా సంక్షేమ పథకాలను ప్రకటిస్తారంటున్నారు.ఎన్నికల హామీలో ప్రతి అంశం ప్రజలల్లో విశ్వసనీయతను పెంచే దిశలో ఉంటాయన్నారు.

చివరి క్షణం వరకు ఎన్నికల ప్రణాళికలోని అంశాలు బయటకు వెలువడకుండా ఉండాలని సిఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. కేవలం టిడిపి అనుకూల సర్వే సంస్థలు వెల్లడించే సర్వే ఫలితాలు తప్పించి,జాతీయ మీడియా,రాష్ట్రంలోని కీలక సంస్థలు,ఆఖరికి టిడిపి అనుకూల మాధ్యమాలు జరిపిన సర్వేలు మన పార్టీకి అనుకూల రీతిలో ఉన్నాయని సిఎం జగన్ అందుబాటులో ఉన్న మంత్రులు,ఎంఎల్‌ఏలతో వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల జాబితా దాదాపు ఖారారు అయిందని ఆయన పార్టీ వర్గాలుకు చెబుతున్నాయి. స్వల్పమార్పులతో ఆయన తాజాగా తొమ్మిదవ జాబితాను రూపొందించారు. పార్టీలో కీలక వ్యూహకర్తల్లో ఒక్కరిగా ఉన్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని ఆయన ప్రత్యక్ష ఎన్నికల రంగంలోకి దించుతున్నారు. ఇక పార్టీ అభ్యర్ధులు, మార్పులు చేర్పులు చేస్తున్న సందర్భంలో అలిగి విపక్షాల గూటిలో చేరుతున్న ఎంఎల్‌ఎలు,ఎంపీల గురించి సిఎం జగన్ వద్ద పార్టీ నాయకులు ప్రస్తావిస్తుంటే, పార్టీ మీద,నాయకత్వం మీద నమ్మకం లేకుండా వాపును చూసి బలుపు అనుకునే వారి గురించి ఆలోచించడం అనసరమని సిఎం జగన్ వ్యాఖ్యానించారంటున్నారు.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే మనం అభ్యర్థులను మార్చాం,ఆయా కొత్త అభ్యర్థులను రహస్యంగా సేకరించిన ప్రజాభిప్రాయం మేరకు మాత్రమే నియమించామని జగన్ వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలు పార్టీని నమ్ముతున్నారు.మన వాళ్ళకు విశ్వసనీయత ఉంది. పార్టీ వారు పదవులను నమ్ముకుంటున్నారు. విపక్షాల అనుకూల మాధ్యమాల,నాయకుల ప్రలోభాలకు లొంగుతున్నారు. కానివ్వండి దెబ్బ వాళ్లకే.నొప్పి వాళ్లకే మనకెందుకు అని సిఎం జగన్ చమత్కరించారంటున్నారు. వైఎస్సార్సీ ఇన్‌చార్జిల తొమ్మిదో జాబితాను సిఎం జగన్ తీవ్ర కసరత్తు తరువాత ప్రకటించారు.ఈ జాబితాలో ఆయన నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా ఆయన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని ప్రకటించారు. మంగళగిరి అసెంబ్లీ స్థానానికి ఇప్పటి వరకు గంజి చిరంజీవిని సమన్వయకర్తగా కొనసాగిస్తారని భావించారు.ఎంఎల్ఏ ఆర్కే బ్యాక్ టు పెవిలియన్ అన్నట్లుగా తిరిగి పార్టీలో వచ్చినందున ఆయన మాటకు విలువనిస్తూ మురుగుడు లావణ్యను అభ్యర్థిగా ప్రకటించారు. గంజి చిరంజీవికి మరో కీలక బాధ్యతను సిఎం జగన్ అప్పగిస్తారంటు న్నారు. చిరంజీవి ఇప్పటికే చేనేత >>2

## హాథీరాంజీ మఠం 'మహంతు' బాగోతంపై తనిఖీలు



**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయశాఖ పరిధిలోని హాతీరాంజీమఠం కస్టోడియన్‌గా అర్జున్‌దాస్ మహంతు పాలనలో అక్రమాలు,అవినీతిపై రాష్ట్ర ధార్మికపరిషత్ అధికారులు తనిఖీలు చేపట్టారు. గత కొంత కాలంగా మఠం పాలన నుండి మహంతును తొలగించిన ప్రభుత్వం ఆ స్థానంలో ధార్మిక పరిషత్తుకు చెందిన అధికారిని నియమించిన విషయం విదితమే. ఆయన సారధ్యంలో శనివారం సాయంత్రం తిరుమలలోని హాతీ రాంజీ మఠం కార్యాలయంలో, మహంతు నివాసమున్న గదిలో దేవాదాయశాఖ అధికారి రామకృష్ణారెడ్డి, తిరుమల పోలీసులు, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాదాపు రెండుగంటలపాటు తనిఖీలు చేశారు. పలు రికార్డులు స్వాధీనం చేసుకుని పరిశీలించిన తరువాత మఠంకు సంబంధించి తిరుపతి, తిరుమలతోబాటు చిత్తూరు జిల్లాలో స్థలాల అమ్మకాలు, అనధికారికంగా ఆక్రమణలపై దర్యాప్తు చేపడతామని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

## 'సాగర్' కుడికాలువకు గోదావరి నీళ్లు తెస్తా

### వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత నాది

### పల్నాడుజిల్లాలో 'రా కదలిరా'సభలో చంద్రబాబునాయుడు

### టిడిపిలో చేరిన నరసరావుపేట వైఎస్సార్సీ ఎంపి లావు కృష్ణదేవరాయలు

**అమరావతి, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం రాత్రిపల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో నిర్వహించిన రా ..కదలిరా సభలో ఆయన మాట్లాడారు.. నేడు వైఎస్సార్సీ ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, లావు కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌లు టిడిపిలో చేరారని తెలిపారు.. స్వలాభం కోసం కాకుండా ప్రజా సేవ కోసం వీరు పార్టీలో చేరారని అన్నారు. మీ అందరి ఆమోదంతో ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించి వీరిని పార్టీలో చేర్చుకున్నామని అన్నారు. రేపు మరోఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి కూడ పార్టీలోచేరుతున్నారని అన్నారు. వైఎస్సార్సీలో సీటు కావాలంటే డబ్బులుకట్టాలని చంద్రబాబు, పవన్‌ను తిట్టాలన్నారు.. అవన్నీ మేం చేయలేమని వీరు టిడిపిలోచేరారని తెలిపారు. వరికెశెలపూడి ప్రాజెక్టుకు లావు కృష్ణదేవరాయులు అన్ని అనుమతులు తెచ్చారని, దాన్ని పూర్తిచేసే బాధ్యత టిడిపి-జనసేనదే అని అన్నారు.. అభివృద్ధికి మారుపేరు టిడిపి అని పేర్కొన్నారు.. విధ్వంసానికి ప్రతిరూపం వైఎస్సార్సీ అనిఅన్నారు.. పల్నాడులో నాకు ప్రాణసమానమైన నాయకులు, కార్యకర్తల్ని పోగొట్టుకున్నానని, పల్నాడుపులి కోడెల శివప్రసాద్‌ను మానసికంగా వేధించి ఆత్మహత్యకు పాల్పడేలా చేశారన్నారు.

ఎంతోమంది కార్యకర్తలు టిడిపి జెండా కోసం ఇక్కడ బలయ్యారని అన్నారు.. తోట చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలొదిలారని అన్నారు.అలాంటి కార్యకర్తల్ని నా జీవితంలో మర్చిపోని చెప్పారు. జంగమహేశ్వరపాడులో జల్లయ్యయాదవ్, దాచేపల్లిలో పురంశెట్టి అంకుల్, అంబాపురంలో దోమతోటి విక్రమ్, నరసరావుపేటలో మైనార్టీ సోదరుడు ఇబ్రహీంలను చంపారన్నారు. నకిరేకల్లులో మంత్రిబాయి అనే ఎస్టీ మహిళను అప్పు తీర్చనందుకు ట్రాక్టర్‌తో తొక్కించి చంపారి, తాజాగా రెంటచింతల మండలం మల్లవరంలో సామినిబాయిని నీళ్లు అడిగినందుకు ట్రాక్టర్‌తో తొక్కించి చంపారన్నారు. ఇవన్నీ నేను మర్చిపోనని, గురజాలలో11 మంది, మాచర్లలో 8మందిని జిల్లా వ్యాప్తంగా >>2



శనివారం హైదరాబాద్‌లో చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వసంత కృష్ణప్రసాద్

## టిడిపిలోకి 'వసంత'

### వైఎస్సార్సీకి మరో షాక్

### చంద్రబాబు సమక్షంలో చేరిన కృష్ణప్రసాద్

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీ ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్(కెపి) టిడిపిలో చేరారు. శనివారం ఉదయం ఆయన హైదారాబాద్‌లోని టిడిపి అధినేత చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు.చంద్రబాబు ఆయనకు పసుపు పచ్చ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఆయనతోపాటు మైలవరం నియోజకవర్గానికి చెందిన ఒక ఎంపిపి,ఇద్దరు వైస్ ఎంపీపీలు, 12మంది సర్పంచ్‌లు,ఆరుగురు ఎంపిటిసి సభ్యులు, ఏడుగురు సహకార సంఘాల అధ్యక్షులు,ఇద్దరు వైకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు టిడిపిలో చేరారు.మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు కుమారుడైన వసంత కృష్ణ ప్రసాద్ మొదటి నుంచి కాంగ్రెస్ అభిమానిగాను,వైఎస్సార్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్నారు.నందిగామ నియోజకవర్గంలో 1999లో దేవినేని వెంకటరమణ మరణానంతరం ఆయన టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన దేవినేని ఉమా మహేశ్వరరావుకు ప్రత్యర్థిగా, కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి >>2

## అమరావతి ప్రాంత కూలీ కుటుంబాలకు రూ. 21.97 కోట్లు విడుదల

**విజయవాడ,మార్చి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు ఎపి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇప్పటికే వారికి నెలనెల ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని 2500 లనుంచి రూ.5వేలకు పెంచింది.ఈ నెల నుంచి పెంచిన ఫించన్లు అమలులోకి తీసుకుని రానున్నది.వీటితో పాటు ఉచిత విద్య, వైద్య వసతుల కల్పనకు రూ.21.19 కోట్లు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను ప్రభుత్వ విడుదల చేసింది. సిఎం జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిధుల విడుదలను తక్షణ ప్రాతిపదికన అమలులోకి తీసుకుని వస్తూ రాష్ట్ర ప్రభుత్వ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసారు. ప్రభుత్వ ఈ తాజా ఉత్తర్వుల వలన అమరావతి ప్రాంత వ్యవసాయ కూలీలకు మంచి ప్రయోజనం లభిస్తోంది.

## సముద్రంలో ముగ్గురు విద్యార్థులు గల్లంతు

### మహాబలిపురం వద్ద దుర్ఘటన

### విహారయాత్ర మిగిల్చిన విషాదం

### ముగ్గురూ పలమనేరు కాలేజి స్టూడెంట్లు



విజయ్ (ఫైల్) మోనిష్ (ఫైల్) ప్రభు (ఫైల్)

**చిత్తూరు, మార్చి 2 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులను విషాదం వెంటాడింది. కాలేజీ సెలవు కావడంతో స్నేహితులతోకలిసి తమిళనాడు రాష్ట్రం మహాబలిపురం వెళ్లిన విద్యార్థుల్లో ముగ్గురు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. మహాబలిపురం సముద్రం ముగ్గురు విద్యార్థులను కబళించింది. సముద్రంలో కొట్టుకుపోయి మృతిచెందిన విద్యార్థుల్లో బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి పంచాయతీ కెసి.పల్లి గ్రామంకు చెందిన విజయ్(19), మోనిష్(19), పులిచెర్ల మండలానికి చెందిన ప్రభు(19)లు వున్నారు. ఇందులో విజయ్ మృతదేహం గజ ఈతగాళ్లకు లభ్యం కాగా మిగిలిన మోనిష్, ప్రభుల మృతదేహాల కోసం సముద్రంలో గాలిస్తున్నారు. వివరాలిలా వున్నాయి. పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించడంతో >>2

## సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం

### పొత్తులుంటే సరి.. లేకున్నా సైసై

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్‌తో రాష్ట్ర నేతల చర్చలు



**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల కోసం బిజెపి రాష్ట్ర విభాగం సర్వసన్నద్ధమవుతుంది. అభ్యర్థుల ఎంపిక,పొత్తులపై పార్టీ కేంద్ర నేతలు చర్చలు ప్రారంభించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాలు మేరకు పార్టీ జాతీయ సహ సంఘటనా కార్యదర్శి శివప్రకాష్ ఢిల్లీ నుంచి బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. శనివారం, ఆదివారం ఆయన పార్టీ అభ్యర్థులు ఎంపిక, ఏ నియోజకవర్గంలో పోటీకి దిగవచ్చు,ఎన్ని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేయవచ్చుననే అంశాలపై ఆయన రాష్ట్ర నాయకులతో చర్చిస్తున్నారు. బిజెపి రాష్ట్రంలో టిడిపి, జనసేనతో పొత్తుకు సంబంధించి నాయకులనుంచి పెద్దగా స్పందన రాలేదంటున్నారు.

బిజెపి చీఫ్ పురందేశ్వరి ఈ అంశంలో అధిష్టానం నిర్ణయాన్ని గౌరవిస్తామని క్లుప్తంగా వ్యాఖ్యానించినట్లు తెలిపారు. పొత్తులు లేకుండా పోటీ చేయగలమా? లేదా? అనే అంశంపై శివప్రకాష్ ఆరా తీసారు.బిజెపితో జనసేన పొత్తు అంశంపై పవన్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించినట్లు చెప్పారంటున్నారు.అంతే కాకుండా మన నిర్ణయంతో నిమిత్తం లేకుండా జనసేన-బిజెపి కలిసి 118 అసెంబ్లీ స్థానాల్లో పొత్తులో ఉన్నట్లు ప్రకటించాయని, వాటిలో 24 జనసేనకు కేటాయించగా,ఆ పార్టీకి మూడు పార్లమెంటు సీట్లు ఇచ్చారని తెలిపారు. మిగిలిన సీట్లు మనతో పొత్తు విషయం తెలిస్తే ప్రకటిస్తారని విష్ణుకుమార్‌రాజు చెప్పినట్లు సమాచారం. ఆదినారాయణరెడ్డి పొత్తున్నా లేకపోయిన పార్టీకి రాష్ట్రంలో మంచి ఆదరణ ఉందని స్పష్టం చేసినట్లు సమాచారం.తాను జమ్మలమడుగు నుంచి రంగంలో ఉంటానని చెప్పినట్లు తెలుస్తోంది..ఈ సమావేశంలో ఈ రోజు ఎక్కువ మంది నాయకులు టిడిపితో పొత్తుకు ఆసక్తి చూపలేదంటున్నారు. పొత్తు ఉన్నా >>2

3-3pg2exHMNWJQE.qxd:3-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1





శనివారం బీహార్‌లోని ఔరంగాబాద్‌లో ఒకేవేదికపై ప్రధాని మోడీ, నితీశ్ కుమార్

# బిజెపి తొలిజాబితాలో 195 మంది

>> మిత్రపక్షాలతో పొత్తులున్న రాష్ట్రాల్లో మాత్రం సీట్లఖరారును కొన్నింట పక్కనపెట్టింది. ఆదిశగా చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కస్థానానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. తెలుగుదేశం పార్టీ, జనసేనలతో కలిసి పోటీచేస్తుందా లేక ఒంటరిగానే ఆంధ్రప్రదేశ్‌లో పోటీకి వస్తుందా అన్నది తేలాల్సి ఉంది. విశ్వసనీయ వర్గాలసమాచారంప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థానాలు తమకు కేటాయించాలని ముందుగానే బిజెపి హుకుం జారీచేసిందని తెలుస్తోంది. అందువల్లనే టిడిపి, జనసేనపార్టీలు పూర్తిస్థానాలనుప్రకటించలేదు. బిజెపి కోరిన స్థానాలపై స్పష్టతవస్తే తమ పూర్తి అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని చూస్తున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టిచూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో అభ్యర్థుల జాబితాను రెండోదశజాబితాలో విడుదల చేయవచ్చని లేనిపక్షంలో చిట్టచివరి జాబితాకే ఎపి పరిమితం అవుతుందనినేతలు చెపుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వారణాసినుంచే పోటీచేస్తుంటే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్‌సింగ్ లక్నో, కేంద్రమంత్రి స్మృతి ఇరాని మళ్లీ అమేథి నుంచే పోటీచేస్తున్నారు. అదేవిధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి గాంధీనగర్ స్థానం నుంచే పోటీలో ఉన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌నుంచి కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు, ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి, కేరళలోని త్రిశూర్‌నుంచి సురేష్‌గోపి, మధ్యప్రదేశ్‌లోని విదిశా నియోజక వర్గం నుంచి మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు పోటీలో ఉన్నారు. కాగా అస్సాం మాజీ సిఎం శరభానందసోనోవాల్ అక్కడ దిబ్రూగఢ్‌నుంచి పోటీచేస్తున్నారు. అలాగే ప్రస్తుత కేబినెట్‌లోని పరసోత్తం రూపాలా రాజ్‌కోట్‌నుంచి పోటీలో ఉంటే పోర్‌బందర్‌స్థానంనుంచి కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుక్‌భాయ్ మాండవీయ పోటీలో ఉన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లోని ఉధమ్‌పూర్ నుంచి ప్రస్తుత మంత్రి డా.జితేంద్రసింగ్ పోటీ చేస్తారు. ఇక జమ్మునుంచి ఆరాష్ట్ర బిజెపి చీఫ్ జుగల్‌కిశోర్‌శర్మకు టికెట్ ఇచ్చింది. జార్ఖండ్‌లోని ధుంకా ఎస్టీస్థానంనుంచి సునీల్‌సోరెన్‌పోటీచేస్తే గోడ్డా స్థానంనుంచి నిశికాంత్‌దూబే కుంటి ఎస్టీ స్థానంనుంచి అర్జున్‌ముండా, హజారిబాగ్‌నుంచి మనిశ్ జైస్వాల్‌లు పోటీలో ఉంటారు. హజారి బాగ్‌నుంచి జయంత్‌సిన్హా ఇప్పటివరకూ ప్రాతినిధ్యం వహిస్తే ఈసారి ఆస్థానం జైస్వాల్‌కు కేటాయించారు. ఇక కేరళలోని త్రిశూర్‌నుంచి సురేష్ గోపి పోటీచేస్తుంటే పతనంథిట్టస్థానంనుంచి కేంద్ర రక్షణశాఖ మాజీ మంత్రి ఏకె ఆంటోని కుమారుడు అనిల్‌కె ఆంటోని పోటీలో ఉన్నారు. ఇప్పటికే కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న వి.మురళీధరన్ అట్లింగల్‌నుంచి ఐటి, సైబర్‌క్రైమ్‌శాఖల మంత్రి రాజీవ్‌చంద్రశేఖం తిరువనంతపురం నుంచి పోటీ చేయనున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే గుణ స్థానంనుంచి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా స్థానంనుంచి మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు పోటీలో ఉన్నారు. ఇక రాజస్థాన్‌లోని బికనీర్ ఎస్సీ స్థానంనుంచి అర్జున్ రామ్ మేఘవాల్, ఆల్వార్‌నుంచి భూపేంద్ర యాదవ్‌లు పోటీలో ఉన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ జోధ్‌పూర్ నుంచిపోటీలో ఉంటే ప్రఖ్యాత కోట స్థానంనుంచే మళ్లీ స్పీకర్ ఓంబిర్లా పోటీలో ఉంటారు. అలాగే త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్‌కుమార్‌దేబ్ త్రిపుర వెస్ట్‌నుంచి పోటీలో ఉంటారు. ఇక యూపిలోని తన సొంత నియోజకవర్గం మధురనుంచే హేమమాలిని పోటీలో ఉన్నారు. హూగ్లీ స్థానంనుంచే సిట్టింగ్ ఎంపి లాకెట్‌ఛటర్జీ పోటీలో ఉంటారు. వీరుకాకుండా సిట్టింగ్ ఎంపిల్లో అధికశాతం టికెట్లు కూడా దక్కించుకున్నట్లు ప్రస్తుత 195 స్థానాల జాబితాను బట్టి తెలుస్తోంది.

# కొత్త పథకాలతో మేనిఫెస్టో

>> రంగానికి సంబంధించి క్యాబినేట్ స్థాయి పదవిలో ఉన్నారు.వైకాంగ్రెస్ టిక్కెట్టు దక్కక పోవడంతో చిరంజీవి కంటనీరు పెట్టుకున్నారని. టిడిపిలో చేరతారంటున్నారు. కర్నూలు ఎంఎల్ఎ సీటును అధికారికంగా రిటైర్ట్ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్‌కే కేటాయిస్తున్నట్లు సిఎం జగన్ అధికారికంగానే వెల్లడి చేసారు.మేనిఫెస్టో రూపకల్పన పూర్తి కావోస్తున్న క్రమంలో సిఎం జగన్ ఆయా నియోజకవర్గాల్లో పార్టీ టిక్కెట్లు లభించకపోయినా, పార్టీని వీడని ప్రజాప్రతినిధుల తోను,అసంతృప్తి వాదులతోను నేరుగా సంప్రదింపులు జరుపుతారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు ఈ పర్యాయం ఆయా నియోజకవర్గాల్లో సీట్లు కేటాయించామన్నారు.సామాజిక న్యాయం చేయాలని ఆలోచన,ఆయా నియోజకవర్గాల్లో స్థానికంగా ఆయా వర్గాల సంఖ్యాబలాన్ని దృష్టిలో ఉంచుకుని మనం ఈ నిర్ణయం తీసుకున్నామన్న విషయం గ్రహించాలని సిఎం జగన్ పార్టీ నేతలతో వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం,కృష్ణా జిల్లా పెనమలూరుల్లో మనం బిసి అభ్యర్ధులను నిలబడితే విపక్షాలు వ్యాఖ్యానాలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఈ రెండు నియోజక వర్గాల్లో మన అభ్యర్థులు ఘనవిజయాలను సాధిస్తారని సిఎం జగన్ వ్యాఖ్యానించారంటున్నారు.మనం వద్దకున్న వారిని చంద్రబాబు చేరదీస్తున్నారు. కనీసం అక్కడ ఆయన పార్టీకి అభ్యర్ధులు కుడా లేని పరిస్థితి అన్నారంటున్నారు.మొత్తమ్మీద వైనాట్ 175 అనే నినాదానికి అనుకూలరీతిలో వచ్చే ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధిస్తామనే నమ్మకంతో సిఎం జగన్ ఉన్నారు. దాదాపు మన అభ్యర్ధుల ఖరారు పూర్తయింది. మార్పులు, చేర్పులు చేసిన అభ్యర్ధుల వివరాలే ప్రకటించాం, మిగతా వాటిలో పాతవారే అభ్యర్థులుగా ఉంటారని సిఎం జగన్ వెల్లడిచేసినట్లు సమాచారం.

# టికెట్ ధరలు తగ్గించిన భారతీయ రైల్వే!





**న్యూఢిల్లీ, మార్చి 2:** కరోనా సమయంలో భారతీయ రైల్వే ప్యాసింజర్ రైళ్లనన్నింటినీ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మారుస్తూ వాటి చార్జీలను కూడా భారీగా పెంచింది. చిన్న చిన్న స్టేషన్లలో రైళ్లను నిలుపుదల చేయడం కూడా నిలిపివేసింది. పెద్ద పెద్ద స్టేషన్లలోనే ఆపేలా చర్యలు తీసుకుంది. దగ్గరలోని నగరాలు, పట్టణాల మధ్య తిరిగే మెమొ, డెముతోపాటు ప్యాసింజర్ రైళ్ల టికెట్ ధరలను కూడా పెంచింది. దీనిపై దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. కనిష్టంగా రూ.10 ఉండే టికెట్ ధరలను కూడా రూ.35 నుంచి రూ.55కు పెంచారు. చిరువ్యాపారులకు, సామాన్యులకు ఇవి మోయలేని భారంగా మారాయి. కరోనా అదుపులోకి రావడంతోపాటు రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతుండటంతో ప్యాసింజర్ రైళ్ల ఛార్జీలు తగ్గించాలని అధికారులు నిర్ణయంతీసుకున్నారు. ధరల తగ్గింపు కూడా తక్షణమే అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న మెమె, డెము, సున్నా నెంబర్‌తో తిరిగే రైళ్లు, ఎక్స్‌ప్రెస్ పేరుతో తిరుగుతున్న ప్యాసింజర్ రైళ్ల ఛార్జీలను 50 శాతానికి తగ్గించారు. దీనికి సంబంధించి వివరాలను రైల్వేబోర్డు జోనల్ మేనేజర్లకు పంపించింది. ఇప్పటికే టికెట్ ధరలను సవరించగా, యుటిఎస్‌లో కూడా మార్పులు చేశారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 10,748 రైళ్ల నడుస్తుండగా భవిష్యత్తులో వీటి సంఖ్యను 13వేలకు పెంచబోతున్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో కొత్తగా మూడువేల రైల్లు పట్టాలెక్కుతాయి. సంవత్సరానికి 5 వేల కిలోమీటర్ల ట్రాక్ అందుబాటులో వస్తుంది. వీటికి అనుగుణంగా కొత్త రైళ్లు కూడా ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. సంవత్సరానికి 800 కోట్ల మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను వెయ్యి కోట్లకు పెంచేలా రైల్వే చర్యలు తీసుకుంటోంది. ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు పుష్ అండ్ పుల్ సాంకేతికతతో రైళ్లను రూపొందిస్తోంది.

# ఎన్నికలకు సిద్ధం

>> లేకున్నా పోటీకి సిద్ధమవుతామని ఒంటరిగా పోటీచేసినా కొన్ని నియోజకవర్గాలు గెలవమని తెలిపారంటున్నారు.విజయవాడ సెంట్రల్, తాడేపల్లిగూడెంతో సహా అసెంబ్లీ స్థానాలు పొత్తులేకుండానైనా సరిగ్గా దృష్టిపెడితే గెలుస్తామని వివరించారంటున్నారు.రేపుకుడా అభిప్రాయసేకర సమావేశం జరుగుతుంది.ఆ తరువాత పొత్తు అంశంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఈ క్రమెంలో ఎంపీ సిఎం రమేష్, ఆదినారాయణ రెడ్డి,విష్ణుకుమార్,పురందేశ్వరి,కిరణ్‌కుమార్ రెడ్డి, సత్యకుమార్ వంటి అగ్రనేతలతో శివప్రకాశ్‌తో విడివిడిగా సమావేశమయ్యారు.



శనివారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలు

# గోదావరి నీళ్లు తెస్తా

>>30 మంది టిడిపి కార్యకర్తలను వైస్సార్సీ కార్యకర్తలు పొట్టనపెట్టుకున్నారని అన్నారు. గ్రామాల్లో ఉండనీయకుండా టిడిపి కార్యకర్తల్ని వేధించారన్నారు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదన్నారు. నేను కన్నెర్ర జేస్తే వైకాపానేతలు బయట తిరగలేరన్నారు. పల్నాడులో నరహంత కుల్ని ఎవరినీ వదిలిపెట్టను అని అన్నారు.

**పల్నాడు జిల్లాకు హామీలు :**

నాగార్జునసాగర్ కుడి కాల్వలకు గోదావరి నీళ్లు తీసుకొస్తామని, వరికెపూడి ప్రాజక్టును పూర్తిచేస్తామని చంద్రబాబు తెలిపారు. వాటర్‌గ్రిడ్ పూర్తి చేసి ఇంటింటికీ మంచినీరు అందిస్తామని తెలిపారు. బుగ్గవాగు నుంచి గ్రావిటీ ద్వారా దాచేపల్లి, పిడుగురాళ్లకునీళ్లిస్తామని తెలిపారు. తంగెడ, కొత్తపాలెం, పిల్లుట్ల గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి నీరిస్తామని తెలిపారు. గురజాలలో టిడిపి హయాంలో నిర్మించిన ఇళ్లన్నీ పూర్తిచేసిఇస్తామని, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. రోడ్లకు మహర్దశ తీసుకొస్తామని, సమసమాజ స్థాపనకు చాపకూడు పల్నాటి బ్రహ్మనాయుడు అని ఆయన స్ఫూర్తితో కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. పల్నాడులో పారాల్సింది రక్తపాతం కాదని, నీళ్లు అని అన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## కరవు మండలాల్లో 100రోజుల పనిదినాలు కల్పించాలి: సిఎస్ జవహార్ రెడ్డి

**విజయవాడ, మార్చి 2, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా నేడు(ఆదివారం) జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్రంలో విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంబందితశాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో పల్స్ పోలియోతోపాటు పలు అంశాలపై ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జవహార్‌రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5సంవత్సరాలలోపు వయస్సు గల 53,35,519మంది చిన్నారులకు పోలియో నివారణా చుక్కల మందు వేసేందుకు 37,465 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం 1693 మొబైల్‌టీంలు, 1087 ట్రాన్సిట్ టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆదివారం బూత్‌లలో చుక్కల మందు వేస్తారని, మిగిలిన చిన్నారులకు గ్రామీణ ప్రాంతాల్లో 4,5తేదీల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో 4,5,6 తేదీల్లో ఆరోగ్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు చుక్కలమందు వేస్తారని చెప్పారు. మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఐదుసంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో నివారణా చుక్కలమందు వేసేలే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్యఆరోగ్యశాఖతో పాటు, విద్యా, స్త్రీశిశు సంక్షేమశాఖ, మున్సిపల్, పిఆర్అండ్ఆర్డీ, ఆర్‌టిసి తదితర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియోను జయప్రదం చేయాలని కోరారు. కరువు మండలాల్లో ఉపాధిహామీ పనులు, తాగునీరుపై మాట్లాడుతూ కరువు మండలాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పనిదినాలు తప్పనిసరిగాకల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటికి ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పప్పు దినుసులు, నూనెగింజల సేకరణపై సిఎస్ మాట్లాడుతూ మినుములు, పెసలు, వేరుశనగ తదితర పంట ఉత్పత్తులను మద్దతుధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని, ఎరువుల ధరలను నిరంతరం పరిశీలించాలని ఆదే శించారు.

# విద్యార్థులు గల్లంతు

>> అధికారులు కళాశాలకు సెలవు ప్రకటించారు. పలమనేరు డిగ్రీ కళాశాలలో బిఎస్సీ(డిఎహెచ్) ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు సైతం ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. జాబ్ మేళా ముగియడం, శుక్రవారం కళాశాలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి విహారయాత్ర ట్రిప్‌కు సిద్ధమయ్యారు. ఈ మేరకు మొత్తం 18 మంది విద్యార్థులు పలమనేరు నుండి వాహనం మాట్లాడుకుని శుక్రవారం మధ్యాహ్నం మహాబలిపురానికి బయలుదేరారు. విహారయాత్రకు బయలుదేరిన పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థుల్లో 11 మంది అబ్బాయిలు, 7 మంది అమ్మాయిలు వుండగా ఇతర కళాశాలకు చెందిన ఇద్దరు అబ్బాయిలు వున్నారు. వీరందరు మహాబలిపురంకు శుక్రవారం రాత్రి చేరుకొని అక్కడే బస చేశారు. ఆపై శనివారం తెల్లవారుజామున సముద్ర స్నానం చేయడానికి స్నేహితులందరు కలిసి సముద్రానికి వెళ్లారు. సముద్రంలో కొద్దిసేపు ఉత్సాహంగా గడిపిన విద్యార్థులకు సముద్ర అలల రూపంలో మృత్యువు వెంటాడింది. సముద్రంలో విద్యార్థులు ఆడుకొంటూ కొంత ముందుకు వెళ్లడం, అదే సమయంలో పెద్ద అలలు రావడం, ఆ అలల తాకిడిలో ముగ్గురు విద్యార్థులు సముద్రంలో గల్లంతయ్యారు. అలలు వెళ్లిన కొద్ది సేపటికి సముద్రం ప్రశాంతం కావడంతో సముద్రంలో ఆటల పాటలతో ఉత్సాహంగా గడుపుతున్న విద్యార్థులకు తమ స్నేహితులు ముగ్గురు కన్పించకపోవడంతో ఆందోళన చెందారు. సముద్రంలో వెతికినప్పటికీ తమ స్నేహితులు ముగ్గురు కన్పించకపోవడంతో స్నేహితుల్లో ఆందోళన పెరింది. కొద్దిసేపటికే అలల తాకిడికి తమతో పాటు ఆటల పాటలతో మునిగి తేలుతున్న ముగ్గురు స్నేహితులు సముద్రంలో గల్లంతయ్యారని తెలియడంతో విద్యార్థుల్లో విషాద ఛాయలు అలముకొన్నాయి. కొద్దిసేపటికి గల్లంతు అయిన తమ స్నేహితులు ఎవరో గుర్తించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. అప్పటికే మహాబలిపురం పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకొని మహా గజ ఈతగాళ్లతో గల్లంతు అయిన విద్యార్థుల ఆచూకీ కోసం గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో గజ ఈతగాళ్లకు మృతి చెందిన విజయ్ మృతదేహం లభించింది. మిగిలిన ఇద్దరి మృతదేహాల కోసం సముద్రంలో గాలింపులు చేస్తున్నారు. తమ పిల్లలు సముద్రంలో గల్లంతు అయిన సమాచారం తెలిసిన వెంటనే బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి పంచాయతీ కెసిపల్లి గ్రామంలో విషాధచాయలు అలముకొన్నాయి. అలాగే పులిచెర్ల మండలంకు చెందిన ఒక విద్యార్థి సముద్రంలో గల్లంతు కావడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది. తమ పిల్లలు సముద్రంలో గల్లంతైన విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలిపించుకొంటూ మహాబలిపురంకు బయలుదేరి వెళ్లారు. అలాగే మహాబలిపురంలో మృతి చెందిన ముగ్గురు విద్యార్థులు మినహా మిగిలిన విద్యార్థులు విషాదంతో అక్కడి నుండి స్వస్థలం చేరుకోవడానికి వారి వాహనంలో బయలుదేరారు. ఈ మేరకు తమిళనాడు మహాబలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిడిపిలోకి 'వసంత'

>> దిగారు. ఓటమి పాలైన కాంగ్రెస్ పక్షాన గట్టిగా నిలబడ్డారు.2004 ఆయన తిరిగి దేవినేని ఉమాపై పోటీకి సిద్ధమైన తరుణంలో తండ్రి అభ్యర్ధన మేరకు ఆయన అవకాశం ఇచ్చి పోటీ నుంచి తప్పుకున్నారు. రాష్ట్రమంతటా కాంగ్రెస్ గెలిచినా నందిగామలో టిడిపి అతిస్వల్పతేడా గెలిచింది. స్థిరాస్థి, జిన్నింగ్ మిల్లు రంగాల్లో అనంతర కాలంలో బిజిగా ఉన్న నియోజకవర్గ రాజకీయాల్లో చురుగ్గానే పాల్గొన్నారు. టిడిపికి కంచుకోట అన్న స్థితిలో ఉన్న నందిగామను కాంగ్రెస్‌కు పటిష్టంగా నిలిపారు.2009 నందిగామ ఎస్సీ నియోజకవర్గం కావడంతో దేవినేని ఉమా మైలవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. 2014 ఎన్నికల ముందు ఆయన టిడిపిలో చేరారు.అయితే దేవినేని ఉమా తనను పార్టీలో అవమనాలు పాలు చేస్తున్నారనే అభియోగించి టిడిపి నుంచి బయటకు వచ్చేసారు.2019 ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి అనుహ్యంగా అప్పటికి మంత్రిగా ఉన్న దేవినేని ఉమాపై భారీ మేజార్టీతో గెలుపొందారు. వైఎస్ జగన్ తొలి,మలి మంత్రివర్గ ఏర్పాటుల్లో ఆయనకు స్థానం దక్కుతుందనే ప్రచారం జరిగినా అది జరుగలేదు.ఈ అవకాశం పెడన ఎంఎల్ఎ జోగి రమేష్‌కు దక్కింది.అప్పటి నుంచి రమేష్‌కు ఆయన మధ్య తీవ్ర విబేధాలు పొడచూపాయి.మంత్రి స్వతహా మైలవరానికి చెందిన వారు.ఆయన అనుచరులు నియోజకవర్గంలో తనకు ఇబ్బంది కలిగిస్తున్నరని కెపి సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఎం జోక్యంతో కెపి మెత్తబడినా ప్రభుత్వ వైఖరిపై అనేక సందర్భాల్లో ప్రత్యక్ష ఆరోపణలు చేసారు.ఇటీవల ఆయన అభివృద్ధి పనులు ప్రభుత్వం చేయడం లేదని నేరుగా ఆరోపించారు.కొన్ని రోజుల తరువాత ఆయన తాను టిడిపిలో చేరుతున్నట్టు ప్రకటించారు.నేడు ఆ పనిచేసారు.టిడిపిలో చేరిన అనంతరం వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎపి అభివృద్ధి పారిశ్రామికపరంగా జరగాలన్నారు.అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాల వలన ఉపయోగం లేదన్నారు.అందుకే తాను టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, విజయవాడ పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జి కేశినేని చిన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 03-03-2024, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
సప్తమి ఉ 8:46 , అనూరాధ మ 3:54
వ,రా 09:36 -11:14,
దు:సా 04:44 - 05:31,
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వారాఫలం

**మేషం:** గృహ సమస్యల నుండి బయటపడతారు. స్నేహ ఒప్పందాలు బలపడతాయి

**వృషభ:** అకారణముగా ఒక మిత్రుడితో విరోధం రాకుండా జాగ్రత్త వహించండి

**మిథునం:** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటుపాట్లు తప్పక పోవచ్చు.శుభవార్త వింటారు.

**కర్కాటకం:** విపరీతమైన పని ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని చెడగొట్టవచ్చు.దైవానుగ్రహం

**సింహం:** ధైర్యంతో తీసుకున్న ఒక నిర్ణయం సరికొత్త మలుపుకు దారి తీస్తుంది. వస్త్ర లాభం

**కన్య:** మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి.కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల :** వాహన, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి .

**వృశ్చికం:** నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.సంబంధాలు కుదురుతాయి.

**ధనుస్సు:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. వాహనాలు కొనుగోలు.

**మకరం** ::నూతన వస్తువులు,ఆభరణాలు,వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** శుభకార్యాలు ఘనంగా చేస్తారు. పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మీనం** :ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:02/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 353299
2nd Prize Rs.7000/- 43664
3rd Prize Rs.3500/-
05524 14973 30342 40426 55520
62190 62902 66945 94146 95472
4th Prize Rs.200/-
0391 1749 2260 5782 7456 8898 9091
9802 9914 9998
5th Prize Rs.100/-
1018 2012 2134 2771 3400 3856 4882
5908 6482 9157
6th Prize Rs.50/-
0023 1554 3452 4802 6608 7571 9148
0030 1641 3457 4866 6738 7584 9296
0139 1835 3484 4990 6739 7828 9391
0248 2159 3495 5056 6811 7959 9408
0259 2250 3627 5132 6862 8096 9441
0275 2278 3694 5211 6872 8125 9667
0288 2491 3812 5244 6957 8273 9809
0465 2698 3907 5275 6964 8317 9900
0495 2931 4013 5452 7177 8467 9922
0659 2934 4030 5825 7304 8588 9946
0762 3177 4192 5921 7485 8664
0840 3347 4419 5995 7507 8680
0973 3357 4425 6153 7527 8989
1178 3359 4591 6358 7533 9048
1441 3403 4711 6571 7534 9139

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 652837
2nd Prize Rs.7000/- 93088
3rd Prize Rs.3500/-
04890 21491 45267 67003 69766
72404 81280 88364 95341 96116
4th Prize Rs.200/-
1105 1727 2262 4095 4463 4597 5503
5897 6456 7718
5th Prize Rs.100/-
0673 1187 4088 4699 4903 4982 5563
6550 7412 9537
6th Prize Rs.50/-
0152 1815 3240 4926 5925 7941 9038
0194 1825 3309 4930 6009 8027 9045
0205 1838 3626 4963 6057 8032 9052
0235 1845 4037 5201 6098 8052 9320
0625 1862 4070 5232 6170 8161 9583
0727 1881 4208 5264 6201 8287 9685
1100 2079 4312 5310 6238 8353 9743
1131 2283 4414 5331 6254 8463 9811
1190 2473 4426 5347 6445 8468 9825
1347 2920 4542 5464 6989 8480 9975
1352 2949 4544 5572 7272 8519
1386 3002 4549 5700 7296 8588
1597 3177 4661 5746 7441 8638
1690 3216 4736 5890 7470 8706
1767 3234 4916 5916 7597 9004

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:02/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 167150
2nd Prize Rs.7000/- 02620
3rd Prize Rs.3500/-
09507 13837 23115 31435 44461
63197 70780 79342 83749 95530
4th Prize Rs.200/-
0020 1252 1657 4771 4994 6687 7326
8884 9515 9909
5th Prize Rs.100/-
1185 1387 2146 3457 3800 7004 7022
8328 8441 9107
6th Prize Rs.50/-
0024 1426 2869 4819 6064 7548 8792
0099 1745 2877 4911 6198 7752 8793
0114 1958 2962 4949 6323 7825 8878
0282 2059 3094 5045 6417 7922 9127
0292 2087 3204 5413 6654 8034 9475
0319 2119 3285 5465 6688 8146 9549
0420 2121 3299 5548 6696 8158 9607
0516 2182 3482 5626 6749 8208 9621
0574 2358 3703 5713 6752 8335 9750
0614 2480 3736 5754 6846 8492 9894
0703 2571 3937 5908 6854 8501
0778 2604 3967 5972 6953 8503
0967 2633 3969 5981 7125 8642
1244 2792 4240 5986 7254 8722
1359 2841 4286 6046 7544 8773

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 768404
2nd Prize Rs.7000/- 61715
3rd Prize Rs.3500/-
07904 34078 48343 58019 59535
63339 70663 71103 81441 87704
4th Prize Rs.200/-
0394 1352 4272 4332 5275 5355 5599
6048 6556 6676
5th Prize Rs.100/-
1487 2132 2142 2324 2405 6425 8255
8433 9019 9124
6th Prize Rs.50/-
0037 1489 3268 5645 6717 8021 9339
0089 1498 3353 5653 6753 8064 9352
0090 1760 3594 5695 6791 8243 9542
0125 1783 3949 5882 6905 8296 9555
0428 1787 3993 5953 6971 8534 9569
0445 1855 4071 6002 7161 8622 9587
0528 2184 4461 6273 7355 8639 9723
0676 2412 4641 6283 7529 8711 9729
0706 2520 4922 6313 7567 8747 9875
0940 2790 5027 6327 7641 8867 9986
1202 2810 5257 6345 7839 9044
1239 2842 5329 6364 7863 9056
1367 2871 5395 6381 7913 9106
1369 2991 5503 6553 8011 9175
1488 3071 5530 6715 8014 9234

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:02/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 224182
2nd Prize Rs.7000/- 33562
3rd Prize Rs.3500/-
06058 09696 15526 20153 40365
56064 58226 72152 89471 94060
4th Prize Rs.200/-
2779 3045 3365 3903 4801 5528 6102
7943 8636 9420
5th Prize Rs.100/-
1396 2279 3213 3270 3764 5880 6336
8055 8299 8475
6th Prize Rs.50/-
0008 1010 2296 4284 5954 7379 9167
0058 1188 2561 4357 5993 7392 9207
0318 1280 2716 4533 6057 7544 9242
0335 1286 2933 4540 6348 7569 9435
0428 1484 2953 4618 6367 7667 9663
0625 1710 3025 4820 6524 7720 9782
0719 1750 3258 5021 6531 7797 9878
0774 1836 3385 5088 6536 7852 9884
0814 1849 3793 5191 6707 8111 9903
0849 1953 3812 5239 7019 8117 9939
0862 1995 3881 5487 7196 8326
0931 2024 4011 5576 7204 8604
0983 2186 4090 5583 7233 8759
0990 2237 4137 5730 7314 8784
1002 2284 4238 5788 7315 9127

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 469176
2nd Prize Rs.7000/- 52340
3rd Prize Rs.3500/-
09791 12342 33868 43368 45478
54832 61469 75259 80846 94008
4th Prize Rs.200/-
0661 1186 2512 2975 5515 6286 6562
6744 7790 9126
5th Prize Rs.100/-
0096 2090 2403 2887 5048 5152 6048
6233 8074 9971
6th Prize Rs.50/-
0145 1965 3295 5524 6834 7777 9591
0220 2011 3328 5558 6844 7947 9594
0390 2028 3641 5635 6871 8052 9653
0637 2221 3663 5695 6877 8254 9657
0891 2259 3902 5733 6989 8318 9685
0969 2315 4341 5849 7036 8362 9742
1041 2328 4419 5851 7096 8416 9745
1109 2378 4438 5856 7243 8522 9767
1323 2426 4936 6133 7304 8782 9867
1400 2931 5097 6191 7316 8801 9995
1620 3139 5172 6357 7451 8982
1704 3175 5286 6360 7584 9008
1711 3208 5345 6552 7598 9233
1747 3231 5418 6601 7640 9531
1768 3234 5437 6672 7674 9590

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:02/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 512268
2nd Prize Rs.7000/- 03480
3rd Prize Rs.3500/-
32324 35558 39264 41142 52434
65028 76442 82956 91528 99172
4th Prize Rs.200/-
1407 1511 1896 6214 6266 6437 6650
8360 8671 9611
5th Prize Rs.100/-
0322 1679 2597 3175 4105 4306 4692
6913 7372 7691
6th Prize Rs.50/-
0047 1642 3658 4824 6949 8398 9423
0119 1961 4017 4879 6973 8448 9491
0139 2205 4100 4977 7235 8540 9545
0155 2253 4108 5301 7236 8543 9701
0188 2300 4149 5304 7347 8573 9707
0340 2420 4161 5398 7427 8574 9827
0462 2464 4218 5643 7475 8620 9863
0471 2701 4362 5784 7608 8727 9897
0595 2781 4480 6095 7636 8735 9910
0872 2831 4533 6104 7768 8938 9982
0920 2984 4560 6141 7916 9129
1080 3270 4569 6143 8048 9139
1210 3346 4583 6286 8053 9184
1496 3493 4715 6469 8201 9244
1592 3571 4785 6910 8363 9304

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 971631
2nd Prize Rs.7000/- 12344
3rd Prize Rs.3500/-
02468 05553 07568 18061 24660
36695 38536 40055 77688 87439
4th Prize Rs.200/-
1825 1991 2076 2165 2453 3623 4043
5286 6083 7802
5th Prize Rs.100/-
0261 0663 1170 1397 1475 1959 3469
5086 5999 9105
6th Prize Rs.50/-
0022 1652 3305 4668 6752 8082 8748
0333 1661 3458 4691 6873 8141 9054
0341 1752 3520 4701 6889 8290 9252
0360 1952 3545 4717 6924 8425 9494
0786 2026 3670 4996 7040 8431 9514
0812 2186 3695 5117 7202 8440 9585
0822 2386 3754 5223 7371 8477 9586
0992 2543 3790 5257 7436 8501 9616
1041 2782 3797 5315 7467 8510 9626
1185 2850 4215 5342 7537 8550 9956
1223 2970 4312 5480 7648 8609
1410 3022 4386 5586 7730 8612
1463 3091 4393 5972 7826 8696
1508 3133 4519 6374 8012 8714
1649 3202 4561 6667 8036 8715

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:02/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 725703
2nd Prize Rs.7000/- 42869
3rd Prize Rs.3500/-
06892 07001 27878 35223 45712
46874 62070 63739 84956 91640
4th Prize Rs.200/-
1059 2417 3356 4998 5609 5782 6133
6975 8920 9287
5th Prize Rs.100/-
2773 3251 3298 5676 5726 6717 6979
7625 7925 9346
6th Prize Rs.50/-
0180 2056 3869 4776 6219 7138 8888
0259 2066 4011 4841 6236 7713 9106
0592 2166 4140 4861 6244 7729 9168
0614 2214 4151 4972 6253 7781 9228
0805 2285 4153 4982 6276 7809 9229
0976 2471 4220 5119 6458 8028 9372
1031 2563 4223 5247 6484 8039 9723
1067 2714 4300 5402 6636 8245 9761
1693 2740 4319 5505 6639 8316 9937
1706 3093 4334 5508 6772 8336 9978
1717 3191 4378 5638 6778 8518
1726 3199 4482 5645 6848 8552
1841 3419 4635 5704 6868 8657
2005 3656 4659 6027 7035 8727
2019 3803 4747 6202 7104 8769

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 137578
2nd Prize Rs.7000/- 62330
3rd Prize Rs.3500/-
07051 12943 31711 32747 60973
63162 73810 74482 84028 99542
4th Prize Rs.200/-
0369 1149 3658 4274 5503 6551 7737
7873 8856 9802
5th Prize Rs.100/-
0087 0557 1820 3186 4974 5745 6919
7318 7765 9274
6th Prize Rs.50/-
0149 1179 1907 3441 6195 7598 8806
0155 1197 2040 3484 6221 7656 8948
0227 1214 2170 3651 6226 7687 9028
0310 1265 2289 3994 6254 8027 9042
0311 1399 2502 4056 6484 8199 9183
0351 1460 2641 4182 6567 8263 9244
0355 1507 2665 4314 6690 8300 9432
0499 1554 2770 4371 6716 8339 9457
0619 1677 2794 4481 6806 8391 9499
0684 1705 2810 4663 6907 8446 9966
0733 1726 2828 4999 7021 8499
0800 1731 2968 5048 7171 8515
0902 1737 3116 5240 7356 8554
0987 1770 3130 5346 7379 8583
1133 1892 3322 5514 7477 8797

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:02/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 237716
2nd Prize Rs.7000/- 59836
3rd Prize Rs.3500/-
15780 26299 37212 48286 48997
61341 72331 72859 83636 94394
4th Prize Rs.200/-
1154 2058 6323 6326 6344 7576 8071
8839 8902 9782
5th Prize Rs.100/-
0616 3134 3310 4217 4381 4385 4728
7712 8198 9648
6th Prize Rs.50/-
0030 1208 2403 4357 5766 7046 9126
0045 1367 2414 4410 6101 7283 9166
0072 1457 2421 4497 6194 7394 9349
0082 1518 2590 4683 6195 7425 9408
0165 1535 2613 4689 6283 7603 9478
0333 1597 2734 4705 6327 8063 9657
0531 1610 2930 4762 6411 8095 9772
0539 1633 3110 4856 6532 8111 9825
0663 1792 3364 4904 6574 8122 9860
0715 1945 3491 4921 6649 8520 9901
0746 1950 3535 5045 6696 8644
0796 2184 3734 5046 6768 8783
0814 2290 3939 5053 6946 8896
0898 2296 4185 5205 7020 8909
0918 2355 4308 5476 7028 9123

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 647144
2nd Prize Rs.7000/- 71417
3rd Prize Rs.3500/-
14470 25196 36483 47567 58729
69733 71631 82283 82991 93417
4th Prize Rs.200/-
1315 1840 2180 2515 3365 3411 5306
8300 8613 8964
5th Prize Rs.100/-
1310 1392 2003 2322 2627 4049 4795
5978 7109 8693
6th Prize Rs.50/-
0389 1752 3406 4549 5560 7574 9128
0462 2024 3412 4581 5862 7764 9251
0512 2191 3443 4583 5898 7790 9273
0520 2345 3593 4877 5909 7908 9338
0681 2475 3646 5086 6036 7916 9371
0752 2492 3757 5211 6046 8066 9597
0861 2601 3835 5228 6062 8178 9614
0894 2728 3964 5258 6106 8261 9617
0920 2758 4003 5272 6399 8483 9925
1144 2992 4155 5289 6667 8484 9990
1282 3037 4157 5310 6761 8546
1286 3053 4223 5373 6875 8597
1446 3093 4264 5381 6974 8679
1551 3141 4275 5459 7093 8730
1716 3224 4475 5518 7351 8900

3-3Pg3exHMNWJQE.qxd:3-3Pg3exHMNWJQE.qxd 1/1/02 5:42 AM Page 1





సి.రామచంద్రయ్య, వంశీకృష్ణ

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలపై విచారణ

### చివరి అవకాశం ఇచ్చిన స్పీకర్

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ఫిరాయించిన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌సీలకు శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు చివరి అవకాశం ఇచ్చారు.వైకాంగ్రెస్ ఎంఎల్‌సీలు సి.రామచంద్రయ్య, వంశీకృష్ణలు ఇటీవల పార్టీపై తిరుగుబాటు చేసి విపక్షాల్లో చేరారు.వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్సీలు మెరుగు మురళి, లేళ్ళ అప్పిరెడ్డి ఫిర్యాదు చేసారు. దాంతో శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు వారికి విచారణకు రావాలని పలు పర్యాయాలు నోటీసులు జారీ చేసారు. వారు హాజరు కాకపోవడంతో ఈ నెల 5వ తేదిన విచారణ ఆఖరి అవకాశం ఇస్తూ నోటీసులు జారీ చేసారు.లేని పక్షంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు.ఇప్పటికే శాసనసభలో నలుగురు వైకాంగ్రెస్,నలుగురు టీడీపీ ఎంఎల్‌ఏలపై స్పీకరు తమ్మినేని సీతారామ్ అనర్హత వేటు వేసారు. సి.రామచంద్రయ్య టీడీపీలోను, వంశీకృష్ణ జనసేనలోను కొద్దినెలల కితం అనుహ్య పరిణామాల్లో చేరారు.వారికి శాసనమండలి చైర్మన్ అనర్హత పిటిషన్‌పై నోటీసులు ఇచ్చిన స్పందించలేదు.సి.రామచంద్రయ్య అయితే విచారణకు వచ్చేది లేదని ఖండితంగా చెప్పారు.

# టిడిపిలోకి విపిఆర్ దంపతులు

### - తరలివచ్చిన జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**నెల్లూరు రూరల్, మార్చి 2, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కనపర్తిపాడు ఓ అపూర్వ ఘట్టానికి వేదిక అయ్యింది. . అశేష జనవాహిని మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నారా చంద్రబాబునాయుడు వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు.



**చంద్రబాబుకి ఘన స్వాగతం:** కనపర్తిపాడులో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలువురు టీడీపీ ముఖ్య నాయకులతో ఏర్పాట్లపై సంభాషించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెలికాప్టర్‌లో కనపర్తిపాడులోని హైస్కూల్ గ్రౌండ్‌లో దిగారు. అక్కడి నుంచి నాయకుల మధ్యవీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడుకి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడి రాకతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది.

**ప్రజాసేవకు మారు పేరు వేమిరెడ్డి:** ప్రజా సేవకు మారు పేరు వేమిరెడ్డి అని నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన అజాత శత్రువు, ఆయన ప్రజా సేవకు మారుపేరు. ఆయన టీడీపీలో చేరుతున్నారు అనగానే జిల్లాలో ఎక్కడా లేని ఊపు వచ్చింది. ఇప్పటికే జిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు టీడీపీలో చేరారు. ఆఖరి అస్త్రంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరారు. వేమిరెడ్డి రాకతో పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చింది. పార్లమెంట్‌ను సునాయాసంగా గెలుస్తామని చెప్పడానికి ఇదే ఉదాహరణ. ప్రజలకు ఏదైనా మంచి చేయాలి, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలి అనేది వేమిరెడ్డి ధ్యేయం. ఆయనకు కష్ట పడి సంపాదించినదాంతో ప్రజాసేవ చేస్తారు. అలాంటి వ్యక్తిని మన స్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం. వారి సతీమణి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిని కూడా పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నాం అన్నారు. అనేక ఉద్యమాలకు ఈ నెల్లూరు వేదికలాంటిది అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో సింహపురి రాజకీయాలు ప్రత్యేకమన్నారు. ఆత్మగౌరవంతో ఉంటారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నారా చంద్రబాబునాయుడు విమర్శలు గుప్పించారు. భారీగా తరలివచ్చిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజల కోసం వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు చేశారు. హాల్‌లో, హాల్ బయట మైదాన ప్రాంతంలో వసతులు కల్పించారు. బయట ఉన్న ప్రజల కోసం భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. భారీ కటౌట్లు, ప్లెక్సీలు, జెండాలతో కనుపర్తి రహదారులు, కన్వెన్షన్ సెంటర్ నిండిపోయింది. బయట ఏర్పాటు చేసిన కటౌట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. సభ అనంతరం నారా చంద్రబాబునాయుడుతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి నారా చంద్రబాబునాయుడు హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రూరల్ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,

తాటికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, మహిళా నాయకురాలు తాళ్లపాక అనురాధ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు రాంభూపాల్‌రెడ్డి, శ్రీకాంత్, ఉమ్మడి నెల్లూరు జిల్లా వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు, ఎమ్మెల్యే అభ్యర్థులు, ఇతర జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సూర్యప్రభవాహనంపై దర్శనమిచ్చిన కపిలేశ్వరుడు



**తిరుమల,మార్చి 2 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి,అమ్మవార్లు సూర్యప్రభవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సూర్యప్రభా మధ్యస్థుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ కపిలేశ్వరుడు భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ఉదయం సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభను వాహనంగా చేసుకుని స్వామివారు వాహనమండపం వద్ద నుండి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణ చేశారు. భక్తులు శివనామస్మరణలతో కపిలతీర్థం పరిసరాలు పులకించాయి. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత పవిత్రమైన మహాశివరాత్రి వేడుక 8వతేదీ ఉదయం రథోత్సవం(భోగితేరు),రాత్రి నందివాహనం నిర్వహిస్తారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ తెలిపారు. కుటుంబంతో కలసి శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేసవి సెలవులకు విస్తృత ఏర్పాట్లు

### - ఏప్రిల్ 1నుండి ఆన్‌లైన్‌లో దర్శనం,సేవా టిక్కెట్లు భక్తులకు వసతి



**- టిటిడి ఇఒ ధర్మారెడ్డి**

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రానున్న వేసవిసెలవుల్లో అధికసంఖ్యలో భక్తులు వస్తారని, వారికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఏప్రిల్,మే.జూన్ నెలలు వేసవిసెలవులు కావున సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేందుకు ప్రణాళికలురూపొందించామన్నారు. అందుకు తగ్గట్లు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు దర్శనాలు, విఐపి బ్రేక్ ,శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు తగ్గిస్తామన్నారు. వారాంతంలో పూర్తిగా ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామన్నారు. వేసవిలో భక్తులుక ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా అన్ని ఏర్పాట్లుచేపడతామన్నారు. శనివారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తుల నుద్దేశించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి సదుపాయాలు, భక్తులకు కల్పించే మెరుగైన సౌకర్యాల వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ నుండి జులై వరకు తిరుమలలో అధికంగా భక్తుల రద్దీ ఉంటుందని, అందువల్ల సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, 300 రూపాయలు దర్శనం టిక్కెట్ల కోటా తగ్గించామన్నారు. తిరుమలలో దాదాపు 7,500గదులు ఉన్నాయని, 85 శాతం గదులు సామాన్య భక్తులకే కేటాయిస్తున్నట్లు చెప్పారు. తిరు పతి లోని పద్మావతి చిన్నపిల్లల హృద యాలయంలో రెండేళ్ళలో 12 గుండె మార్పిడి శస్త్రచికిత్సలు, 2,485 గుండె ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. స్విమ్స్‌కు అనుబంధంగా పద్మావతి మహిళ వైద్యకళాశాల. ఆస్పత్రిలో గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆప్తమాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్ ,జనరల్ సర్జరీ విభాగాల్లో నగదు రహిత వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువచ్చా మన్నారు. మార్చి 20వతేదీ నుండి 24వరకు స్వామివారి సాలకట్ల వార్షిక తెప్పోత్సవాలు జరగనున్నాయని, ఐదురోజులు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణిలో స్వామివారి తెప్పోత్సవాలు జరుగుతాయన్నారు. ఈనెల 8వతేదీ తిరుమలలో క్షేత్రపాలకుడికి మహాశివరాత్రి పర్వదినం వేడుకలు జరుగు తాయన్నారు. ప్రపంచ నలుమూలల ఉన్న హిందూ భక్తులు ఫిబ్రవరి నెలలో తిరుమలకు వచ్చితమ ఇష్టదైవాన్ని 19.06లక్షలమంది దర్శనం చేసుకున్నారు.

కానుకల ద్వారా హుండీ ఆదాయం 111.71కోట్లు రూపాయలు లభించింది. 95.43లక్షల లడ్డూలు విక్రయించారు. 6.56లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

# శ్రీవారి సేవకు యువకులు ముందుకు రావాలి

### - లడ్డూధర తగ్గించండి -విశ్రాంతి గృహాల్లో వసతులు పెంచండి -'డయల్ యువర్ ఇఒ' కు భక్తులు

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు అవసరమైన సేవలందించేందుకు యువకులు శ్రీవారి సేవకులుగా ముందుకు రావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. తిరుమలలో స్వామివారి ఆలయం లోపల క్యూలైన్ల నిర్వహణ, భక్తులకు సేవలందించేందుకు స్వతహాగా రావాలని కోరారు. తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే వసతి విశ్రాంతి గృహాలు సుమారు యాభై సంవత్సరాల క్రిందట నిర్మించడంతో వాటన్నీటినీ ఆధునీకరించనున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, డిప్యూటీ ఇఒ భాస్కర్, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, డిఇఒ డాక్టర్ భాస్కర్‌రెడ్డి,పిఆర్ఒ నీలిమతో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ కార్యక్రమానికి దేశం నలుప్రాంతాల నుండి భక్తులు చేసిన ఫోన్‌కాల్స్‌కు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌నుండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీవారి సేవచేయడానికి వస్తున్న వారి వయస్సు 60సంవత్సరాల నుండి 65సంవత్సరాలు చేయాలని కోరారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ ప్రతిరోజూ తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించడానికి 60ఏళ్ళలోపు వాళ్ళు మంచి సేవలందించగలరని తెలిపారు. నంద్యాలనుండి రామలక్ష్మి మాట్లాడుతూ దేవుని దర్శనానికి వచ్చిన భక్తులకు ఒక్కొక్కరికి 2లడ్డూలు మాత్రమే ఇస్తున్నారని, పదిలడ్డూలు ఇప్పిస్తే బావుంటుందని సూచించారు. ఇందుకు స్పందించిన ఇఒ ప్రత్యేక పర్వదినాలు,రద్దీ పెరిగిన సమయాల్లో తప్ప



మిగిలిన రోజుల్లో భక్తులు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌నుండి వెంకటేశ్ మాట్లాడుతూ లడ్డూ పరిమాణం తగ్గిందని, రేటు తగ్గించండని కోరారు. ఇందుకు ఇఒ సమాధానంగా లడ్డూ బరువు తగ్గలేదని, ధర కూడా తగ్గించే అవకాశం లేదన్నారు. హైదరాబాద్ నుండి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల తనస్నేహితులు అమెరికా నుండి వెంకన్న దర్శనానికి తిరుమలకు వచ్చారని, దర్శనానంతరం టిటిడి పుస్తక విక్రయశాలలో 111 రూపాయలు విలువైన గోవిందనామాల పుస్తకాన్ని అక్కడ సిబ్బంది ఒక్కో పుస్తకాన్ని 150 రూపాయలు లెక్కన విక్రయించారన్నారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇఒ దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. చెన్నై నుండి ధనంజయ మాట్లాడుతూ తిరుపతి పుట్టినరోజును అద్భుతంగా నిర్వహించారని, టిటిడిలోని అన్ని కార్యాలయాల్లో భగవత్ రామానుజాచార్యుల ఫోటోలు పెట్టాలని కోరారు. ఇఒ స్పందిస్తూ ఆగమసలహామండలిని సంప్రదించి మీ సలహా అమలుకు చూస్తామన్నారు. హైదరాబాద్ నుండి రవీంద్ర, గుంతకల్లునుండి సుధాకర్ మాట్లాడుతూ తిరుమల ఆలయంలో స్వామివారి దివ్యమంగళరూపాన్ని దగ్గరగా వీక్షించేలా అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానంగా విఐపి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి టిక్కెట్ కొనుగోలు చేసి బ్రేక్ దర్శనం పొందాలన్నారు. గుంటూరునుండి నాగేంద్ర మాట్లాడుతూ సేవా, దర్శనం టిక్కెట్లతో బాటు వసతి బుక్‌చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ధర్మారెడ్డి ఏప్రిల్ 1వతేదీ నుండి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దర్శనం, సేవా టిక్కెట్లు పొందిన భక్తులకు వసతి అందుబాటులోకి వస్తుందన్నారు. హైదరాబాద్‌నుండి కృష్ణకుమారి, కోయంబత్తూరు నుండి తరుణ్‌కుమార్, నెల్లూరు నుండి మునిలక్ష్మి మాట్లాడుతూ తిరుమలలో సప్తగిరి విశ్రాంతి గృహాలు, ఎస్ఎన్‌సి, జిఎన్‌సి వసతి గదులలో గీజర్లు పనిచేయడం లేదని, పాంచజన్యంలో బొద్దింకలు ఎక్కువగా ఉన్నాయని,వసతులు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నలకు ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ గత 50సంవత్సరాల క్రిందట తిరుమలలో నిర్మించిన సప్తగిరి విశ్రాంతి గృహాలను ఆధునీకరిస్తామని, కొత్త గీజర్లు పెట్టిన అన్ని వసతి గదులలో వెంటనే కనెక్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.పాంచజన్యం విశ్రాంతి గృహంలో బొద్దింకల నివారణకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. మస్కట్‌నుండి మనోహర్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో గదిని బుక్ చేసుకున్నామని, ఇంకా ఎలాంటి సమాచారం అందలేదన్నారు.



## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

### రోడ్డు ప్రమాదంలో 40 మందికి గాయాలు

**నాయుడుపేట (పెళ్లకూరు), మార్చి 2 ప్రభాతవార్త** తిరుపతి-నాయుడుపేట రహదారి పలు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాకపోవడం, ఎలాంటి భద్రత సూచికబోర్డులను కాంట్రాక్టర్లు ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. శనివారం పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సులోని 40 మంది ప్రయాణికులకు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. సేకరించిన వివరాల మేరకు, రాపూరు డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు నెల్లూరు నుంచి తిరుపతికి 55 మంది ప్రయాణికులతో బయలుదేరింది. ఇదే క్రమంలో తిరుపతి నుంచి నాయుడుపేట వైపు వేగంగా వస్తున్న లారీ టెంకాయతోపు వద్ద బస్సును ముందు వైపు ఢీకొనడంతో బస్సు బోల్తాపడి 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ సైతం గాయాలపాలయ్యారు.

విషయం తెలుసుకున్న పెళ్లకూరు ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో లారీ సైతం బస్సును ఢీకొని పంట పొలాల్లోకి వెళ్లినప్పటికీ ఎవరికీ ప్రాణాపాయ స్థితి లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

### నేడు కన్నప్ప ధ్వజారోహణంతో శివరాత్రికి శ్రీకారం



ఆలయంలో వెలసిన భక్త కన్నప్ప విగ్రహ దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు.ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ధి. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది .ఆదివారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. కన్నప్ప కొండను అందంగా తీర్చి దిద్దారు. నెల రోజుల నుంచి అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు తేడా లేకుండా కృషి చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.

**స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం:** దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు కైలాసనాథుని ఆలయం స్వర్ణశోభితంగా మారి భక్తజనాలకు కనువిందు చేస్తుంది. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మీనిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. గతంలో పాలకమండలి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో దాతల సహకారంతో కైలాసనాథున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. శ్రీకాళహస్తికే తలమానికంగా ఉండిన శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించబడిన గాలిగోపురం 2010లో కుప్పకూలడంతో ప్రధానలోటుగా మారింది. అయితే నవయుగ నిర్మాణ సంస్థ ప్రతిష్ఠాత్మక ంగా తీసుకుని రాజగోపురాన్ని పునఃనిర్మించి కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. దాంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది. . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. గతంలో ప్రతిపాదనలకే పరిమితమైన బంగారు ధ్వజస్తంభం స్వర్ణకాంతులతో భక్తులకు కనువిందు చేస్తుంది. కావడం స్వామి గర్భాలయంలో స్వామివారికి పవిత్రమైన పానమట్టంకు స్వర్ణతాపడం చేయడంతో భక్తజనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది.స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేషమహిమాన్వితమైనది స్వామివారి ఉచ్ఛ్వాస నిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితన్మయత్వంతో మురిసిపోతుంటారు. అలాంటి మహాభాగ్యంతో పాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనోఆనందాన్ని రెట్టింపుచేస్తుంది.

**.జ్ఞానాంబిక-స్వర్ణాంబిక:** శ్రీకాళహస్తి ఆలయంలో కొలువుదీరిన దేవేరి జ్ఞానప్రసూనాంబికాదేవి స్వర్ణతేజోమయంతో వెలిగిపోతోంది. దేవేరి జ్ఞానాన్ని అనుగ్రహించే మాతగా సకల కోరికలను తీర్చే కల్పవల్లిగా భాసిల్లుతోంది. అలాంటి అమ్మవారి నిలయం మహాశివరాత్రికి స్వర్ణశోభితంతో భక్తజనాలకు కనువిందు చేస్తోంది. పాలకుల విశేషకృషితో అమ్మవారి నిలయాన్ని బంగారు తేజోమయంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ముఖమండపాన్ని బంగారు తాపడం చేయించారు.దీంతో దేవేరి నిలయం స్వర్ణశోభితంగా మారింది. అంతేకాక అమ్మవారి మకరతోరణం కూడా దాత ముందుకు వచ్చి స్వర్ణతాపడం చేయించడంతో గర్భాలయంలో దేవేరి అటు నిత్యాలంకరణలో బంగారు చీర, వజ్రకిరీటం, బంగారు మకరతోరణంతో జ్ఞానాంబిక స్వర్ణాంబికగా భక్తులకు దర్శనమిస్తోంది. ఇలా ఆలయంలో ప్రధానమైన కలశాలు, ధ్వజస్తంభం, అమ్మవారి గర్భాలయం స్వర్ణశోభితంగా మారి శ్మశానాధీశుని నిలయం స్వర్ణతేజో నిలయంగా మారి ఈశివరాత్రికి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందడోలికల్లో తేలియాడేలా చేస్తోంది. నేటి నుంచి ప్రారంభమౌతున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సంబరాల్లో భక్తజనాలను స్వర్ణాలయం విశేషంగా ఆకర్షించనున్నది.

## తిరుమలలోస్వామిని దర్శించుకున్న ప్రముఖులు



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. కేంద్రమంత్రి మురుగన్, వైసిపి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీనటుడు పృద్వీరాజ్ శనివారం ఉదయం వేర్వేరుగా ఆలయం చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయనగరంలో దొంగ నోట్ల కలకలం!

**విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త :** విజయనగరంలో నకిలీ నోట్లు కలకలం రేపుతున్నాయి. ఒడిశా నుంచి దొంగ నోట్లు తీసుకొచ్చి విజయనగరంలో చలామణీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను విజయనగరం డీఎస్పీ గోవిందరావు శనివారం ఇక్కడి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరించారు. పాత నేరస్తులు, పలు నేరాల్లో అరెస్టయి జైలు శిక్ష అనుభవించిన ఇద్దరు వ్యక్తులు జైల్లో ఏర్పడిన పరిచయంతో నకిలీ కరెన్సీ దందాకు తెరలేపారు. ఒడిశాలో తయారైన నకిలీ నోట్లను చలామణీ చేసేందుకు విజయనగరాన్ని కేంద్రంగా ఎంచుకున్నారు. ఈ దందా కొనసాగుతున్నట్టు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందడంతో వారిపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ నగర్ ప్రాంతానికి చెందిన బంగారు చక్రధర్,దత్తిరాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన రాజాన విష్ణు అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ కరెన్సీతో పోలీసులకు పట్టుబడ్డారు. బంగారు చక్రధర్ గతంలో అనేక నేరాలకు పాల్పడ్డాడని. అందుకు జైలు శిక్ష అనుభవించాడని డీఎస్పీ గోవిందరావు తెలిపారు. చక్రధర్ జైల్లో ఉన్న సమయంలో అతడికి ఒడిశా రాష్ట్రం జాజ్‌పూర్ జిల్లాకు చెందిన చంద్రమణిపాల్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడిందన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత చంద్రమణి పాల్ ఫేక్ కరెన్సీని విజయనగరంలో ఉన్న చక్రధర్, విష్ణులకు చేరవేసేవాడు. వీరిద్దరు విజయనగరంలో ఈ దొంగనోట్ల చలామణి చేస్తూ దాదాపు రెండు లక్షలకు పైగా నకిలీ నోట్లను మార్చేశారు.



పోలీసులకు పట్టుబడిన తర్వాత వైఎస్సార్‌నగర్‌లో నివాసం ఉంటున్న చక్రధర్ ఇంట్లో మరో 14 లక్షల విలువ చేసే నకిలీ కరెన్సీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మూడో నిందితుడు మణిపాల్‌ను పట్టుకునేందుకు ఇప్పటికే పోలీసు బృందాన్ని పంపినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రజలు నకిలీ కరెన్సీపై దృష్టి సారించాలని, అపరిచిత వ్యక్తులతో నగదు లావాదేవీలు చెయ్యద్దని డీఎస్పీ గోవిందరావు ఈ సందర్భంగా సూచించారు. టూటౌన్ సిఐ రామారావు, ఎస్.ఐ దుర్గాప్రసాద్‌తో పాటు పోలీసు సిబ్బంది కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

ఏడాది కాలం పాటు సుదీర్ఘ ఉద్యమం చేసి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ప్రయత్నం చేసిన వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునేలా చేయడంలో సఫలీకృతులైన రైతులు తమ డిమాండ్ల సాధనకోసం మరోసారి నిరసన బాటపట్టారు.తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు యునైటెడ్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆందోళనలు చేపట్టింది. అయితే ఈ ఆందోళనల ఫలితం ఎంతవరకూ ఉంటుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది. రెండేళ్లక్రితం ఢిల్లీ వివారులో రైతు ఉద్యమం ఉధృతంగా సాగడంతో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ప్రొడ్యూస్ ట్రేడ్ అండ్ కామర్స్ యాక్ట్-2020(వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్య చట్టం), ఫార్మర్స్ అగ్రిమెంట్ ఆన్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ అగ్రికల్చరల్ సర్వీసెస్ యాక్ట్-2020 (ధరల హామీ, వ్యవసాయ సేవలపై రైతు ఒప్పందచట్టం)లను ఆమోదించాల్సి వచ్చింది. అలాగే ఎసెన్షియల్ కమెడిటీస్ ఎమెండ్‌మెంట్ యాక్ట్-2020(నిత్యావసర వస్తువుల సవరణ చట్టం)కు సంబంధించి 2021లో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ చట్టాలతో కొన్ని పంటలకు కనీస మద్దతు ధర నిబంధనను రద్దుచేసి, వ్యవసాయంలో కార్పొరేటీకరణను ప్రోత్సహించే అవకాశం ఉందని, అవి అమల్లోకివస్తే బడా కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడాల్సి వస్తుందని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళన చెందారు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరిలో నిరసన తెలియచేస్తున్న సిక్కు రైతులపైకి కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాతేనికి చెందినకారు దూసుకెళ్లడంతో నలుగురు రైతులు చనిపోయారు. వ్యవసాయ చట్టాలను కేంద్రం ఉపసంహరించుకోవడంతో రైతులు కూడా తమ ఉద్యమాన్ని విరమించుకున్నారు.కనీస మద్దతు ధర కల్పిస్తామని అప్పట్లో ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. దానితో పాటు, మరికొన్ని డిమాండ్లను నెరవేరుస్తామని స్పష్టం చేసింది. రైతులకు కాలుష్య చట్టాలనుండి విముక్తి కల్పించడమే కాకుండా ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు అందచేయడం వంటివి ఉన్నాయి.

# రైతుల ఉద్యమం ఫలించేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

మరో రెండు, మూడు నెలల్లో దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 2021లో జరిగిన ఉద్యమ సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల అమలుకు వత్తిడి తెచ్చేందుకు ఇదే సరైన సమయమని భావించిన రైతులు మరోసారి నిరసన బాట పట్టారు. కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు, అప్పట్లో ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, లఖింపూర్ ఖేరి ఘటనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు,గాయపడిన వారికి 10లక్షల రూపాయల చొప్పున పరిహారం వంటి డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు ఫిబ్రవరి13న చలో ఢిల్లీ నినాదంకూడా చేపట్టారు. హరియాణా, పంజాబతో సహా అనేక రాష్ట్రాల్లో రైతులు భారీ ఎత్తున ఆందోళనలకు సన్నద్ధమవుతున్నారు. ఇంటింటికీ తిరిగి ఆహారానికి అవసరమైన వస్తువులను సేకరిస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీలను సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు రైతుల నిరసనలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా పంజాబ్, హరియాణాల మధ్య ఉన్న శంభు సరిహద్దును సిమెంట్ బ్యారికేడ్లు, ముళ్ల కంచెలతో ఇప్పటికే మూసివేశారు. హరియాణా నుండి ఢిల్లీ వైపు ట్రాక్టర్లు రాకుండా ఘగ్గర్ నదిపై వంతెనను అధికారులు మూసివేశారు. గత రైతు ఉద్యమ సమయంలో బ్రిడ్జిపై అడ్డంకులు సృష్టించడంతో ఈ దారులగుండానే రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. దీంతో గత సంఘటనలు పునరావృతం కాకుండా అటువంటి దారులన్నింటినీ దిగ్బంధనం చేస్తున్నారు. ఇదే సమయంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా బయలుదేరిన రైతులను పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఖనౌరీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వాటికి రైతులు ఎదురొడ్డడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. ఈ ఘర్షణలో కొంతమంది యువకులకు గాయాలయ్యాయి. రబ్బర్ బుల్లెట్లు తగిలిన ఓ రైతు మరణించినట్లు రైతు సంఘాలు ఆరోపించాయి.అయితే కిసాన్ ఆందోళనలో రైతులు ఎవరూ మరణించ లేదని హరియాణా పోలీసులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పోలీసులు తీసుకున్న చర్యలపై కాంగ్రెస్‌పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా 18 నెలల పాటు సాగిన 2020-21 రైతు ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని చాలా మంది దీన్ని కిసాన్ ఆందోళన 2.0గా పిలుస్తున్నారు. అయితే పోయిన సారి ఉద్యమంతో పోలిస్తే ఈ ఉద్యమం చాలా భిన్నమైంది. ప్రస్తుత రైతు ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న నాయకులు, ఉద్యమంపై ప్రభుత్వ వైఖరి, రైతుల డిమాండ్లలో కూడా పాత ఉద్యమంతో పోలిస్తే చాలా వ్యత్యాసాలు ఉన్నాయి.



కానీ ఈ ఉద్యమాన్ని 2020-21 రైతు ఉద్యమానికి కొనసాగింపు లేదా తదుపరి దశగా పిలుస్తున్నారు. గతంలో జరిగిన ఉద్యమం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. కానీ ఈసారి ఎన్నికలు కూడా దగ్గరడ్డాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఉద్యమం అంతగా ఆకట్టుకోలేకపోతోంది. అప్పుడు ఫార్మర్స్ ప్రొడ్యైస్ ట్రేడ్ అండ్ కామర్స్ యాక్ట్, ఫార్మర్స అగ్రిమెంట్ ఆన్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ అగ్రికల్చరల్ సర్వీసెస్ యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీస్ ఎమెండ్‌మెంట్ యాక్ట్ ఉపసంహరణ, పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ, కాలుష్య చట్టాల నుండి రైతులకు మినహాయింపులపై రైతులు ఉద్యమం చేశారు. అయితే 2020-21 ఉద్యమం సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చలేదనే అసంతృప్తితో పాటు, మరికొన్ని సమస్యలు ప్రస్తుత ఉద్యమానికి కారణమైంది. ఇందులో భాగంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు చట్టపరమైన కనీస మద్దతు ధర కల్పించాలని, 2013 భూసేకరణ చట్టం జాతీయ స్థాయి అమలు, భూసేకరణలో రైతు లిఖితపూర్వక సమ్మతితో పాటు, కలెక్టర్ నిర్ణయించిన ధరకు నాలుగు రెట్లు చెల్లించడం, విద్యుత్ సవరణ బిల్లు 2020ను ఉపసంహరించడం, ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయడం, రోజుకు 700 రూపాయల చొప్పున ఏడాదికి 200 రోజుల ఉపాధి హామీ కల్పించడం, రైతులు, రైతు కూలీలకు పూర్తి రుణ మాఫీ అమలు, లఖింపూర్ ఖేరి ఘటన బాధ్యులకు శిక్ష పడేలా చూడాలని, 2020-21 ఢిల్లీ కిసాన్ ఆందోళనలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రైతులు, కార్మికులకు వృధాప్య పింఛన్ పథకం అమలు చేయాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీ కంపెనీలు, వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలుండేలా చూడాలని, పసుపు, మిరప, ఇతర సుగంధ ద్రవ్యాల సాగు ప్రోత్సాహానికి కమిషన్లు ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో ఈ సారి రైతులు ఉద్యమిస్తున్నారు. అయితే గత ఉద్యమ తరహాగా ఈసారి నిరసనలకు వివిధ రాష్ట్రాలు పెద్దగా మద్దతు ఇవ్వడం లేదు. ?ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం కాలేదు. ఇక 2020-21 ఉద్యమం భారతీయ కిసాన్ యూనియన్, యునైటెడ్ కిసాన్ మోర్చా నేతృత్వంలో జరిగింది. యునైటెడ్ ఫార్మర్స్ ఫ్రంట్ కింద దేశ వ్యాప్తంగా 500 లకు పైగా రైతు సంఘాలు ఇందులో పాల్గొన్నాయి. ఇందులో పంజాబ్‌కు చెందిన భారతీ కిసాన్ యూనియన్ ఉగ్రహాన్ సహా 37 సంఘాలు ఉన్న యునైటెడ్ కిసాన్ మోర్చా లేదు. ప్రస్తుత ఉద్యమానికి యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నేతృత్వం వహిస్తున్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) 2022లోయునైటెడ్ కిసాన్ మోర్చా నుండి విడిపోయిన ఒక వర్గం. ప్రస్తుత ఉద్యమంలో 200కు పైగా సంస్థలు పాల్గొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించిన ముఖ్యులు ఈసారి కనిపించడం లేదు. ఈసారి రైతు నాయకత్వం రెండుగా విడిపోయింది. గతంలో అలా జరగలేదు. ఉద్యమంలో ఓ వర్గం ముందుంటోంది. గత ఉద్యమ సమయంలో ముందున్న చాలా మంది రైతునేతలు, ప్రముఖులు ఈసారి మౌనంగా ఉండటం విశేషం. గతంలో అన్ని రైతు సంఘాలు పాల్గొన్నాయి. కానీ ఈసారి అందులో ఒక వర్గమే పిలుపునిచ్చింది. రెండు ఉద్యమాల మధ్య ప్రధాన వ్యత్యాసం ఏమిటంటే ఐక్యత, అనైక్యతగా చెప్పవచ్చు. కిందటి సారి ఢిల్లీ సరిహద్దుల వద్ద దీర్ఘకాల నిరసన చేపట్టాక రైతు సంఘ నాయకులతో కేంద్రం 12 సార్లు సమావేశాలు నిర్వహించింది.ఆ తర్వాత మూడు సాగుచట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. రైతులతో వరుసగాసమావేశాలు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం చాలా సమయం తీసుకుంది. అయితే ఈసారి చలో ఢిల్లీ కార్యక్రమం మొదలవ్వడానికి ముందే రైతు నాయకులతో రెండు సార్లు సమావేశమైంది. ఫిబ్రవరి 8న మొదటిసారి సమావేశం జరగ్గా, అదే నెల 12న రెండో సమావేశం జరిపింది. రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖమంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రిపీయూష్ గోయల్, హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద్ రాయ్‌లతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇప్పటికే ఈకమిటీ నాలుగు సార్లు చర్చలు జరిపింది. ఈ చర్చల్లో రైతు సంఘాల నేతలతోపాటు, పంజాబ్ ఆమ్‌ఆద్మీపార్టీ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌సింగ్ సైతం పాల్గొన్నారు. రైతు నేతలతో మళ్లీ 15,19 తేదీల్లో చర్చలు జరిపింది. ఇలా కేంద్రం, రైతుసంఘాల మధ్యపలుమార్లు జరిగిన ఈ చర్చలు ఒక కొలిక్కిరావడం లేదు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత 5ఏళ్ల పాటు పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని కేంద్రం ప్రతిపాదించింది. కందులు, మినుములు, మైసూర్‌పప్పు, మొక్కజొన్న పండించే రైతులతో ఎన్‌సీసీఎఫ్, ఎన్‌ఏఎఫ్‌ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందం కుదుర్చుకుంటాయని, కొనుగోలు పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండదని మంత్రులు హామీ ఇస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తామని చెబుతోంది. అయితే రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని రైతు నేతలు అంటున్నారు. కాగా రైతు ఉద్యమంపై ఈ సారి ప్రభుత్వ వైఖరి గతంలో కన్నా కఠినంగా ఉందనేది అర్థమవుతోంది. ●

---

హిమాచల్‌ప్రదేశ్

# ముప్పు తప్పినట్లేనా!

**ఎ.వి.వి ప్రసాద్**

గతవారం గోతిలో పడినట్లేపడి, త్వరగానే గట్టెక్కింది హిమాచల్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ హఠాత్పరిణామానికి దారి తీసినవి రాజ్యసభ ఎన్నికలు. ఈ రాష్ట్రం నుంచి ఒక్క రాజ్యసభ స్థానానికి గత మంగళవారం (27,ఫిబ్రవరి) జరిగిన ఎన్నిక ఒక్కసారిగా కాంగ్రెస్‌లో చిచ్చు రగిల్చింది. ప్రభుత్వం కూలిపోయే దశకు వెళ్లింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఊహించని విధంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి బిజెపి అభ్యర్థి గెలుపునకు కారణమవడంతో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌సుఖూ రాజీనామా చేయక తప్పదనే అంతా భావించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అభిషేక్ మనుసింఘ్వి పరాజితుడు కావడంతో రాష్ట్రంలో హఠాత్తుగా రాజకీయ సంక్షోభం తొంగిచూసింది. బిజెపి అభ్యర్థి గెలుపునకు కారణమైన ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే సుఖూ ప్రభుత్వం మైనారిటీలో పడినట్లే. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలంటూ బిజెపి నేతలు అప్పటికప్పుడు డిమాండ్ చేయడం కూడా ఆరంభించారు. అయితే మరో హఠాత్పరిణామం సంభవించడంతో ప్రస్తుతానికి సుఖూ సర్కార్ గట్టెక్కినట్లే భావిస్తున్నారు. గత గురువారం ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ కుల్దీప్‌సింగ్ పథానియా అనర్హతవేటు వేయడంతో సుఖూ సర్కార్ గండం నుంచి బయటపడింది కానీ, సంక్షోభం చాపకింద నీరులా ప్రవహిస్తూనే ఉంది. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుతో అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం 68 నుంచి 62కు తగ్గింది. కాంగ్రెస్ బలం 34. ముగ్గురు స్వతంత్రులతో కలిసి బిజెపి బలం 28. స్పీకర్ కూడా అనూహ్యంగానే ఈ చర్య తీసుకొన్నారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే అభియోగంతో వారిపై అనర్హత వేటు వేసే అధికారం లేకపోవడంతో, ఆ ఆరుగురు పార్టీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించారనే అభియోగంపై స్పీకర్ వారిని అనర్హుల్ని చేసినట్లుగా ప్రకటించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి తప్పక హాజరు కావాలనీ, చర్చలో పాల్గొనాలనీ కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసింది. అయినా ఆ ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరవడంతో, ఓటింగ్‌లో పాల్గొనక పోవడంతో అటువంటి వారు సభకు అవసరం లేదంటూ స్పీకర్ అనర్హతవేటు వేశారు. ఫిరాయింపుల చట్టం కింద వారిపై ఆయన తీసుకొన్న చర్యను బహిరంగంగా ఎవరూ విమర్శించకపోయినా, తగిన గుణపాఠం చెప్పారని స్పీకర్‌ను అంతా ప్రశంసించారు. ఇక్కడితో కథ ముగియాలి కానీ, కొత్త మలుపు తిరగడమే గమనించవలసిన విషయం. రాజ్యసభలో క్రాస్ ఓటింగ్ ఘటనకు, తాజా పరిణామానికి ఎలాంటి సంబంధం లేదని స్పీకర్ ప్రకటించినా, కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి అసలు వైఖరి అందరికి అర్థమైందని పరిశీలకులు భావిస్తున్నారు. అనర్హులైన వారిలో రాజేందర్ రాణా, సుధీర్‌శర్మ, ఇంద్రదత్, దేవీందర్‌కుమార్, రవి ఠాకుర్, చైతన్యశర్మ ఉన్నారు. వారికి స్పీకర్ షోకాజ్ నోటీసు జారీ చేసి విచారణకు బుధవారం రమ్మని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్నతర్వాత తీర్పును తొలుత రిజర్వ్ చేసి తర్వాత గురువారం వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ద్వారా రాష్ట్రంలో అంత మంది ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం కూడా ఇదే మొదటిసారి. ఇప్పుడు దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్తానంటున్నారు సభ్యుడు రాజేందర్ రాణా. ఇదే అదనుగా కాంగ్రెస్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను బిజెపి కలియడంతో వివాదం కొత్త మలుపు తిరిగింది. ఆరుస్థానాలు ఖాళీగా ఉన్నాయి గనుక కాంగ్రెస్ బలం తగ్గిపోయిందనీ, తమకు ఒక్క అవకాశం ఇవ్వాలనీ బిజెపి నేతలు హడావుడి చేయడం ఆరంభించడంతో పోలీసులు కూడా తలలు పట్టుకొంటున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని ఉవ్విళ్లూరుతున్న బిజెపి నేతలు గవర్నర్‌ను కలుసుకొన్న తర్వాత సభలో నినాదాలు చేశారన్న కారణంగా 15 మంది బిజెపి ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. తర్వాత మూజువాణి ఓటుతో ఆర్థిక బిల్లును ఆమోదించి సభను నిరవధికంగా వాయిదా వేశారు.అనర్హత వేటు కారణంగా ఎమ్మెల్యేల సంఖ్యాబలం 62కు తగ్గడంతో ప్రభుత్వ మనుగడకు కావాల్సిన మెజారిటీ సంఖ్య కూడా 35 నుంచి 32కు మారింది. తాజా పరిణామాల అనంతరం 34 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో ఉన్నందున సర్కార్‌కు తక్షణమేఎలాంటి ముప్పు రాదని అంటున్నారు. ఏప్రిల్‌లో ఖాళీ అవుతున్న 56 రాజ్యసభ స్థానాలకు గాను, 41చోట్ల ఎన్నిక ఏకగ్రీవమైనా, మిగిలిన కొద్ది చోట్ల వివాదాస్పదమైంది. యుపిలో 10,కర్ణాటకలో 4, హిమాచల్‌లో ఒకటి చొప్పున 15స్థానాలకు జరిగిన మిగిలిన ఎన్నికలలో ఏదోఒక వివాదం తలెత్తినా, హిమాచల్‌లో మాత్రం ప్రభుత్వం పతనం అంచులదాకా వెళ్లిచివరలో ఆగింది. అసెంబ్లీలోసంఖ్యాబలం మేరకు యుపిలో బిజెపి ఏడు సీట్లకు పోటీ చేయవలసి ఉండగా, ఎనిమిదో సీటుకు కూడా అభ్యర్థిని నిలిపింది. హిమాచల్‌లోని ఒక్కసీటు కాంగ్రెస్‌కు రావలసి ఉండగా బిజెపి చేజిక్కించుకొంది. బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు గెలిచే అవకాశం లేకపోయినా, క్రాస్ ఓటింగ్‌తో గట్టెక్కడంతో మళ్లీ ఎలాంటి మార్పులు జరుగుతాయోనన్న ఆందోళన కాంగ్రెస్ నేతలలో కనిపిస్తోంది. 15 మందికి పక్ష సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేయడంతో బడ్జెట్ తేలికగానే ఆమోదం పొందగలిగింది కానీ సంక్షోభం పూర్తిగా సమసిందని చెప్పడానికి వీలు లేకుండా ఉంది. ఏదిఏమైనా పతనం అంచున దొరికిన ఆధారంతో సుఖూ సర్కార్ ప్రస్తుతానికి నిలబడి ఉందని చెప్పాలి. వీరభద్ర సింగ్ కుమారుడైన మంత్రి విక్రమాదిత్య రాజీనామాకు సిద్ధపడి మళ్లీ యు-టర్న్ తీసుకోవడం కూడా పెద్ద వివాదాన్నే సృష్టించింది. విక్రమాదిత్యకు మరికొందరు మంత్రుల మద్దతుఉన్నట్లు కూడా తెలుస్తోంది.బిజెపి ప్రభావం ఎప్పుడైనా పనిచేయవచ్చు. జారుడు మెట్లపైఉన్నసుఖూ ఎంతకాలం నిలబడగలరో చూడాలి. హిమాచల్ పరిణామాలపై కాంగ్రెస్ ఆలోచించుకోవాలి. ●



సుఖ్వీందర్ సుఖూ

---

మెక్సికో

# అధ్యక్షరేసులో తొలిసారి మహిళ!

**గన్ని మోహన్**

అమెరికాకు సుదీర్ఘ నిడివి కలిగిన సరిహద్దు ఉన్న మెక్సికో దేశం ఇప్పుడు అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం అవుతోంది. అందులోనూ మొట్ట మొదటిసారి మెక్సికో చరిత్రలో ప్రథమ మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు ఆ దేశ ఓటర్లు సిద్ధం అవుతున్నారు. బరిలో నలుగురైదుగురు అభ్యర్థులున్నా ప్రధాన పోటీ అధికార విపక్షానిదే. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుఎల్ లోపెజ్ ఒబ్రెడార్(ఆమ్లో) విధేయురాలు,కేబినెట్ సహచరి అయిన క్లాడియా షీన్‌బామ్‌కు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటితోపాటు వామపక్ష భావాలతో దూసుకువస్తున్న విపక్ష అభ్యర్థి గ్జోచిల్ గాల్వెజ్ కూడాఆమెకు గట్టిపోటీ ఇస్తున్నారు. ఇద్దరిలో క్లాడియా మెక్సికోసిటీ మేయర్‌గా కూడా పనిచేసారు. వచ్చే జూన్ 2న ఎన్నికలు జరుగుతాయి. మరో మూడునెలలు ఉండగానే షీన్‌బామ్ 63శాతం మద్దతును కూడగట్టుకోగలిగారు. మరోపక్క విపక్ష అభ్యర్థి గాల్వెజ్ సైతం 31శాతం మద్దతు సాధించినట్లు ఎన్నికల సర్వేలు చెపుతున్నాయి. ఇక జార్జ్అల్వారెజ్ మూడో స్థానంలో నిలిచారు. ఆమెకు కేవలం ఐదుశాతం మంది ఓటర్ల నుంచి మాత్రమే మద్దతు ఉంది. లాటిన్ అమెరికాలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న మెక్సి కో దేశంలో నిత్యం డ్రగ్స్ మాఫియా ముప్పు పొంచి ఉంటుంది. 2006 నుంచి ఇప్పటివరకూ సుమారు 4.60 లక్షల మంది హత్యలకు గురయ్యారు. 12.6 కోట్ల మంది జనాభా ఉన్న దేశం ఎక్కువగా పర్యాటకంపైనే ఆధారపడుతుంది. అంతేకాకుండా దేశానికి నిత్యం డ్రగ్‌మాఫియా, అరాచకాలతో పాటు అక్రమ వలసలు కూడాకొంత చేటుతెచ్చిపెడుతున్నాయి. అటు గాల్వెజ్ ఇటు అధికారంలో ఉన్న ఒబ్రెడార్ మద్దతుదారు క్లాడియా షీన్‌బామ్ ఇరువురు కూడా ఎవరికి వారు ప్రత్యేక వ్యూహాలతో ముందుకుపోతున్నారు. తన ప్రచారాన్ని కూడా ఇటీవల హింసకు మృతిచెందిన బాధితులు, ఆచూకీ గల్లంతయిన లక్షమంది క్షేమం కోరుతూ ప్రార్థనలు నిర్వహించి ఆ తర్వాత ప్రచారాన్ని షురూ చేసింది. ఇప్పుడు మెక్సికోను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్ మాఫియా. ఈ ముప్పు నుంచి దేశాన్ని రక్షించేందుకు ప్రస్తుత అధ్యక్షుడు ప్రత్యేక పాలసీని కూడా అమలు చేసాడు. ఈప్రమాదకర నేర వ్యవస్థను రూపు మాపాలంటే పేదరిక నిర్మూలన ఒక్కటే మార్గమని, అసమానతలను నిర్మూలించేందుకు మిలిటరీ ఫోర్స్‌ను కూడా వినియోగించి కొంతమేర కట్టడిచేయగలిగారు. అందువల్లనే అధికారపక్ష అభ్యర్థిగా క్లాడియ డ్రగ్స్ కట్టడివ్యూహం తప్పదని ధైర్యంగా చెప్పుకుంటూ వస్తున్నారు. మెక్సికలో ఈ డ్రగ్స్ అరాచకంలో 4.50 లక్షలమందికిపైగా హత్యలకు గురయ్యారు. ఇందుకోసమే మెక్సికో మిలిటరీ యాంటిడ్రగ్ మాఫియా నినాదాన్ని అమలులోకి తెచ్చింది. అమలవుతున్న తరుణంలోనే మిలిటరీగ్రూప్‌పై పేలుడు సామాగ్రి వినియోగించి మట్టుబెట్టిన ఉదంతం తాజాగా వెలుగులోకివచ్చింది. అత్యంత ప్రమాదకరంగా ఉన్న మిచోకన్ రాష్ట్రంలోనే ఈ దారుణం జరిగింది. ఈ మాఫియా అరికట్టే ఏకైక అజెండాతో వస్తున్న షీన్‌బామ్‌కు జనంలో కూడా పలుకుబడి పెరిగింది. అంతేకాకుండా అధ్యక్ష పదవిలోకి ఆమె రావడం మంచిదేనన్న అభిప్రాయం 70శాతం ప్రజానీకంలో వ్యక్తం అవుతోంది. బల్గేరియా, లిథువేనియాకు చెందిన జెవిష్ కుటుంబానికి చెందిన షీన్‌బామ్ ఒబ్రెడార్ విధానాలను తూచా తప్ప కుండా అమలుచేస్తేనే దేశానికి భవిష్యత్తు ఉందని చెపుతోంది. ఇప్పటి వరకూ ఉన్న పరిస్థితులను చూస్తే గాల్వెజ్‌తో పోలిస్తే షీన్‌బామ్‌కే ఎక్కువ అవకాశాలున్నాయని చెపుతున్నారు. రాజకీయాల్లో కాదేది అనర్హం. సాధ్యం కానిది అంటూ ఏదీ లేదని చెప్పే సూక్తులు ఇక్కడ కూడా వర్తిస్తాయి. అందుకే ఇప్పుడు విపక్ష అభ్యర్థి గాల్వెజ్‌కు రానురాను ప్రజల్లో ఆదరణ పెరుగుతూ వస్తోంది. అయితే మరోపక్క ఆమ్లోగా పరిచయమైన ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ విధానాలుకూడా అంతేశక్తివంతంగా ఉన్నాయి. అందువల్లనే షీన్‌బామ్ విజయం తథ్యం అన్నభావన 80శాతం మంది ప్రజల్లో వ్యక్తం అవుతోంది. సంస్థా గత విప్లవ పార్టీ సాయంతో ఒక సంకీర్ణ విపక్ష కూటమిగా ఏర్పడిన గ్రూప్‌నకు గాల్వెజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ గ్రూప్ ఆధ్వర్యంలోనే 70 ఏళ్ల పాటు అంటే నాలుగేళ్లక్రితం వరకూ మెక్సికోలో పాలన జరిగింది. పరిస్థితులు ఇలా ఉంటే వచ్చే ప్రభుత్వం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించాలి. 3169 కిలో మీటర్ల సరిహద్దు ఉన్న మెక్సికో అమెరికాదేశాల్లో సరిహద్దు వివాదాలు, అక్రమ వలసలను సాధ్యమైనంతగా తగ్గించేందుకు కృషిచేయాలి. అమెరికాతోపాటే గ్వాటెమాలా, బెలిజ్, క్యూబా, హోండురాస్‌లతో సరిహద్దులున్న మెక్సికోకు ఈ దేశాల ప్రజలు కూడా వలసవాదులుగా వచ్చి స్థిరపడ్డారు. మెక్సికో ఓటర్లతో పాటు వసల ఓటర్ల తీర్పు కూడా కొత్త మెక్సికో అధ్యక్షుడికి కీలకం అవుతుంది. 19.73లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉన్న ఈ లాటిన్ అమెరికా దేశంలో జరుగుతున్న ఎన్నికలు ఇతర యూరోపియన్,ఉత్తర అమెరికా దేశాలను సైతం ప్రభావితం చేస్తాయి. అందువల్లనే ఈదేశ అధ్యక్ష ఎన్నికల్లో అమెరికా ప్రభావం తప్పక ఉంటుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. 12.99 కోట్లమంది జనాభా ఉన్న ఈదేశ జీడీపి కొనుగోలుశక్తి ఆధారంగా చూస్తే 3.277 లక్షలకోట్ల డార్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా 24,975 డాలర్లు అని చెప్పాలి. అభివృద్ధిపథంలోనే దూసుకువెళ్లాల్సి ఉన్న మెక్సికోను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ భూతంతోపాటు అక్రమ వలసలను అరికట్టడం కొత్త పాలకుల ముందున్న ప్రధాన కర్తవ్యం.అంతేకాకుండా అధ్యక్షబరిలో నిలుచున్న ఇద్దరుఅభ్యర్థులకుకూడా ఇదే పెద్దసవాలు అని చెప్పకతప్పదు. ఇపుడు జూన్‌లో ఎన్నిక కానున్న ప్రథమ మహిళ దేశాన్ని పట్టిపీడిస్తున్న ఈరెండు సమస్యలను ఎలా కట్టడి చేస్తారన్నది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది. ●




క్లాడియా షీన్‌బామ్

---

# అడ్డంకులను అడ్డుకునేందుకు విషప్రయోగం!

**లక్కాకుల కృష్ణమోహన్**

రష్యాలో పుతిన్ ఆరాచకాలకు అడ్డే లేకుండాపోతోంది. నియంతలా పాలిస్తూ తనకు అడ్డువచ్చిన వారిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నాడు. తాజాగా ప్రతి పక్షనాయకుడు అలెక్సీ నావల్నీ కూడా అనుమానస్పద స్థితిలో విగత జీవిగా కనిపించడంతో యావత్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. తనకు అడ్డు అనుకుంటే అతనికి భూమ్మీద నూకలు చెల్లినట్లే. రష్యాలో ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు గత దశాబ్ద కాలం నుంచి పుతిన్‌ను తీవ్రంగా విమర్శిస్తున్న అలెక్సీ నావల్నీ అక్కడి ఆర్కిటిక్ సర్కిల్ జైల్లో కన్ను మూశారని జైల్ సర్వీస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. పుతిన్‌ను తీవ్రంగా విమర్శించినందుకు ఆయనపై వివిధ రకాల అభియోగాలు మోపి గత 19సంవత్సరాల నుంచి దేశంలోని ప్రతి జైలును తిప్పుకుంటూ పోయారు. ఆయనపై మోపిన అభియోగాలు రాజకీయ ప్రేరేపితమైనవని రష్యా ప్రజలు కూడా భావిస్తుంటారు. ఇదిలా ఉండగా నావల్నీని గత ఏడాది దేశంలో అత్యంత కఠినమైన జైలుకు తరలించారు. అయితే నావల్నీకి అత్యంత సన్నిహిత సహచరులు మాత్రం జైల్లోనే ఆయనను చంపేశారని చెబుతుండగా జైలు అధికారులు మాత్రం ఆయన వాకింగ్‌కు వెళ్లివచ్చిన తర్వాత నుంచి అనారోగ్యానికి గురయ్యారని చెబుతున్నారు. కాగా ఆయన భార్య యులియా మాత్రం అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకొని పుతిన్ ప్రభుత్వాన్ని శిక్షించాలని వేడుకుంటున్నారు. ఇక జైలు అధికారులు మాత్రం ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన వెంటనే ఎమర్జెన్సీ మెడికల్ టీంను పిలిపించామని వారు వచ్చి ఆయనకు చికిత్స ప్రారంభించారు. ఎంత ప్రయత్నించినా ఆయన స్పృహలోకి రాలేదని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. డాక్టర్లు కూడా నావల్నీని బతికించడానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని తెలిపారు. కాగా ఆయన మృతికి నిరసనగా తెలపడానికి కూడా రష్యా ప్రజలను అనుమతించలేదు. సెంట్రల్ మాస్కోతోపాటు సెయింట్ పీటర్స్‌బర్గ్‌తో పాటు దేశంలోని పలు నగరాల్లో నిరసనగా కారులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. కాగా 47 ఏళ్ల నావల్నీ చనిపోవడానికి ఒక రోజు ముందు కూడా ఆరోగ్యంగా హుషారుగా కనిపించారు. కోర్టు విచారణకు వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా రెండు రోజుల క్రితం నావల్నీ తన భార్యకు ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్ట్ చేశారు. వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్నా తాను మాత్రం ప్రతి సెకన్ నువ్వు నా దగ్గరే ఉన్నట్లు భావిస్తుంటాను అని రాసుకొచ్చారు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఒకరు దాషా ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటున్నారు. జాకర్ ప్రస్తుతం స్కూల్లో చదువుకుంటున్నారు. జైలు అధికారులే చంపేశారని రష్యాలోని మెజారిటీ ప్రజలు నమ్ముతున్నారు.ఇక రష్యాలో పుతిన్‌కు అడ్డు వచ్చిన వారికి ఆయన తేలికగానే అడ్డు తొలగించుకుంటారు. ఉదాహరణకు రష్యా కిరాయి సైనికుడు ఉక్రెయిన్‌పై యుద్ధంలో కీలకపాత్ర పోషించిన ప్రిగోజిన్‌ను కూడా చంపించాడు పుతిన్. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. అయినా రష్యా ఉక్రెయిన్‌ను యుద్ధంలో ఓడించలేకపోతోంది. రష్యా మిలటరీ ఉన్నతాధికారుల్లో పేరుకు పోయిన అవినీతిని ఎండగట్టి, మాస్కోపై తిరుగుబాటు చేయడానికి తన కిరాయి సైనికులతో క్రెమ్లిన్ వైపు దూసుకురాగా పుతిన్‌తో సహా అతని మిలిటరీ ఉన్నతాధికారులు హుటాహుటిన హెలికాప్టర్లలో పారిపోయారు. అటు తర్వాత బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వం నెరిపి తన దేశంలో ప్రిగోజిన్‌కు ఆశ్రయం ఇస్తానని హామీ ఇచ్చి క్రెమ్లిన్ వైపు నుంచి తన దళాలను వెనక్కి రప్పించేలా చేశాడు. అటు తర్వాత కొన్ని నెలలకు ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోవడంతో దుర్మరణం పాలయ్యాడు. ఇంతకు ప్రిగోజిన్ చేసిన నేరం ఏమిటంటే సైనికుల బాగోగులను చూడాలని కోరడం దీనికి పుతిన్ తననే ఎదిరించే స్థాయికి ఎదిగాడని ప్రిగోజిన్‌ను



చంపించాడు. ఇక పుతిన్ తన ప్రత్యర్థులను ఎలా చంపించింది రష్యాలో కథలు కథలుగా చెబుతుంటారు.కేవలం రష్యా రాజకీయ నాయకులనే కాదు ఉక్రెయిన్ రాజకీయ నాయకులను కూడా పుతిన్ ఒక పథకం ప్రకారం చంపుకుంటూ పోయాడు. ఉదాహరణకు ఉక్రెయిన్‌కు చెందిన రాజకీయ నాయకుడు విక్టర్ యుష్‌చెకినోవ్‌ను ఒక పద్ధతి ప్రకారం ఆహారంలో విషం కలిపి చంపారని ఆయనను పరీక్షించిన డాక్టర్లు చెప్పారు.ఉక్రెయిన్ అధికారులతో రష్యా అధికారులకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇదిలా ఉండగా 2004లో రష్యాలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ సమయంలో విక్టర్ యుష్ చెకినోవ్ మాస్కోకు అనుకూలంగా ఉండే నాయకులకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం మొదలు పెట్టారు. దీంతో ఆయనకు ఆహారంలో ఒక పద్ధతి ప్రకారం విషం కలిపారు.ఈ విషం ప్రభావం ఆయన ప్రేగులపై పడింది. ముఖం పూర్తిగా మారిపోయింది. ఇలా విక్టర్ ఒక్కరినే కాదు చాలా మంది రష్యాఏజెంట్లను తమకు వ్యతిరేకంగా ఉండేవారికి విషం ఇచ్చిచంపడం మామూలు అయిపోయింది.అలాగే రష్యాకు చెందిన ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు. పుతిన్ తీవ్రంగా విమర్శించే అన్నాపోలిటికోస్కారాను కూడా 2004లో ఇలానే చంపేశారు. ఆమె మాస్కో నుంచి బెస్లాన్‌కు విమానంలో ప్రయాణం అయ్యారు. అక్కడ జరుగుతున్న అల్లర్లను కవర్ చేయడానికి వెళ్లారు.అటు తర్వాత ఆమె అనారోగ్యానికి గురయ్యారు. తీరా తెలిసింది. ఏమిటంటే ఆమెకు విమానంలో ఇచ్చిన టీ తాగిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని. అటు తర్వాత ఆమెపై 2008లో కాల్పులు జరిపారు. ఆమె కేసు విచారించడానికి ముందుకు వచ్చిన లాయర్‌ను బెదిరించడం జరిగింది. ఆమె లాయర్ కరీన్నా మోసోలెన్కోను వేధింపులకు గురిచేశారు. ఆమె హత్యకేసును విచారించరాదని తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. కోర్టులో కేసు విచారణకు వచ్చినప్పుడు ఆమె లాయర్ కరిన్నా కారు సీటులోపల పెద్ద ఎత్తున్న మెర్క్యురీ పెల్లెట్స్ పెట్టారు. దీంతో ఆమెకు తలనొప్పి వాంతులు, తల తిరగడం లాంటివి జరిగాయి. 2004లో రష్యాకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త రోమాన్ సెపోవ్ ఒకప్పుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడు.ఒకసారి అతను,అతని సహచరులు కలిసి స్థానిక ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఆఫీస్‌కు వెళ్లారు.అక్కడ ఒక కప్ టీ తాగారు. టీతాగిన వెంటనే అనారోగ్యానికి గురయ్యాడు. ఓ పక్షం రోజుల తర్వాత ఆయన మృతి చెందాడు. చనిపోయిన జర్నలిస్టు అన్నాకు రష్యాలోని సెక్యూరిటీ ఏజెంట్ నుంచి బెదిరింపులు వచ్చేవి.అలానే క్రెమ్లిన్‌ను తీవ్రంగా విమర్శించే అలెగ్జాండర్ లిటివినెకో 2006లో లండన్‌లో చనిపోయాడు. ఇక స్కాట్‌లాండ్ యార్డు డిటెక్టివ్‌లకు లిటివెన్కో తనకు ఇచ్చిన టీలో విషం కలిపారని చెప్పాడు.అలెగ్జాండర్ లిటివెన్కోను చంపడానికి కిరాయి ముఠాకు చెందిన ఆంద్రీ లుగోవో, దిమిత్ర కోవ్‌టన్ మొట్ట మొదటిసారి లిటివెన్కోనుర్ లండన్ లోని వెనోర్ ఫ్రంట్‌బోర్డు రూంలో మీటింగ్‌కు పిలిచారు.అతనికి ఆఫర్‌చేసిన టీలో అత్యంత ప్రమాదకరమైన పోలోనియామ్ కలిపారు.అయితే అతను దాన్ని తాకలేదు.ఆ తర్వాత జరిగిన ఓ బార్‌లో మీటింగ్ జరిగింది. అయితే లిటివెన్కో ఆల్కహాల్ తాగడు. అయితే అతనికోసం ఒక పాట్‌లో గ్రీన్ టీ తెప్పించి ఉంచారు.కప్ క్లీన్ చేసి గ్రీన్ టీఇవ్వడం ఆయన తాగడంవెంటనే స్పృహకోల్పోయి మృతి చెందాడు. చకచకా జరిగిపోయాయి.అలాగే 2015లో రష్యాలో ప్రముఖ రాజకీయ నాయకుడు వ్లాదిమిర్ కరముర్జా జూనియర్ రెస్టారెంట్‌లో లంచ్ చేసిన తర్వాత అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఇలాంటి సంఘటనే 2017లో జరిగింది.అలాగే 2018లో ఓ ప్రముఖ రాజకీయ నాయకుడు పుస్సీ రాయిట్ ట్రూపునకు చెందిన పైటోర్ వెరిజోలోవ్ కోర్టులో విచారణ తర్వాత అనారోగ్యానికి గురయ్యాడు. 30 ఏళ్ల వయసు కలిగిన వెరిజోలోవ్‌కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. అతనిపై కూడా విషప్రయోగం జరిగిందని తర్వాత తేలింది. అదే ఏడాది అంటే 2018లో రష్యాకు చెందిన గూఢచారి సెర్గీ ప్రర్కీపాల్.. బ్రిటన్‌లో ఆయన డబుల్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అతని కుమార్తె యూలియాను లక్ష్యంగా చేసుకున్నారు. ఆమె పర్ఫ్యూమ్.. బాటిల్‌లో విషం కలిపారు. అయితే ఆమె రెస్టారెంట్‌లో భోజనం చేసినతర్వాత ఆమెప్లేట్‌లో విషం ఉన్న ఆనవాళ్లు కనిపించాయని తేలింది. పుతిన్‌ను వ్యతిరేకించేవారికిమాస్కో టీలో విషం కలిపి చంపడం ఆనవాయితీ అయింది. ●

# పోటీనుంచి మమ్మల్ని తప్పించండి..

## బిజెపి హైకమాండ్‌కు ఇద్దరు సిట్టింగ్‌ల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, మార్చి 2:** ఎన్నికల విధులనుంచి తనను విడుదలచేయాలంటూ భారతీయ జనతాపార్టీకి చెందిన మరో ఎంపి కేంద్రానికి పార్టీ హైకమాండ్‌కు విజ్ఞప్తిచేసారు. ఇప్పటికే ఢిల్లీ ఎంపి గౌతమ్‌గంభీర్ పార్టీ హైకమాండ్‌ను కోరిన సంగతి తెలిసిందే. అదే దారిలో ఇపుడు జార్ఖండ్ నేత మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్‌సిన్హా కుమారుడు జయంత్‌సిన్హా బిజెపి అధిష్టానాన్ని తనను ఎన్నికల్లో పోటీచేసేవిధులనుంచి తప్పించాలని అభ్యర్థించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాకు లేఖరాసిన వీరిద్దరూ తమను ఈ విదులనుంచి తప్పిస్తే తమకున్న ఇతర ముఖ్య కార్యకలాపాలపై దృష్టిసారిస్తామని తెలిపారు. జార్ఖండ్‌లోని హజారిబాగ్‌కు చెందిన ఎంపి జయంత్ తన ఎక్స్ మీడియా పోస్టులో ప్రత్యక్ష ఎన్నికలనుంచి తనను తప్పించాలని కోరారు. ప్రపంచ వాతావరణ మార్పులపై తాను మరింత కృషిచేసేందుకు వీలవుతుందని, భారత్ తోపాటు ఇతరప్రపంచ దేశాల్లోను ఈకృషిని మరింతపెంచుకోగలుగు తానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఇద్దరు నాయకులకు టికెట్లు రాకపోవచ్చన్న సమాచారంతో ముందుగానే వీరు ఇలా ఎన్నికల్లో పోటీనుంచి తమను తప్పించాలని కోరినట్లు పార్టీ నేతలు చెపుతున్నారు. బిజెపి ఈ సారి ఎన్నికల్లో కొందరు కొత్త నాయకులకు టికెట్లు ఇస్తోంది. దీనితో పార్టీలో ఇప్పటివరకూ సిట్టింగ్‌లుగా ఉన్నవారు తమను ఎన్నికల విధులనుంచి తప్పిస్తే తాము ఇతర సంస్థాగత పనులపై దృష్టిపెడతామని చెప్పారు. టికెట్లకేటాయిం పునకు సంబంధించి బిజెపి హైకమాండ్ విస్తృత సర్వేను నిర్వహించింది. ఓటర్లలో ఎవరికి ఎక్కువప్రాధాన్యత ఉందనే అంశాన్నే ప్రత్యేకించి తీసుకుని ఫోకస్ పెంచింది. గౌతమ్ గంభీర్, జయంత్ సిన్హాలకు ఈసర్వేల్లో సంతృప్తికర ఫలితాలు రాలేదు. అందువల్లనే వారికి టికెట్లు రాకపోవచ్చన్న ముందస్తు సమాచారం ఉంది. దీనితో వారు ముందుగానే తమను ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరుతూ ట్వీట్లు పెట్టారు. మరోపక్క బిజెపి తొలితిజాబితాలో వందమందిపేర్లను విడుదలచేసేందుకు సిద్ధం అవుతోంది. వారిలో ప్రధాని నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలపేర్లు ఉంటాయనే అంచనా. అభ్యర్థుల ఎంపికకోసం పార్టీ సుదీర్ఘ సమావేశాలు నిర్వహిస్తోంది. తెల్లవారుఝామువరకూ జరిగిన ఈ సమావేశాల్లో 100 సీట్ల అభ్యర్థుల జాబితా ఓ కొలిక్కివచ్చినట్లు తెలుస్తోంది.

# రెబెల్ ఎమ్మెల్యేలు తొమ్మిదిమంది టచ్‌లోనే ఉన్నారు

## సీఎం వ్యాఖ్యలపై తిరుగుబాటునేత రాజీందర్‌రాణా



**సిమ్లా, మార్చి 2:** రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలపై వేటువేసిన హిమాచల్ సీఎం ప్రత్యేకగ్రూప్‌గా ఏర్పడిన ఎమ్మెల్యేలనుంచి మరికొందరు తమతో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. క్రాస్‌ఓటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించి రెబెల్ ఎమ్మెల్యే రాజీందర్‌రాణా ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ అదంతా అవాస్తవమని తనతో మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటూ వచ్చారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సుఖు ప్రజలను తనప్రకటనలతో తప్పుదారిపట్టిస్తున్నారని తెలిపారు. తిరుగుబాటు ప్రకటించిన వారిలో ఎవ్వరూ తిరిగి వచ్చేందుకు సిద్ధంగా లేరని, కనీసం తొమ్మిది మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని రాణా చెప్పారు. మరోపక్క కాంగ్రెస్ పార్టీ ఇందుకు సంబంధించి 80శాతం పార్టీ సమిష్టిగా ఐకమత్యంతో ఉందని సమన్వయ కమిటీ ఏర్పాటయిన తర్వాతపరిస్థితులు మరింతగా మారతాయని, తాను అనర్హత వేటుపడిన ఆరుగురు ఎమ్మెల్యేలతోను చర్చలు జరిపినట్లు సుఖు చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌ప్రతిష్ట ప్రజల మనోభావాలను పరిగణనలోనికి తీసుకునే అనర్హత వేటువేసినట్లు తెలిపారు. ఒకవేళ అభిషేక్‌మనుసింఘ్వీకాకుండా సోనియా గాంధీ పోటీచేసి ఉంటే మీరు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడతారా అన్న ప్రశ్నపై రాణా స్పందిస్తూ అప్పటిపరిస్థితి వేరుగా ఉండేదన్నారు. క్రాస్‌ఓటింగ్ జరగడంతో బిజెపి హిమాచల్‌లోని ఏకైక రాజ్యసభ స్థానాన్ని గెలిచింది. హర్షమహాజన్ ఈస్థానం నుంచి సింఘ్వీని ఓడించారు. అంతేకాకుండా దీనితో రాష్ట్ర అసెంబ్లీలో అవిశ్వాసం ప్రతిపాదనను కూడా తెరపైకి బిజెపి తెచ్చింది. రెబెల్ ఎమ్మెల్యే ఇందర్‌దత్ లఖన్‌పాల్‌మాట్లాడుతూ రెబెల్స్‌ను పార్టీ ద్రోహులుగా చెపుతున్నారని, మా ఆంతరాత్మకు అనుగుణంగా మేం వెళుతున్నామని అది మావ్యక్తిగత నిర్ణయమని చెపుతున్నారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సిగ్ సుఖు మాట్లాడుతూ రెబెల్స్ సమస్య తాత్కాలికమేనని, పరిస్థితులు మారేందుకు సమన్వయకమిటీ ఏర్పాటవుతోందని, లోక్‌సభ ఎన్నికల్లో మరింత శక్తివంతంగా మారతామని ధీమా వ్యక్తం చేసారు.

# అరెస్టు ఎప్పుడు జరగాలో నిందితులే నిర్ణయిస్తున్నారు

## బెంగాల్ సర్కారుపై ప్రధాని మోడీ విమర్శలు




**కోల్‌కతా, మార్చి 2:** త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని నరేంద్రమోడీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన ర్యాలీలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతాబెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'బిజోయ్ సంకల్ప సభ'కు భారీ సంఖ్యలో వచ్చిన ప్రజలను చూసి మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఈ అభిమానాన్ని చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఏ 400లకుపైగా సీట్లు గెలుచుకుంటుందనే ఆత్మవిశ్వాసం మరింత బలపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనితీరు బెంగాల్ ప్రజలు నిరాశకు గురవుతున్నారన్నారు. దౌర్జన్యాలు, రాజవంశ రాజకీయాలు, ద్రోహాలకు టిఎంసి పర్యాయపదమని ఆరోపించారు. సందేశ్‌ఖాలీ అంశాన్ని ప్రధాని మోడీ లేవనెత్తారు. వేధింపులకు గురైన తల్లులు, సోదరీమణులు న్యాయం కోసం పోరాడుతుండగా.. వారికి అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడుతోందని ఆరోపించారు. బాధితుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు అరెస్టు జరగాలో నేరగాళ్లే నిర్ణయించుకునేంతగా పరిస్థితి మారిందని విమర్శించారు.

**టిఎంసి అంటేనే అవినీతి..** పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 సీట్లతో బిజెపి విజయం సాధించాలనే లక్ష్యంతో టిఎంసిని ప్రధాని మోడీ టార్గెట్ చేశారు. ఆయన శనివారం కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. 'టిఎంసి అంటేనే అవినీతి. ఇక్కడికి వచ్చిన ప్రజలు ఇచ్చిన విశ్వాసంతో చెబుతున్నా.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కార్ 400 స్థానాల్లో విజయం సాధిస్తుంది. టిఎంసి అంటే దౌర్జన్యాలు, కుటుంబ రాజకీయం, ద్రోహానికి ప్రతిరూపం. బెంగాల్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన పట్ల విసుగుచెందారు. టిఎంసి నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అన్నారు. సందేశ్‌ఖాలీ మహిళల విషయాన్ని ప్రస్తావిస్తూ టిఎంసి నేతలు సందేశ్‌ఖాలీ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అన్నారు. బాధలో ఉన్న తల్లులు, సోదరీమణులకు మద్దతు ఇవ్వాల్సింది పోయి టిఎంసి ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడుతోందని మోడీ విమర్శించారు. న్యాయం కోసం సందేశ్‌ఖాలీ మహిళలు ఎంత వేడుకుంటున్నా, నిరసనలు తెలిపినా టిఎంసి ప్రభుత్వం మాత్రం వినిపించుకోలేదని మోడీ మండిపడ్డారు.

# అబుదాబిలోని హిందూ మందిర్‌లో నిబంధనలు కఠినం

## డ్రెస్‌కోడ్ తప్పనిసరి..



**అబుదాబి, మార్చి 2:** భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గత నెలలో ప్రారంభించిన బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ మందిరంలో డ్రెస్‌కోడ్ వార్తల్లో నిలిచింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఇక్కడ ప్రజలు దర్శనాలకు అనుమతిచ్చిన నేపథ్యంలో నియమనిబంధనలు, భక్తుల డ్రెస్‌కోడ్‌కు సంబంధించిన నియమాలు, మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా క్యాప్స్, టీషర్ట్స్, అభ్యంతరకరమైన దుస్తులకు అనుమతి ఉండదు.

**డ్రెస్‌కోడ్, ఇతర నిబంధనలు:**

అబుదాబి మందిర్ ట్విట్టర్(ఎక్స్)లో షేర్ చేసిన వివరాల ప్రకారం ప్రతి మంగళవారం - శనివారం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తుల సందర్శనార్థం ఈ మందిర్ తెరిచి ఉంటుంది. సోమవారం మాత్రం ఆలయాన్ని మూసివేస్తారు. ముస్లిం దేశంలో అబుదాబిలో తొలి హిందూ దేవాలయం బాప్స్‌లో డ్రెస్‌కోడ్, మార్గదర్శకాల విషయంలో కఠినంగా వ్యవహరించనున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం.. మెడ, మోచే తులు, మడమల వరకూ కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి. టైట్‌గా ఉన్న దుస్తులు, స్లీవ్‌లెస్, షార్ట్స్‌కు అనుమతించరు. శబ్దాలు చేసే ఉపకరణాలనూ ఆలయంలోకి అనుమతించరు. బయటి ఆహారాన్ని ఆలయంలోకి తీసుకురా కూడదు. పెంపుడు జంతువులకు కూడా ఆలయం లోకి ప్రవేశం నిషిద్ధం. అంతేకాదు.. దేవాలయం పరిసరాల్లో డ్రోన్స్ వినియోగంపై కూడా నిషేధం విధించారు.

**ఫొటోలకు అనుమతి ఉందా?:**


వ్యక్తిగత అవసరాల కోసమే ఫొటోలు తీసుకోవచ్చు. ఎవరైనా వాణిజ్య అవసరాల నిమిత్తం విడియోను రికార్డ్ చేయాలనుకుంటే, వారు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆలయంలో ఆధ్యాత్మిక, ప్రశాంత వాతావరణానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా భక్తులు నియమాలను పాటించి సహకరించాలని ఆలయ అధికారులు కోరారు. కాగా రూ.700 కోట్ల వ్యయంతో 27 ఎకరాల్లో బాప్స్ సంస్థ ఆధ్వర్యంలో అబూ మారేఖ్ ప్రాంతంలో ఆలయ నిర్మాణంజరిగింది. శిల్పకళ ఉట్టిపడేలా నిర్మించిన ఈ ఆలయంలో ఒకేసారి 5 వేల మంది ప్రార్థనలు చేసేలా ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే.

# నాలుగు కేసుల్లో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్

**లాహోర్, మార్చి 2:** వివిధ కేసుల్లో ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు నాలుగు కేసుల్లో తాత్కాలిక బెయిల్‌ను స్థానిక కోర్టు మంజూరుచేసింది. గత ఏడాది మేనెల 9వ తేదీ నాటి హింసాత్మక సంఘటనలకు సంబంధించి నమోదయిన ఈకేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట లభిస్తోంది. 71 ఏళ్ల పాకిస్థాన్ పిటిఐ అధినేత ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంతభద్రతమధ్య ఆది యాలా జైలులో



ఉన్నారు. ఆయనపై సుమారు 171 కేసుల వరకూ నమోదయిన సంగతి తెలిసిందే. గత ఏడాది పిటిఐ కార్యకర్తలు, ఇమ్రాన్ మద్దతు దారులు జిన్నాహౌస్‌తోపాటు మియాన్‌వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం వంటివి ఉన్నాయి. ఈకేసులకు సంబంధించి పాకిస్థాన్‌లోని యాంటి టెర్రరిజమ్ కోర్టు న్యాయమూర్తి అర్షద్ జావేద్ ఇమ్రాన్‌కు తాత్కాలిక బెయిల్ ఇస్తున్న అంశాన్ని ధృవీకరించారు. జమన్‌పార్క్ బయట పోలీసులపై దాడులు, పటిఐ కార్యకర్త జిల్లేషా హత్య, పాకిస్థాన్ పిఎంఎల్ఎన్ ఆఫీస్ దగ్గం కల్మా చౌక్‌లోని ఒక కంటైనర్ దగ్గం కేసుల్లో ఆయనకు బెయిల్‌మంజూరుచేసింద.ఇ అంతేకాకుండా ఈకేసుల్లో పూచీకత్తుకింద ఐదుల క్షల పాకిస్తానీ రూపాయలు జమచేయాల్సి ఉంటుంది. మరో ఎటిసి కోర్టు న్యాయమూర్తి నవీద్ ఇక్బాల్ మాజీ ప్రధానికి ఇప్పటికే మూడుకేసుల్లో మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను ఈనెల 7వ తేదీ వరకూ పొడిగించారు.



# ముంబై పేలుళ్ల కీలక సూత్రధారి మృతి

**ఇస్లామాబాద్, మార్చి 2:** 26/11 ముంబై బాంబు పేలుళ్ల కీలక సూత్రధారి, లష్కరే తోయిబా (ఎల్ఇటి) సీనియర్ కమాండర్ జామ్ ఛీమా గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. పాకిస్థాన్‌లోని ఫైసలాబాద్ నగరంలో ప్రాణాలు కోల్పోయినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. మల్కాన్‌వాలాలో అజామ్‌కు అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిసింది. కేవలం 26/11 పేలుళ్ల ఘటన మాత్రమే కాకుండా ఇతర బాంబు పేలుళ్లకు అజామ్ సూత్రధారి. 2006లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుడు వెనుక అతని హస్తం ఉంది. నాటి ఘటనలో 188 మంది ప్రాణాలు కోల్పోయారు. 800ల మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు నవంబరు 26, 2008న ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం నుంచి ముంబైలోకి ప్రవేశించారు. బృందాలుగా విడిపోయి అనేక చోట్ల విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.

దాదాపు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు అమెరికన్లు కూడా ఉన్నారు. అజామ్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడని అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. దాంతో అతని పేరును మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ జాబితాలో చేర్చింది.

# మేనిఫెస్టో రూపకల్పనపై కాంగ్రెస్ కసరత్తు

## ఎంఎస్పీ, ఖాళీల భర్తీ, కులగణనలే కీలకం

**న్యూఢిల్లీ, మార్చి 2:** సార్వత్రిక ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. వీటిలో రైతాంగానికి అత్యవసరమైన కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం, దేశవ్యాప్తంగా కులగణన కొనసాగించడంతోపాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను యుద్ధప్రాతిపదికన భర్తీచేస్తామని ప్రకటించింది. మానిఫెస్టె కమిటీ ఛైర్మన్ మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం ఇందుకు సంబంధించి నాల్గవ తేదీ ముసాయిదాపై చర్చలు జరపనున్నారు.



సత్వరమే ఖరారుచేసి ప్రకటించేందుకు నిర్ణయించారు. మేనిఫెస్టోముఖ్యంగా పాంచ్‌న్యాయ్ లేదా ఐదు న్యాయానికి ఐదు పిల్లర్లు అన్న సూత్రంపైనే ఫోకస్‌పెడుతోంది. గడచిన రెండు నెలలుగా దేశంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న న్యాయ్‌జోడోయాత్రపరంగా వస్తున్న సమస్యలను కూడా పరిగణనలోనికి తీసుకుని ఆవిధంగా జనాకర్షక మేనిఫెస్టోనురూపొందిస్తోంది. తాము పండించిన పంటకు కనీసమద్దతుధరను ప్రకటించి చట్టరూపంలో తమకు హామీ ఇవ్వాలని రైతాంగం గడచిన కొంతకాలంగా నిరవధిక ఆందోళనచేపట్టిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకూడా ఇందుకోసం తగిన ప్రాధాన్యత నిస్తోంది. రైతు రుణమాఫీ వంటి అంశాలతో పాటు మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం రంగాలకు సంబంధించిన అంశాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. నిరుద్యోగనిర్మూలనదిశగా అజెండాలో ప్రస్తుతం ప్రభుత్వ ఖాళీల భర్తీని ప్రకటించనున్నది. ఇక పేదకు కార్పొరేట్ వైద్యం అందించేదిశగా ప్రస్తుత మోడీ సర్కారు అందిస్తున్న ఆయుష్మాన్‌భారత్ కంటేమరింత ఎక్కువ మొత్తంతో కూడిన ఆరోగ్యశ్రీని అమలుచేసే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది.

# పక్షంరోజుల్లోనే లోక్‌సభకు ఎన్నికల నోటిఫికేషన్




**న్యూఢిల్లీ, మార్చి 2:** లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రానున్న పదిహేను 20 రోజుల్లోనే రానున్నాయి. సీనియర్ అధికారులుప్రస్తుతం అన్ని రాష్ట్రాలపర్యటనల్లో ఉన్నారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో సంప్రదింపులు, కసరత్తులు, సన్నద్ధత ప్రణాళికలను అధ్యయనం చేస్తున్నారు. జమ్ముకాశ్మీర్ సిఇఒ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలకు 15 లేదా 20 రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తుందని, అనంతనాగ్, కుల్గామ్, షోపియన్ జిల్లాల్లో జిల్లా అధికారులతో చర్చలుజరిపినట్లు తెలిపారు. పారదర్శకంగాను, స్వేచ్ఛగా, నిష్పాక్షిక వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాశ్మీర్‌లోభద్రతా పరిస్థితుల దృష్ట్యా అదనపు బలగాలను మోహరింపచేయాలని ఎన్నికల సంఘానికి నివేదికలు ఇచ్చినట్లు జమ్ముకాశ్మీర్ సిఇఒ వెల్లడించారు. మొత్తం 97 కోట్లమంది ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, గత ఫిబ్రవరిలోనే భారీ ఎత్తున ప్రత్యేక ఓటర్ రివిజన్ కార్యక్రమం పూర్తిచేసినటు సిఇఒ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో ఏకకాలంలో లోక్‌సభతో పాటు అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి.

# వెయ్యి 'అమృత్ భారత్' రైళ్ల తయారీ:రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి 2: దాదాపు 1000 'అమృత్ భారత్' రైళ్ల తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.రానున్న కొన్నేళ్లలో భారతీయ రైల్వేదాదాపు 1000 అధునాతన 'అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. అలాగే గంటలకు గరిష్ఠంగా 250 కి.మీ. వేగంతో నడిచే రైళ్లను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. పీటీఐ'వార్తా' సంస్థతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తా -హవ్‌డా నగరాలను కలుపుతూ దేశంలోనే తొలిసారి నదీ గర్భంలో నిర్మించిన మెట్రో మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 6న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. భారతీయ రైల్వే ఏటా 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణాల విషయంలో ఒకరికి రూ.100 ఖర్చవుతుండగా.. రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నాం. అమృత్ భారత్ రైళ్లు.. కేవలం రూ. 454 ఖర్చుతో 1000 కి.మీ. ప్రయాణాన్ని అందిస్తాయి. అని రైల్వే మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 'వందే భారత్' రైళ్ల ఎగుమతి ప్రారంభమవుతుందన్నారు. 'యువతలో 'వందేభారత్' బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతీవారం ఓ రైలు పట్టాలెక్కుతోంది. రాబోయే కొన్నేళలలో 400 నుంచి 500 వరకు ఈ రైళ్లను తయారు చేస్తాం" అని వెల్లడించారు. కోల్‌కతా 'ఈస్ట్-వెస్ట్ కారిడార్ (మెట్రోలైన్-2)లో భాగంగా హుగ్లీ నదికి తూర్పు తీరంలో మహాకరణ్ పశ్చిమ తీరంలో హవ్ డా మెట్రోస్టేషన్లు నిర్మించారు. ఈ రెండింటిని కలుపుతూ నదీ మట్టానికి 32 మీటర్లలోతుతో, 520 మీటర్ల పొడవునా మెట్రో మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం ప్రారంభంలో కోల్‌కత్తాలోని టెగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నదికి అవతలి హావ్‌డా మైదాన్ వరకు మెట్రో స్టేషన్.. దేశంలోనే అతి లోతైన భూగర్భ మెట్రో స్టేషన్‌గా గుర్తింపు పొందింది.

# బిజెడికి షాక్.. రాజీనామా చేసిన సీనియర్ ఎమ్మెల్యే



**భువనేశ్వర్, మార్చి 2:** పార్లమెంట్ ఎన్నికలు, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజూ జనతా దళ్ (బిజెడి) నేతలు ఆ పార్టీకి షాక్ ఇస్తున్నారు. తాజాగా ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన అరబింద ధాలి శనివారం అధికార బిజెడి పార్టీకి రాజీనామా చేశారు. ఆయన బిజెపి చేరనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అరబింద ధాలి కోరాధా జిల్లాలోని జయదేవ్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నారు. ధాలి తన రాజీనామా పత్రాన్ని బిజెడి అధ్యక్షుడు, సిఎం నవీన్ పట్నాయక్‌కు ఇ-మెయిల్ ద్వారా పంపారు. అయితే ఆయన రాజీనామా చేయడానికి గల కారణాలను వెల్లడించలేదు. ధాలి మొదటిసారి 1992లో బిజెపి టిక్కెట్‌పై మల్కాన్‌గిరి ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం రెండు పర్యాయాలు ఆ స్థానంలోనే ధాలి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత ధాలి బిజెడిలో చేరాయి. 2009లో ఆయన జయదేవ్ నియోజకవర్గంలో విజయం సాధించారు. గత 2019లో కూడా ఇదే నియోజకవర్గంలో బిజెడి టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందారు. నవీన్ పట్నాయక్ కేబినెట్‌లో ధాలి ట్రాన్స్‌పోర్టు మంత్రిగా పనిచేశారు. గత నెల బిజెడి నుంచి బహిష్కరణకు గురైన ఇద్దరు ఎమ్మెల్యేలు పాణిగ్రాహి, ప్రశాంత్ జగదేవ్ ప్రతిపక్ష బిజెపిలో చేరారు. మాజీ రాష్ట్ర మంత్రి దేబాసిస్ నాయక్ సైతం ఇటీవల బిజెడి నుంచి పార్టీ మారారు. ఒడిశాలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేతల రాజీనామాలు బిజెడికి తలనొప్పిగా మారింది.


# జార్ఖండ్‌లో స్పెయిన్ యువతిపై గ్యాంగ్‌రేప్

**రాంచీ, మార్చి 2:** భర్తతో కలిసి జార్ఖండ్ పర్యటనకు వచ్చిన స్పెయిన్ దేశానికి చెందిన యువతిపై దారుణం జరిగింది. దుమ్కాలో 10 మంది దుండగులు కలిసి అర్థరాత్రి యువతిపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. అదుపులోకి తీసుకున్న నిందితులను ప్రశ్నిస్తున్నట్లు దుమ్కా ఎస్పీ తెలిపారు. టూరిస్టు వీసా మీద భారత్ వచ్చిన స్పానిష్ జంట మోటార్ బైక్‌పై దుమ్కాలో పర్యటిస్తూ పలు ప్రదేశాలు సందర్శిస్తున్నారు. ఇక్కడి కుంజి గ్రామంలో టెంట్లు వేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు దుండగులు బాధితురాలిపై గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. రేప్‌కు గురైన తర్వాత యువతిని ఆసుపత్రిలో చేర్పించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. మొత్తం ఆసియా ఖండంలో టూర్‌కు ప్లాన్ చేసిన స్పానిష్ జంట తొలుత పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో టూర్ పూర్తి చేసుకున్నారు.

# కాంగ్రెస్‌కు గడ్కరీ లీగల్ నోటీసు

**న్యూఢిల్లీ,మార్చి 2:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీనియర్ నేత జైరామ్ రమేష్‌కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి లీగల్ నోటీసుల పంపారు. తన ఇంటర్వ్యూను వక్రీకరిస్తూ 19 సెకన్ల వీడియోను 'ఎక్స్'లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పోస్టు చేసినందుకు ఈ లీగల్ నోటీసులు ఇచ్చారు. మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గందరగోళం, సంచలనం సృష్టించడంతోపాటు బీజేపీ నేతగా తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతోనే ఈ క్లిప్‌ను షేర్ చేశారని గడ్కరి ఆరోపించాడు. ఇంటర్వ్యూలో తాను చెప్పిన అంశాలకున్న ప్రాధాన్యతను వక్రీకరించి, పార్టీలో విభేదాల సృష్టికి ప్రాధాన్యతను వక్రీకరించి తప్పు పట్టారు. గడ్కరి తరఫున ఆయన న్యాయవాది బాలేందుకు శేఖర్ ఈ నోటీసు పంపారు.

# నర్సింగ్ విద్యార్థిని హత్య..అమెరికాలో రాజకీయ దుమారం



**వాషింగ్టన్, మార్చి 2:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయం వేడెక్కుతోంది. మెక్సికోతో సరిహద్దు వివాదం అంతకంతకూ రాజుకుంటోంది. దేశంలోకి అక్రమంగా వలస వచ్చిన వ్యక్తి చేతిలో లేకెన్ రిలే (22) అనే నర్సింగ్ విద్యార్థిని ఇటీవల హత్యకు గురైంది. దీనిపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇటీవల టెక్సాస్‌లోని సరహద్దుకు వెళ్లిన ఆయన అక్కడ చేసిన ప్రసంగంలో అధ్యక్షుడు బైడెన్‌పై విమర్శలు గుప్పించారు. దేశంలోకి అక్రమ వలసదారుల ప్రవేశం ఎక్కువవడానికి బైడెన్ చేతగానితనమే కారణమని మండిపడ్డారు. రిలే తల్లిదండ్రులతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. రిలేను తాను ఎన్నటికి మరచిపోలేనని, ఆమె హత్య అంశాన్ని అధ్యక్షుడు బైడెన్ అసలే పట్టించుకోలేదన్నారు. ఇదే విషయమై రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి ఇప్పటికే తప్పుకున్న మరో నేత వివేక్ రామస్వామి కూడా ఘాటుగా స్పందించారు. బైడెన్ జార్జ్‌ఫ్లాయిడ్ పోలీసింగ్ యాక్ట్ బిల్లు పాస్ చేయడానికి బుదలు లేకెన్ రిలే సెక్యూర్ ద బోర్డర్ బిల్లు పాస్ చేయాల్సిందని, దీని ద్వారా అక్రమ వలసదారులను వెనక్కి పంపి పోలీసులకు భారాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. కానీ లేకెన్ రిలే మార్నింగ్ వాక్‌కు వెళ్లినప్పుడు దుండగుడు ఆమెపై దాడి చేసి కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపరిచి హత్య చేశాడు. ఈ దారుణ ఘటన అమెరికాలో ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ యేడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా పార్టీల అధ్యక్షఅభ్యర్థులను నిర్ణయించే ప్రైమరీ ఎలక్షన్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

# చత్తీస్‌గఢ్‌లో బిజెపి నేత దారుణ హత్య

**రాయ్‌పూర్, మార్చి 2:** చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో బిజెపి నేతను గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపారు. ఈ ఘాతుకానికి పాల్పడింది మావోయిస్టులు అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జన్‌పద్ పంచాయతీ సభ్యుడైన బిజెపి నేత కట్ల తిరుపతి బీజాపూర్ జిల్లాలోని టోయనార్ గ్రామంలో ఓ పెళ్లికి హాజరైనాడు. కార్యక్రమం పూర్తి చేసుకుని తిరిగి వెళుతుండగా కొందరు వ్యక్తులు పదునైన ఆయుధంతో అతడిని పొడిచి చంపారని బీజాపూర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జితేంద్ర యాదవ్ తెలిపారు. చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా దారి మధ్యలోనే మృతి చెందాడని తెలిపారు. దుండగుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బిజెపికి చెందిన నేత హత్యకు గురవడం గత సంవత్సరకాలంలో ఇది ఏడోసారి కావడం కలకలం రేపుతోంది. గత యేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారాయన్‌పూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రతన్‌దూబెను మాయిస్టులు హత్య చేశారు.

# పేదరికాన్ని జయించిన భారత్ అమెరికా సంస్థ నివేదిక!

**న్యూఢిల్లీ,మార్చి2:** ఏళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న కఠిన పేదరికాన్ని అధిగమించిందని అమెరికాకు చెందిన ఓ నివేదిక వెల్లడించింది. ఇందుకుగాను భారత్ కృషిని అభినందిస్తూ ప్రసంశలు కురిపించింది. అమెరికన్ థింక్ ట్యాంక్ బ్రూకింగ్స్ తన తాజా నివేదిక. ఆర్థిక వేత్తలు సుర్జిత్ భల్లా, కరణ్ భాసిన్ దీనిని రూపొందించారు. భారత ప్రభుత్వ బలమైన నిర్ణయాలే ఈ విజయానికి కారణమని అందులో ఉంది. 2011-12లో 12.2% పేదరికం ఉండగా.. 2022-23 నాటికి ఆసంఖ్య 2 శాతానికి పడిపోయింది.

# జీవో నెం.3ని పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలి

## షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు స్థానికులకే కేటాయించాలి -జీకేవీధి ఉప తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఆదివాసి నిరుద్యోగులు

గూడెంకొత్తవీధి, మార్చి 2 ప్రభాతవార్త



జీవో నెం.3ని పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు స్థానికులకే కేటాయించి ఆదివాసీలతో భర్తీ చేయాలని జీకేవీధి మండల ఆదివాసి నిరుద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జీవో నెం.3ప్రకారం నూటికి నూరుశాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే కేటాయించి ఆదివాసీలతోనే భర్తీ చేయాలని దీనికి విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించడంతో గిరిజన ప్రాంతాలలో నిరుద్యోగులు అధికమయ్యారని అన్నారు. జీవో నెం.3 పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రత్యామ్నాయ జీవోలు ఏర్పాటు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పాలకుల బాధ్యత రహితం కారణంగా ఇటీవల విడుదల చేసిన విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో ఆదివాసీల 137 ఉపాధ్యాయ పోస్టులకు గాను ఏడు పోస్టులు మాత్రమే ఆదివాసీలకు కేటాయించారని జీవో నెం.3రద్దు కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో స్థానిక ఆదివాసీల ఉద్యోగాల స్థానంలో మైదాన ప్రాంతా అభ్యర్థులకు భర్తీ చేయడం వల్ల స్థానిక ఆదివాసి ఉపాధ్యాయ నిరుద్యోగులు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే అధికార యంత్రం స్పందించి జీవో నెం.3పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని ఆదివాసీల కోసం ప్రత్యేక డిఎస్సి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీచేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు నియామకాలు ఆదివాసీలతోనే భర్తీ చేసి గిరిజన ప్రాంతంలో ఉన్న హక్కులు చట్టాలు జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉప తహసిల్దార్ కుమార స్వామికి వినతిపత్రం అందించారు. నాలుగవ తారీఖున చలో పాడేరు కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిరుద్యోగులు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రింతాడ ఉపసర్పంచ్ మడపల సోమేశ్ కుమార్ మండల ఆదివాసి జేఏసీ కార్యదర్శి సిద్ధార్థ మార్క్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా సభ్యులు సురేష్, మండల నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ నుండి 55 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరిక

చింతూరు, మార్చి2, ప్రభాతవార్త



చింతూరు మండలం ఏడుగురులపల్లి పంచాయితీ పరిధిలో పావురలంక గ్రామస్తులు మాట్లాడు ఈ ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలను మర్చిపోయిందని. సమస్యలు పరిష్కారం అవ్వాలంటే కచ్చితంగా పోరాడే పార్టీతో ఉండాలని మా గ్రామస్తులందరూ కూడా నిర్ణయం తీసుకొని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్ మండల కార్యదర్శి సీసం సురేష్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి గ్రామంలో అసలు అభివృద్ధి కార్యక్రమాలు చేచే దాఖలు అయితే లేవు. అనేక గ్రామంలో ఇప్పుడున్న వేసవికాలంలో మంచినీటి సమస్య చాలా గ్రామాలకి ఉన్నాయి అలానే వీధిలైట్లు రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు గ్రామలో పేరుకుపోయి ఉన్నాయి పరిష్కరించే దాంట్లో వైసిపి ప్రభుత్వం చాలా దారుణంగా ఉంది. అలానే పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చే దాంట్లో ఈరోజు మోసం చేసిన ఘనత కూడా ఈ వైసిపి ప్రభుత్వానికి దక్కుతుంది. నిన్నగాక మొన్న తీసిన డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఆదివాసి గ్రామాలకు ఆదివాసి నిరుద్యోగులకు చాలా నిరాశ పరిచిన డీఎస్సీ నోటిఫికేషన్ అని మరొక్కసారి గుర్తు చేశారు. జీవో నెం.3ని పటిష్టంగా అమలు చేయాలి. గిరిజన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లం సుబ్బమ్మ. మండల కమిటీ సభ్యులు. పొడియం లక్ష్మణ్ మొట్టం రాజయ్య. కారం సుబ్బారావు.బి దిలీప్.సవలం కనయ్య పావురులంక గ్రామస్తులు బడిశా కొసయ్య (గ్రామ పటేల్ ) నూపా జోగయ్య (గ్రామ పూజారి) నూపా సాయి సోడి దేశయ్య బి.గంగమ్మ కొసయ్య అందయ్య చిన్నాసిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రాహుల్ మీనా

చింతూరు, మార్చి2, ప్రభాతవార్త



చింతూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను చింతూరు అడిషినల్ ఎస్.పి రాహుల్ మీనా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా పరిసర ప్రాంతాలను, పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో జరిగే పరీక్షలకు సంబందించిన రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సీఐ గజేంద్ర కుమార్ ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాలీ క్యాంప్-3 గ్రామంలో అవగాహన సమావేశం : డొంకరాయి ఎస్సై శివకుమార్

మోతుగూడెం, మార్చి 2, ప్రభాతవార్త



వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయితీ పరిధిలోని బెంగాలీ క్యాంప్-3 గ్రామంలో డొంకరాయి ఎస్సై శివకుమార్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, గ్రామాల్లో ఎటువంటి గొడవలు లేకుండా చూసుకోవాలని సూచించారు. గంజాయి సాగు చేయటం అమ్మడం కొనడం రవాణా చేయడం నేరమని చెప్పారు. గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకునీ, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

# పోలియో చుక్కల కార్యక్రమంపై అవగాహనా ర్యాలీ

ఎటపాక, మార్చి 2, ప్రభాతవార్త

నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అధ్వర్యంలో నెల్లిపాక గ్రామంలో నెల్లిపాక పీహెచ్‌సీ సిబ్బంది ఆదివారం జరిగే పోలియో చుక్కల కార్యక్రమంపై అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.ప్రత్యూష మాట్లాడుతూ పోలియో నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా ఈ మార్చి 3న ఆదివారం నాడు పోలియో ఆదివారం నిర్వహించడం జరుగుతోందని, దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కేద్రంలో పోలియో చుక్కల వేస్తారని, పిల్లలకు పోలియో వ్యాధి సోకకుండా నివారించేందుకు 5సం.ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్.అరుంధతి, సూపర్‌వైజర్ సీతమ్మ, పి.హెచ్.సి. సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సీతంలో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ సమావేశం

మాధవధార, మార్చి 2, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో, విజయనగరం జిల్లా యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ విజయవంతంగా జరిగింది. జిల్లా యువజన అధికారి కె.ఉజ్వల్, మెడికల్ కౌన్సెలర్ త్రినాథ్ రావు, జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ, సెట్విజ్ సిఈఓ రామగోపాల రావు, బాలల హక్కుల చైర్మన్ డా.కె.అప్పారావు వి.పృథ్వి, అకౌంటెన్స్ ఆఫీసర్ నెహ్రూ యువ కేంద్రం, సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, సీతం అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా యువజన అధికారి ఉజ్వల్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు, సహ పాఠ్యాంశాలను పెంపొందించుకోవాలని, కరెంట్ అఫైర్స్‌లో పాల్గొని రాజకీయాలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. వైద్య సలహాదారు త్రినాథ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధి అధికారి బి.అరుణ మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. సెట్విజ్ సిఈఓ రామగోపాలరావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో విజయం సాధించేందుకు పోటీతత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. బాలల హక్కుల చైర్మన్ డా.కేసలి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని, శారీరక, మానసిక శక్తిని పెంపొందించుకుని జీవితంలో లక్ష్యాలను సాధించాలన్నారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్య, సామాజిక అంశాలలో చురుకుగా ఉండాలని సూచించారు. సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ పట్ల క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. సీతం విద్యార్థులు మాక్ పార్లమెంట్ సెషన్‌తో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం జోనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో

# సర్ఫాసి అసెట్స్ ఫెయిర్-2024 ఫోటో ప్రదర్శన

విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త



ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం జోనల్ ఆఫీస్ వారు ద్వారకానగర్ నాలుగో లైన్‌లోని సీతంపేట బ్రాంచ్‌లో సర్ఫాసి అసెట్స్ ఫెయిర్ -2024 ఆస్తుల విక్రయ ఫోటో ప్రదర్శనను విశాఖపట్నం జోనల్ మేనేజర్ ఏకే పూర్వె ప్రారంభించారు. విశాఖపట్నం జోన్ పరిధిలోని అన్ని శాఖలకు సంబంధించిన సర్ఫాసి ఖాతాల 21 ఆస్తుల ఫోటోలను, వాటి వివరాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ ఆస్తులు అన్నింటిని మార్చి నెలలో వేలం ప్రక్రియ నిర్వహిస్తామని, రికవరీ టీం చీఫ్ మేనేజర్ అన్నపూర్ణ తెలిపారు. ఈ ప్రదర్శనకు ఔత్సాహికులు హాజరయ్యారని తెలిపారు. ఇతర వివరాల కొరకు మీ దగ్గరలోని ఇండియన్ బ్యాంక్ శాఖలను సంప్రదించగలరని రికవరీ టీం తెలిపారు.

# నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యం : ట్రాఫిక్ ఏడీసీపీ డి.శ్రీనివాసరావు

మాధవధార, మార్చి 2, ప్రభాతవార్త



వాహనదారులు రహదారి నిబంధనను పాటిం చడం ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమని ట్రాఫిక్ ఏడీసీపీ డి.శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు బిర్లా జంక్షన్ జాతీయ రహదారి వద్ద కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్, పాత్ర (బిపిఓ) సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ నిరంతరం రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధ నను పాటించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హెల్మెట్ ధారణ బాధ్యతగా భావించాలన్నారు. ముఖ్యంగా అతివేగం, రాంగ్ రూట్ ప్రయాణం వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారన్న ఆయన అటువంటి పద్ధతులను మానుకోవాలని హితబోధ చేశారు. అదేవిధంగా ఆయా వాహన దారులు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న క్రమంలో ప్రమాదం జరిగే సమ యంలో ఇన్సూరెన్స్ సైతం క్లెయిమ్ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని గుర్తు చేశారు. కార్యక్రమా న్ని ట్రాఫిక్ ఏసిపి రాజీవ్‌కుమార్ పర్యవేక్షించారు. పాత్ర (బిపిఓ) సంస్థ ప్రతినిధులతో పాటుగా కంచరపాలెం ట్రాఫిక్ సిఐ ఏ.ప్రసాద్ రావు, ఎస్ఐ ఎస్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వయోశ్రీ యోజన పథకం వృద్ధులకు ఆసరా

పీఎం పాలెం, మార్చి 2, ప్రభాతవార్త



వయోశ్రీ యోజన పథకం వృద్ధులకు ఆసరా ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) శాసన సభ్యులు భీమిలి, నేడు తగరపువలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ప్రసంగిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ వయోవృద్ధుల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం వలన కోట్లాదిమంది వయోవృద్ధులకు లబ్ధి కలుగుతుందని అన్నారు. లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు చెవి వినికిడి యంత్రాలు ఊతకర్రలు వీల్‌చైర్లు మెడ నడుము మోకాలి నొప్పులకు మెడికల్ బెల్టులు మొదలగునవి అవసరము నిమిత్తం నమోదు చేసుకొని వయోవృద్ధులకు అందజేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ సౌకర్యము అందజేస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారు లందరు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈరోజు పేరు నమోదు చేసుకొని వారు నాలుగో తేదీన భీమిలి గంట స్తంభం దగ్గర నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ వయో వృద్ధులు దివ్యాంగులు సంక్షేమ శాఖ అధికారి జై మాధవి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి వార్డు కార్పొరేటర్ పద్మావతి రామనాయుడు కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ ఏపీడి సంతోష్ కుమార జీరు వెంకటరెడ్డి, జగ్గుపల్లి ప్రసాదు, కరుణాకర్ రెడ్డి బిజెపి నేతలు రెడ్డిపల్లి శ్రీనివాసరావు తాత పూడి.ప్రదీప్ కుమార్, భీమిలి బిజెపి కన్వీనర్ రామానాయుడు, మహంతి అప్పల రమణ గుజ్జి రాము అలీమ్ కో ప్రతినిధులు సోమనాథ్ జై చంద్ర సోనాలి సీతం లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం కో-ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలిపారు.

# సేవాభావం సమాజానికి మహాద్భాగ్యం

## జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్

పాయకరావుపేట, మార్చి 2, ప్రభాతవార్త



సేవా భావంతో పాటు సేవా దృక్పథం ఆధు నిక సమాజానికి మహాద్భాగ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ రాజకీయ నాయకులు తోట నగేష్ అన్నారు. స్థానికంగా గల ఒక కళ్యాణ వేదికలో శనివారం జరిగిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన యూనిట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన శాంతి రథం వాహనం సహా స్థానిక పెద్దిరెడ్డి ప్రసాద్ తరపున విరాళంగా అందజేసిన రూ.60 వేల విలువ కాగల ఫ్రీజర్‌ను ఆ సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి సహా సభ్యులతో కలిసి తోట నగేష్ ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ మాట్లాడుతూ మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని అంటూ ఆయన మానవ సేవే మాధవ సేవ అనే మన పురాణ ఇతిహాసాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార పబ్లిక్ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, నూతనంగా ఆవిష్కరించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామ చంద్రారెడ్డి సహా ఆ సంస్థ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నగేష్‌కు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సత్కారం

పాయకరావుపేట, మార్చి 2, ప్రభాతవార్త



జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ రాజకీయ నాయకులు తోటనగేష్‌ను పట్టణంలో నూతనంగా ఏర్పాటైన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి సహా ఆ సంస్థ సభ్యులు పలువురు జ్ఞాపకం అందజేసి శాలువాతో ఉచిత రీతిన ఘనంగా సత్కరిం చారు. స్థానికంగా గల ఒక కళ్యాణ వేదికలో శనివారం జరిగిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార పబ్లిక్ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, నూతనంగా ఆవిష్కరించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి సహా ఆ సంస్థ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సారా బట్టీలపై పోలీసుల ఆకస్మిక దాడి

## 900 లీటర్ల పులుపు ధ్వంసం

పాయకరావుపేట, మార్చి 2, ప్రభాతవార్త



మండలంలోని ఈదటం గ్రామ శివారులో గల వ్యవసాయ క్షేత్రాల్లో గల అక్రమ సారా బట్టీలపై పాయకరావుపేట పోలీసులు శనివారం నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో సారా తయారీకి ఉపకరించే 900 లీటర్ల పులుపు ధ్వంసం చేశారు. స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాలిన అప్పలరాజుకు ముందుగా అందిన సమాచారం మేరకు తమ పోలీస్ సిబ్బందితో కలిసి ఈదటం గ్రామ పరిసర వ్యవసాయ క్షేత్రాల్లో విస్తృత దాడులు నిర్వహించారు. ఈ విషయాన్ని ముందుగా గ్రహించిన గుర్తుతెలియని అక్రమ సారా తయారీదారులు సంఘటనా స్థలం నుంచి పరారీ కాగా, ఈ దాడుల్లో 900 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలరాజు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# తాండవ నదిలో పడి రిక్షా కార్మికుడు మృతి

పాయకరావుపేట, మార్చి 2,ప్రభాతవార్త



తుని పట్టణానికి సమీపంలో గల కొండవార పేట వీధికి చెందిన రిక్షా కార్మికుడు గంపల అప్పారావు(50) మద్యం మత్తులో తాండవ నదిలో పడి మృతి చెందారు. స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామారావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామివారి గుడి వద్ద గల తాండవ బ్రిడ్జి మీద వెళ్తూ ఉండగా ప్రమాదవశాత్తు బ్రిడ్జి పైనుండి కింద పడి తీవ్రంగా గాయపడగా రిక్ష కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృత్యుని సోదరుడు గంపల దేవుళ్ళు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పారావు మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి శవపరీక్ష జరిపించిన మీదట ఎస్ఐ రామారావు కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంపౌండబుల్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

అనకాపల్లి, మార్చి 2, ప్రభాతవార్త



కాంపౌండబుల్ కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో కోర్ట్ కానిస్టేబుల్స్, కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది చొరవ తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు కానిస్టేబుల్స్, కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కాంపౌండబుల్ కేసులను మార్చి 16న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో పనిచేసి, ఎక్కువ కేసులు డిస్పోజ్ చేయడంలో కోర్ట్ కానిస్టేబుల్స్, కోర్ట్ మానిటరింగ్ సెల్ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాజీ చేసు కోదగిన కేసుల్లో ఉభయ పక్షాల వారిని లోక్ అదాలత్ ప్రవేశపెట్టడం వలన ప్రజలకు సమయం వృధా కాకుండా, డబ్బు వృధా కాకుండా చేయగలిగిన వారమవుతామన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ లతో పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో అనుసంధానంగా ఉంటూ కేసుల్లో కన్విక్షన్ శాతం పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు కోర్టులో జరిగే విషయాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలకు సమాచారం తెలియజేసి మరుసటి రోజు జరిగే విచారణకు సంబంధించి సాక్షులకు బ్రీఫింగ్ చేయడం ద్వారా కోర్టులో వారు సాక్ష్యం చెప్పడం ద్వారా శిక్షలు పడేవిధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు జరిగే ప్రక్రియ కోర్టు విచారణ దశలో సమన్లు, ఎన్.బి.డబ్ల్యూ సంబంధిత వ్యక్తులకు సర్వ్ చేసే విధంగా స్థానిక ఎస్.హెచ్.ఓలకు తెల పాలన్నారు. నిబద్ధతతో పనిచేసి కన్విక్షన్ శాతం పెంచే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. డి.సి.ఆర్.బి ఇన్‌స్పెక్టర్ లక్ష్మణమూర్తి, సి.ఎం.ఎస్ ఎస్సై రామారావు జిల్లాలోని కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు అధికారంతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యం

పాయకరావుపేట, మార్చి 2, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీకి అధికారంతోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధ్యమని ఆ పార్టీ పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు ఎంవిఆర్ రాహుల్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు రాహుల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ షర్మిల పీసీసీ అధ్యక్షురాలిగా పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీ పూర్వ వైభవంతో ముందుకు సాగుతుందన్నారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కల్పించేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ తన ప్రసంగంలో పార్టీ విజయానికి ప్రతీ ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. పాయకరావుపేట,నక్కపల్లి, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు మోర్త సింహాచలం, ప్రగడ చక్రరావు, మురుకుర్తి గంగరాజు, సుంకర సూర్యవతి, హేమంత్, బాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు

పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని పాల్తేరు, ఎస్.నర్సాపురం గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పలువురు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాసా రామకృష్ణ, మాసా శ్రీను, మాసా గోవిందు, మాసా వీరబ్బాయి, మాసా రాజయ్య, మాసా గోవిందు, బండి బాబ్జి తదితరులు ఉన్నారు.



# ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

గాజువాక, మార్చి 2, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 58వ వార్డ్ పిలకవాని పాలెంలోని సెయింట్ ఆంద్రూస్ హైస్కూలులో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో సమాజాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్య భూతం, కలుషిత జలాలు, రోడ్డు భద్రత, ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్స్, వ్యవసాయం, ఆర్గానిక్ ఫుడ్ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. పిల్లల తల్లిదండ్రులు కూడా ఇందులో భాగస్వామ్యం చేశారు. అన్ని తరగతి గదుల్లోనూ విద్యార్థులు తయారు చేసిన ఆకృతులను ప్రజలు తిలకించేలా ప్రదర్శించారు. విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందించి, వారిని విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శంబంగి రాధిక, కరస్పాండెంట్ విష్వేశ్వరరావు తెలిపారు.

# ఇంటర్ విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తనివ్వకండి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

అనకాపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

ఈ నెల ఒకటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆదరా బాదరాగా పరీక్ష కేంద్రాలకు అతి కష్టం మీద చేరుకుంటున్న వైనాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొస్తున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క విద్యార్థి ట్రాఫిక్ సిగ్నల్స్ వల్ల, అధిక ట్రాఫిక్ ఇబ్బందులు కారణంగా ఆలస్యం, పరీక్షల సమయానికి ఆయా కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా, పోలీసు సిబ్బంది సంఖ్యను పెంచి, ఎప్పటికపుడు ట్రాఫిక్ క్రమబద్దీకరించేలా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల పోలీసు ఎస్పీలు, కలెక్టర్లకు కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులుంటే ఏపిఎస్‌సిపిసిఆర్2018 ఎట్ ద రేట్ ఆఫ్.జిమెయిల్.కవమ్. ఫిర్యాదులందిస్తే సత్వరం ఆయా జిల్లా ఉన్నతాధికారులకు తగిన ఆదేశాలిచ్చేందుకు సర్వం సంసిద్ధంగా ఉన్నట్టు సీతారాం తెలిపారు.

# సారా బట్టీపై పోలీసులు దాడులు.. 500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం బోయపాడు గ్రామ శివారున కాలువ బట్టీపై రాజవొమ్మంగి సి.ఐ సన్యాసి నాయుడు అద్వర్యంలో ఎస్.ఐ వెంకయ్య సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారు. 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల సారాతో అదే గ్రామానికి చెందిన వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్.ఐ వెంకయ్య తెలిపారు. రాజవొమ్మంగి మండల పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అమ్మినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని సి.ఐ అన్నారు. సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయాలని సి.ఐ కోరుతున్నారు. సమాచారం తెలిపే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఇంటర్ పరీక్షలకు నలుగురు గైర్హాజర్

రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో గిరిజన సంక్షేమ బాలికొన్నత కళాశాల ఇంటర్ పరీక్షా కేంద్రంలో శనివారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు నలుగురు విద్యార్థులు హాజరు కాలేదని ఛీప్ సూపరింటెండెంట్ సలోమి తెలిపారు. 258 మందికి 254 మంది హాజరయ్యారన్నారు. ఒకేషనల్ ఏడుగురికి ఏడుగురు హాజరయినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాన్ని రాజవొమ్మంగి ఎస్.ఐ వెంకయ్య తనిఖీ చేశారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.సుష్మ ఆధ్వర్యంలో వైద్యశిబిరం కొనసాగుతుందని సలోమి తెలిపారు.

# నేడు జరుగు మహా పాదయాత్రలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి

## టిఎన్‌టియుసి యూనియన్ నాయకులు విల్లా రాంమోహన్

గాజువాక, మార్చి 2,ప్రభాతవార్త



విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగాలని కోరుతూ శనివారం తలపెట్టిన మహాపాదయాత్రలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్య క్షులు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు విల్లా రామ్మోహన్ కుమార్ కోరారు. శనివారం ఉక్కు టిఎన్‌టియుసి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శనివారం ఉదయం 6గం.లకు కూర్మన్నపాలెం దీక్ష శిబిరం వద్ద నుంచి జీవీఎంసీ వద్ద నున్న గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మహాపాదయాత్రలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తద్వారా రేపు జరగబోయే ఎన్నికల్లో విశాఖలో పోటీ చేస్తున్న అభ్యర్థులు మొదటి అజెండాగా ఈ విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షిస్తామని హామీ ఇచ్చేటట్లు మన పాదయాత్రతో ప్రభుత్వాలకు కనువిప్పు కలిగి, ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేటట్లు, సొంత గనులు కేటాయించినట్లు ఈ పాదయాత్ర ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర టిఎన్‌టియుసి నాయకులు జిల్లా టిఎన్టియుసి నాయకులు,ముఖ్యంగా స్టీల్‌ప్లాంట్ టిఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు, అసంఘటిత సంఘటిత కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించామని, ఈ పత్రిక సమావేశంలో విశాఖ పార్లమెంటరీ టిఎన్‌టియుసి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కె.నాగార్జున స్టీల్‌ప్లాంట్ టిఎన్టియుసి అధ్యక్షులు పంచదార్ల ఉగ్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరుగుల మనికుమార్, ఎడిషనల్ జనరల్ సెక్రెటరీ పల్లా పెంటారావు, జిల్లా టిఎన్టియుసి కార్యదర్శి సీరంశెట్టి బాబ్జి, ఉపాధ్యక్షులు కోడూరు సత్యనారాయణ, గుండా రామయ్య టిఎన్‌టియుసి నాయకులు ఎస్.వర్మ, డి.రాంబాబు పాల్గొన్నారు.

# 5వ తేదీ తర్వాతే ఉమ్మడి కార్యచరణ : కొణతాలకు తేల్చి చెప్పిన పీలా గోవింద

అనకాపల్లి, మార్చి 2, ప్రభాతవార్త



తెలుగు దేశం, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ ఈనెల 5వ తేదీ తర్వాత రూపొందించుకుందామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ తేల్చి చెప్పారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో పీలా గోవిందను జనసేన, టీడీపి ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ తరువాత నారా చంద్రబాబు నాయుడు సమావేశం అవుదామని చెప్పారని, వారితో సమావేశం అనంతరం టీడీపీ కార్యకర్తలతో సమావేశం అవుతానని తెలిపారు. అలాగే 5న తరువాత బీజేపీతో పొత్తుల తరువాత సీట్ల కేటాయింపులో మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే తమ లక్ష్యం అని అన్నారు. ఐదు ఏళ్లలో టీడీపీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారని, వారిపై వ్యక్తిగతంగా అక్రమ కేసులు బనాయించినా పార్టీని వీడ లేదని అటువంటి కార్యకర్తల మనోభావాలను గౌరవించడమే తన కర్తవ్యం అని అన్నారు. పొత్తులో భాగంగా సమీకరణాలు మారే అవకాశం ఉన్నందున నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అనంతరం చర్చిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకె జోగి నాయుడు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# సింహగిరి శ్రీనివాసం స్వామివారి దేవాలయం భూమి పూజ







8లో

ఎంపీ, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

# వైసీపీ వర్సెస్ వైసీపీ

రసకందాయంలో ఎలమంచిలి రాజకీయాలు -ఎమ్మెల్యే కన్నబాబుపై కుట్ర -అధిష్టానంకు మస్కా



10లో

# నర్సీపట్నంలో ఖాళీ అవుతున్న వైసీపీ

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, 100 మంది కార్యకర్తలకు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన అయ్యన్న





12లో

## విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం

ఎంపీ సుబ్బారెడ్డి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



8లో

## అనకాపల్లి ఎంపీగా అమర్ ?



### సామాజిక సమీకరణాలకే ప్రాధాన్యత

విశాఖసిటీ, మార్చి 2 ప్రభాతవార్త

వైసీపీ అనకాపల్లి ఎంపీగా మంత్రి గుడివాడ అమర్ పేరు దాదాపుగా ఖరారైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. సామాజిక సమీకరణల నేపథ్యంలో ఈ ఎంపిక జరిగినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి బైరాదీలీప చక్రవర్తి, కొణిదెల నాగబాబు పేర్లు ప్రచారంలో ఉండడంతో అదే సామాజిక వర్గానికి చెందిన అమర్ పేరు ఖరారు చేసినట్లు తెలిసింది, వైసీపీ లో జిల్లా వ్యాప్తంగా పరిచయాలు ఉన్న మంత్రి అమర్ అయితే బాగుంటుందని అధిష్ఠానం భావించి ఆయన పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. జగన్ కు ముఖ్య అనుచరుడు కావడం జిల్లా సమస్యలపై అవగాహన మిగతా 8లో

## సంపత్ వినాయగర్ ఆలయాభివృద్ధికి చర్యలు



8లో

### ఈఓ శిరీష

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

సంపత్ వినాయగర్ ఆలయ అభివృద్ధికి అన్నీ చర్యలు చేపట్టానున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టిన దేవదాయ ధర్మాదాయ శాఖ విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ కె శిరీష చెప్పారు. వంశపారంపర్య దర్మకర్త చోళన్ నుంచి ఆమె ఈ బాధ్యతలు స్వీకరించారు. 2018నవంబర్ 16న దేవస్దానం కు ఈ ఓ మినహాయింపు ఉత్తర్వులను ప్రభుత్వం ఇచ్చింది. అయితే ఐదేళ్లకాల పరిమితి గత ఏడాది నవంబర్ 14తో ముగియడంతో ఆలయ పాలనను దృష్టిలో పెట్టుకొని దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ ఆలయానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ను మిగతా 8లో

## 5న సీఎం జగన్ రాక

పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



8లో

## అనాధలైన.. అభాగ్యులైనా నా వాళ్ళే

నిరుపేదలకు సొంతంగా ప్రతి నెల పింఛను అందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి



8లో

## సిద్ధం సభలతో పెరుగుతున్న వైసీపీ గ్రాఫ్

నాయకులు, కార్యకర్తలకు ఉత్సాహాన్నిస్తున్న సిద్ధం సభలు -ప్రజల నుంచి విశేష ఆదరణ -15లక్షల మందితో చరిత్ర సృష్టించనున్న చివరి సిద్ధం మహాసభ -నెల్లూరు సమన్వయకర్తగా నియమించినందుకు సీఎంకు ధన్యవాదాలు -సిద్ధం పోస్టర్ ప్రచార పాట ఆవిష్కరించిన విజయసాయిరెడ్డి



8లో

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకం

ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు



8లో

## తగరపువలస ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ముత్తంశెట్టి



8లో

## ఇండియన్ బ్యాంక్ విశాఖ జోనల్ ఆఫీస్‌లో ఫోటో ప్రదర్శన



8లో

## టీడ్కో లబ్ధిదారులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

ఎన్నికలు వస్తున్నాయనే హడావుడిగ ఇళ్ల పంపిణీ : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



10లో

## అచ్చుతాపురంలో ఆంధ్రప్రదేశ్ పైప్‌లైన్ టెర్మినల్

ప్రారంభించిన ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



8లో

## మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి : పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ -ఘనంగా విశాఖ సిటీ పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభం



12లో

## సింహగారి శ్రీ శ్రీనివాసం స్వామివారి దేవాలయ భూమి పూజ కార్యక్రమం

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

సింహగిరి శ్రీ శ్రీనివాసం స్వామి వారి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై విసుబ్బారెడ్డి దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ వైఎసార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. శనివారం ఉదయం 90వ వార్డులో ఏపీ ఎస్సిబీ కాలనీలో సీతారామరాజునగర్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరాజు అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసం స్వామి వారి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో సింహచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి తో కలిసి వైయస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని స్వామివారి ఆలయానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు సబ్బారెడ్డి మాట్లాడుతూ దైవ సంకల్పంతోనే ఈప్రాంతంలో వెంకటేశ్వరస్వామి ఆలయవం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని స్వామివారి సేవలో ధరించాలని ప్రజలకు సూచించారు. నాలుగు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టి ఈ ఆలయానికి ఆడారి ఆనంద్‌కుమార్ 20లక్షలు రూపాయలు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈప్రాంతానికి పొన్న స్వామి వెంకటేశ్వరస్వామిని ఆహ్వానించినట్లు ఈ ప్రాంతంలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం జరగడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు సంకల్పం గట్టిగా అవ్వడం వలన ఈ ప్రాంతంలో ఆలయ నిర్మాణం సాకారం జరిగిందన్నారు. హిందూ ధర్మం అంటే జీవన విధానం అని హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయినంతవరకు కాలనీ అసోసియేషన్ సభ్యులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. రెండు సంవత్సరాల్లో ఇయ్యాల నిర్మాణం పూర్తి చేయాలని అసోసియేషన్ సభ్యులకు ఆయన సూచించారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ తరపున కోటి రూపాయలు సహకారం అందించాలని అసోసియేషన్ తరపున ఆయన దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ ని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు మల్ల విజయప్రసాద్ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను ఇన్చార్జి ప్రసాద్‌రెడ్డి ఎల్లపు వెంకటేశ్వరరావు శ్రీవల్లి బాబురావు రాజు సత్తిబాబు జగదీష్, సీతారామరాజు నగర్ ఏపిఎస్‌సిబి కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు వైఎస్సార్సీపీ సభ్యులు స్థానిక ప్రజలు వైఎస్సార్సీపీ2 నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపత్ వినాయగర్ ఆలయాభివృద్ధికి చర్యలు

7వ పేజీ తరువాయి..

నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంపత్ వినాయగర్ ఆలయానికి ఈవో అవసరం ఉందంటూ భక్తులు కూడా పదేపదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో దేవదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది ఈనేపధ్యంలో ఈవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన సహాయ కమిషనర్ కె శిరీష మాట్లాడుతూ సంపత్ వినాయగర్ ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ప్రతి భక్తుడు సంతృప్తి చెందేలా తగు సేవలు అందిస్తామని చెప్పారు. దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆలయ ధర్మకర్త మరియు ఇతర పెద్దల సహకారంతో సంపత్ వినాయగర్ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇంతవరకు ఆలయ పూర్తి బాధ్యతలు నిర్వహించిన వోకస్ కొత్త ఈవో శిరీష కు దేవస్థానం బాధ్యతలను అప్పగిస్తూ లేఖను అందజేశారు.

## 5న సీఎం రాక

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 5వ తేదీన విశాఖలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం పరిశీలించారు. పోలీస్‌కమీషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తదితర శాఖల అధికార్లతో కలిసి రాడిసన్ బ్లూ హోటల్లో నిర్వహించే కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల నుంచి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులు హాజరుకానున్నారు. సీఎం రాక, సమావేశం నిర్వహణ, పారిశ్రామికవేత్తలతో పరిచయ కార్యక్రమం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికార్లతో కలెక్టర్ చర్చించారు. పీఎంపాలెంలో వి-కన్వెన్షన్ హాలుకు కలెక్టర్ చేరుకుని అక్కడ పనులను పరిశీలించారు. స్కిల్ డెవలప్ మెంట్, ఎంప్లాయిమెంట్, సీడాప్ డిపార్ట్‌మెంట్స్ ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో ప్రత్యేక కార్యక్రమాన్ని పనులను పరిశీలించారు. రుషికొండ హరిత రిసార్ట్ సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌ను పరిశీలించారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకం

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు 14, 24, 25వ వార్డుకు సంబంధించి జీవీఎంసీ జోన్ 3 ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వాలంటీర్లకు సేవా మిత్ర సేవా రత్న సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు వాలంటీర్లకు సేవా పురస్కారాలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా కె కె రాజు గత కోవిడ్ వ్యాప్తి సమయంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఒక్క రూపాయి సైతం అవినీతికి తావు లేకుండా అమలు చేస్తున్న ఘనత వాలంటీర్లలో లకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 14, 24, 25కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, కోరి మురళి కృష్ణరెడ్డి ఏపీడి దుర్గాప్రసాద్ కె సత్యనారాయణ సీనియర్ నాయకులు సిపోలు ఆర్‌పిలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభలతో అమాంతం పెరిగిన వైఎస్సార్సీపీ గ్రాఫ్

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

సిద్ధం సభలకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభిస్తోందని దీంతో వైఎస్సార్సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగిందని వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. ఒంగోలులోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం నాడు సిద్ధం సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు అనంతరం సిద్ధం పోస్టర్ ఆవిష్కరించారు అలాగే ప్రచారం పాటను కూడా విడుదల చేశారు అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ సిద్ధం సభలకు ముందు సిద్ధం సభల అనంతరం నిర్వహించిన సర్వేలు వైఎస్సార్సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగినట్లు పేర్కొన్నాయని తెలిపారు. సిద్ధం సభలకు ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే ఎన్నికల్లో 175కి 175అసెంబ్లీ సీట్లు 25కి 25పార్లమెంట్ సీట్లు గెలుస్తామని నమ్మకం మరింత బలపడుతోందని అన్నారు. ఈనెల 10న బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్ల వద్ద చివరిది నాల్గవ సిద్ధం మహాసభ జరుగుతుందని ఈ సభకు తిరుపతి, నెల్లూరు బాపట్ల గుంటూరు ప్రకాశం పల్నాడు జిల్లాల పరిధిలోని మొత్తం 43అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 15లక్షల మందిహాజరు కానున్నట్లు తెలిపారు. ఈమేరకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈమేరకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభకు హాజరైన వారికి భోజనం త్రాగునీరు మజ్జిగ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భీమిలి ఏలూరు రాప్తాడు సిద్ధం సభలకు ఒకదానికి మించి మరో సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారని వివరించారు. గడిచిన నాలుగు సంవత్సరాల 10నెలల కాలంలో ప్రజలకు ముఖ్యంగా బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలకు ఏమి చేశామన్న దానిపై ముఖ్యమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారని అలాగే రానున్న 5సంవత్సరాల్లో ప్రజలకు మరింత మంచి పాలన ఏ విధంగా అందిస్తామన్న దానిపై మేనిఫెస్టోలో ఏ ఏ అంశాలు పొందుపరుస్తున్నారన్న విషయాలను సభలో సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారని అన్నారు. మేనిఫెస్టో తయారువుతోందని త్వరలో విడుదల చేస్తారని అన్నారు మధ్యాహ్నం 3.30గంటలకు సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తారని అన్నారు. చివరి సిద్ధం మహాసభ ముగిసిన అనంతరం ఎన్నికల పర్వం మొదలవుతుంది మార్చి 13, 14 తేదీల్లో ఎన్నికల ప్రకటనరానున్నట్లు భావిస్తున్నామని అన్నారు. సిద్ధం సభ 100 ఎకరాల స్థలంలో నిర్వహిస్తున్నట్లు అవసరమైతే ప్రక్కనున్న మరో 100ఎకరాలు కూడా వినియోగించుకుంటామని అన్నారు. సిద్ధం సభ అనంతరం వీలైనన్ని నియోజకవర్గాల్లో కవర్ చేసే విధంగా ఎన్నికల ప్రచారా సభలు నిర్వహిస్తామన్నారు. గతంలో టీడీపీ అభివృద్ధికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో ప్రజలందరికీ తెలుసని వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా జగన్ ప్రభుత్వం అందించిన చయూత ఎవ్వరూ మర్చిపోలేదని అన్నారు. అనుకున్న టార్గెట్ తప్పక చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సిద్ధం సభలకు విశేష ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యేలు సమన్వయకర్తలు పరిశీలకులు సమన్వయంతో పనిచేసి విజయం సాధిస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీ పై ఏ మాత్రం ప్రభావం చూపదని అన్నారు. 6పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 43అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు , పరిశీలకులకు మేదరమెట్ల సిద్ధం సభకు సన్నాహక సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు. అంతకు ముందు నెల్లూరు ఒంగోలు జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మెరుగు నాగార్జున, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు తదితరులు సభలో పాల్గొన్నారు వారికి పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, కాకాని గోవర్ధనరెడ్డి అంబటి రాంబాబు, ఎంపీ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బ ఆదాల ప్రభాకరరెడ్డి గురుమూర్తి, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, విజయనగరం జెడ్పీ చైర్మన్మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ విశాఖ జోనల్ ఆఫీస్ సర్ఫేస్ యాస్ట్ ఫైయిర్ ఫోటో ప్రదర్శన

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం, జోనల్ ఆఫీస్ ద్వారకానగర్ నాలుగో లైన్‌లోని సీతంపేట బ్రాంచ్ లో సర్ఫేస్ యాస్ట్ ఫైయిర్ 2024 అస్సెట్ విక్రయ ఫోటో ప్రదర్శనను విశాఖ జోనల్ మేనేజర్ ఏకే పుర్బే ప్రారంభించారు. విశాఖపట్నం జోన్ పరిధిలోని అన్ని శాఖలకు సంబంధించిన సర్ఫేస్ ఖాతాలో 21ఆస్తుల ఫోటోలను వాటి వివరాలను ప్రదర్శనలో ఉంచారు ఈ యొక్క ఆస్తులు అన్నిటిని మార్చి నెలలో వేలం ప్రక్రియ నిర్వహిస్తామని రికవరీ టీం చీఫ్ మేనేజర్ అన్నపూర్ణ తెలియజేశారు. ఈ యొక్క ప్రదర్శనకు అధిక సంఖ్యలో ఔత్సాహికులు హాజరయ్యారని తెలిపారు. ఇతర వివరాలు కొరకు మీ దగ్గరలోని ఇండియన్ బ్యాంక్ శాఖలను సంప్రదించగలరని రికవరీ టీం తెలియజేశారు.

## 4న ఛలో ఐటీడీఏను విజయవంతం చేయండి



రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త

4న రంపచోడవరం ఛలో ఐటీడీఏను విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు కోరుతున్నారు. గిరిజన నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి, జీవో నెం.3 పటిష్ట అమలుకై ఈ నెల 4న గిరిజన సంఘం, ఆదివాసి జేఏసీ, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగే చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని గిరిజనులు జయప్రదం చేయాలన్నారు. శనివారం ఉర్లాకులపాడు గ్రామంలో గిరిజన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న స్థానిక నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఏకలవ్య పాఠశాలలో నియామకాలు, ఐసిడిఎస్ ఇతర శాఖల్లో నియామకాలు గిరిజనేతరులతో భర్తీ చేయడం అన్యాయమని అన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన డీఎస్సీలో కేవలం రెండు శాతం సీట్లు మాత్రమే గిరిజనులకు కేటాయించడం దారుణమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మా ఉద్యోగాలు మాకు ఇవ్వాలన్నారు. 4న రంపచోడవరం ఐటీడీఏ వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు, గిరిజన ఆదివాసి జేఏసీ సంఘాల నాయకులు, చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు కోసూరి అప్పలరాజు, జోగిరెడ్డి, వీరబాబు, గోపి పాల్గొన్నారు.

## ఏడేళ్ళుగా అనాధను చేరదీసిన గ్రామస్తులు...

### దహన సంస్కారాలు చేసి గొప్ప మనసు చాటుకున్న బొర్నగూడెం వాసులు

రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుం పాలెం పంచాయితీ బొర్నగూడెం గ్రామానికి 7సం.ల క్రితం ఒక వ్యక్తి మతి స్థిమితం లేకుండా సంచరించడంతో గ్రామస్తులు ఆ వ్యక్తిని చేర దీశారు. కాగా ఇటీవల ఆ వ్యక్తి మరణించడంతో గ్రామస్తులు చలించి ఆ వ్యక్తికి దహన సంస్కారాలు చేసి పెద్దకార్యం రోజున అనగా శని వారం అందరికీ భోజనాలు పెట్టడం జరిగింది. గ్రామస్తులు చేసిన పనికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పాస్టర్ నక్కా ప్రవీణ్, ఆనంద్ విక్టర్, అడ్డాల రాంబాబు, మటుకూరి సత్తిబాబు, దాసరి ఏసుబాబు, దాసరి పైడిమల్లి, సల్లాది సుబ్బారావు, జర్తా దుర్గాప్రసాద్, ఎం.ఆనంద్, అడ్డాల సతీష్, రామిశెట్టి నాగేశ్వరరావు, ఆశ వర్కర్ నూకరత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో పోలీస్ కవాతు నిర్వహించిన కేంద్ర పోలీస్ దళాలు



అనకాపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలకు బందోబస్తు విధులు నిర్వహించేందుకు కేంద్ర పోలీస్ దళాలు శనివారం అనకాపల్లిలో కవాతు నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సనత్‌కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ అమిత్‌కుమార్, అనకా పల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర దళాలు ఈ కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించు కునేందుకు సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ భద్రత, భరోసా ఉంటుందని తెలిపేందుకు ఈ పోలీస్ కవాతు ను నిర్వహిస్తున్నట్లు వీరు తెలిపారు. పెరుగు బజార్, రింగ్ రోడ్డు, షణ్ముఖ స్వీట్స్ స్టాల్, పార్క్ సెంటర్, సంతోషిమాత గుడి, దిబ్బవీధి జంక్షన్, అగ్గి మర్రిచెట్టు, చిన్న హై స్కూల్, కూరగాయల మార్కెట్, ఎన్టీఆర్ హాస్పిటల్, ఎన్టీఆర్ స్టేడియం వరకు కవాతు చేశారు. ఈ కవాతులో అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ శంకర రావు, సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అలీ షరీఫ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి, ఆర్ఎస్ఐ భవాని ప్రసాద్, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీ 60వ వార్డులో ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ పునర్నిర్మాణం..శంకుస్థాపన



గాజువాక, మార్చి 2,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డు పరిధి అశోక్ నగర్‌లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ పునర్నిర్మారణకై ముందుకు వచ్చిన స్థానిక మహిళ సంఘ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో శనివారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వైఎస్సా ర్సీపీ నగర ప్రధాన కార్యదర్శి గౌరీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సరగడం పత్నిరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి ఈ ఆలయం నిర్మాణానికి నోచుకోలేని పరిస్థితిలో ఉండడంతో ఈ మధ్యకాలంలో ఈ విషయాన్ని స్థానిక మహిళలు తనకు తెలిపారని వెంటనే ఆలయ కమిటీని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికై స్థానిక ప్రజలు నడుం బిగించారని అన్నారు. స్థానికులు కూడా ఈ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికై ఆలయ కమిటీకి నా సహాయ సహకారాలు కూడా అందిస్తావని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## హత్యా? ప్రమాదమా?

### రోడ్డు పక్కన అనుమానస్పదంగా మృతదేహం లభ్యం

ఎస్.రాయవరం, మార్చి 2, ప్రభాతవార్త



మండలంలోని అడ్డురోడ్డు జాతీయ రహదారి పక్కన అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు స్థానిక ఎస్ఐ విభూషణరావు తెలిపారు. శనివారం ఉదయం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అడ్డురోడ్డు నుండి తుని వైపు వెళ్లే దారిలో దర్బార్ ధాబా సమీపంలో తుప్పల మధ్య మృతదేహాన్ని గుర్తించామన్నారు. ఒంటినిండా రక్తంతో, ముఖంపై గాయాలతో ఉన్నదని, ఇతని వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తుతెలియని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశామని, మృతి చెందిన వ్యక్తి పసుపు రంగు చొక్కా, బిస్కట్ కలర్ ప్యాంటుతో గెడ్డం కలిగి ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వ్యక్తి ఆచూకీ తెలిసినవారు, నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావుని సంప్రదించాలని తెలిపారు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**హత్యా? ప్రమాదమా?**

రోడ్డుపక్కన అనుమానస్పదంగా మృతదేహం పడిఉండటం పలు అనుమానాలకు తావిస్తుంది. జాతీయ రహదారి పక్కన జంక్షన్కు కూతవేటు దూరంలో తుప్పల్లో మృతదేహం కనిపించడంతో స్థానికంగా సంచలనం సృష్టించింది. మృతదేహం నిండా రక్తం ఉండటం, మొహం, శరీరంపై గాయాలు ఉండటంతో ఎవరైనా హత్య చేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదవశాత్తు జరిగి ఉంటే మృతదేహం రోడ్డుపై ఉండాలి కానీ రోడ్డు పక్క తుప్పల్లో ఉండటం, రోడ్డుపై ఎటువంటి రక్తపు మరకలు లేకపోవడంతో ఎక్కడైనా హత్య చేసి ఇక్కడ పడవేసారా అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

## సందేశ్ ఖలీలో మహిళలపై జరుగుతున్న అక్కృత్యాలపై స్పందించని

## మమతా బెనర్జీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త




పశ్చిమబెంగాల్‌లోని సందేశ్ ఖలీలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై స్పందించని మమతా బెనర్జీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద బీజేపీ విశాఖ పట్నం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాతరాజ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సందేశ్ ఖలీలో షాజహాన్ షేక్ అనే టిఎంసి ఎమ్మెల్యే మహిళలపై చేస్తున్న అకృత్యాలు, బలవంతంగా ప్రజల భూములను లాక్కోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నతున్న తరుణంలో బాధిత మహిళలు 55 రోజులుగా ధర్నా చేస్తున్నప్పటికీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక మహిళ అయి ఉండి ఆ ఎమ్మెల్యేపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని, బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ విషయంపై స్థానిక బీజేపీ ఎమ్మెల్యేలు ఆ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ వారిని సస్పెండ్ చేయించారు కానీ, షాజహాన్ షేక్‌పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ విషయం వెలుగులోకి వచ్చిన తరువాత ఈడి బృందం జనవరి 5న ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు, ఆ ఈడి బృందం వాహనాన్ని తగులబెట్టి ధ్వంసం చేసి, ఆ అధికారులను తరిమికొట్టారని అన్నారు. అప్పుడు ఆ రాష్ట్ర గవర్నర్ 72గంటల్లోగా షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో తప్పనిసరి పరిస్థితులలో అరెస్ట్ చేశారని అన్నారు. ఒక మహిళ అయి ఉండి ఇటువంటి దుర్మార్గులను ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాలు చేస్తున్న మమతా బెనర్జీ ప్రభుత్వం గద్దె దిగాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నారీశక్తి పేరుతో ధర్నా చేయడం జరిగిందని అన్నారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాతరాజ్ మాట్లాడుతూ మహిళలపై దురాగతాలకు పాల్పడుతున్న వారిని మహిళ సీఎం సమర్థిస్తున్న ఘటనపై దేశవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నామని అన్నారు. బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ మహిళలపై దాడులకు పల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాల్సిన మమతా బెనర్జీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ధర్నా చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వత్సవాయి రోహిణి, మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధలైన....అభాగ్యులైనా నా వాళ్ళే

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

అనాధలు అభాగ్యులకు తామెప్పుడూ అండదండగా ఉంటామని అంట ఒకే కుటుంబ ంగా సాగుతామని వారందరూ తమ వాళ్ళేనని మంత్రి తెలిపార. కోటపాడు గ్రామానికి చెందిన పండూరి నూకరత్నం ఈశ్వరమ్మ తల్లిదండ్రులను కోల్పోయారు ఎటువంటి జీవానధారం లేకుండా బ్రతుకు భారమై జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ఏ విధమైన అర్హత లేకపోవడంతో మరింత దీనివస్థకు చేరుకున్నారు. కాగా మంత్రి డిప్యూటీ సీఎం గడపగడపకు పర్యటనలో భాగంగా నూకరత్నం ఈశ్వరమ్మలు తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. వారి సమస్య పట్ల మంత్రి చెలించి వారిని ఆదుకోవడానికి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో భాగంగా మార్చి 2వ తారీఖున స్వయంగా వారి గ్రామానికి చేరుకుని నగదును అందజేశారు. ఇదే విధంగ్గాప్రతి నెల క్రమం తప్పకుండా ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరేంత వరకు తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి తెలిపారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట జెడ్పీటీసీ అనురాధ ఎంపిపీ రెడ్డి జగన్మోహన్ స్థానిక నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## అచ్చుతాపురం ఆంధ్రప్రదేశ్ పైప్‌లైన్ టెర్మినల్ ప్రారంభోత్సవం

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

అచ్చుతాపురం ఏపీ సెజ్‌లోని ఇండియన్ ఆయిల్ కంపెనీ నందు వర్చువల్గా ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతు లమీదుగా అచ్చుతాపురం ఆంధ్రప్రదేశ్ పైప్ లైన్ టెర్మినల్ ప్రారంభోత్స వం కార్యక్రమంలో యు వి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో సుమారు 26లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన జెసిబిని ఎలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి గాను ఎమ్మెల్యేకి అందజేశారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ ఐఓసిఎల్ కంపెనీలు సిఎస ఆర్ నిధులతో నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం చాలా మంచి పరిమాణం అని మా నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న కంపెనీలకు ఏ అవసరమం వచ్చినా ఎల్లవేళలా మీకు నా సహకారం వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఓసిఎల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తగరపువలస ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

అవంతి అంటే అభివృద్ధి ఇది చెప్పి చెప్పి మాకు కూడా అసూయ పుట్టిస్తుంది. ఇన్ని అభివృద్ధి పనులు చేస్తే ఎవరకు అసూయ ఉండదు మళ్లీ ఎప్పటినుంచో పెండింగ్ ఉన్న పెద్ద పెద్ద పనులు చిటికెలో చేసే ఏకైక నాయకుడు మన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దివిస్ వారుని ఒప్పించి జివిఎంసీ 1 వవార్డు బంగ్లామెట్ట దగ్గర ఆర్టీసీ కాంప్లెక్స్ 6ఎకరాలు విస్తీరణలో రెండు కోట్లు రూపాయలు ఖర్చుతో ఈ రోజు దివిస్ యాజమాన్యం సిబ్బంది, వరహాల రెడ్డి, సురేష్, ఆర్టీసీ అధికారులుతో ఆర్టీసీ కాంప్లెక్స్ కు అవంతి శ్రీనివాస్ శంకుస్థాపన చేసి శిలా ఫలకం ఆవిష్కరించారు. కొబ్బరి కాయ కొట్టి పూజ చేశారు. సింహాద్రి అప్పన్న, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దైవళ్ళ చాలా పనులు చేశానని ఇంకా అనేక అభివృద్ధి పనలు మిగిలినవి కూడా తప్పక చేస్తానని ఎమ్మెల్యే అవంతి తెలియజేశారు. రాబోయే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ ఎమ్మెల్యే నేనే అని చెప్పారు.... నాయకులు, కార్యకర్తలు, చప్పట్లతో ప్రాంగణం మారు మ్రోగింది ఆ తరువాయి దివిస్ ఆర్టీసీ అధికారులు మాట్లాడారు.న ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్, మార్కెటింగ్ చైర్మన్ మూడు మండలాల ఎంపిపిలు,ఎడ్పీటీసీలు, కార్పొరేటర్లు, నాయకులు, సర్పంచ్‌లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శనివారం ఉదయం విశాఖ వ్యవసాయ మార్కెట్ కమీటతీ చైర్మన్గా ఎన్నికైన బీఎస్ కృష్ణ, వైస్ చైర్మన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో భాగంగా గోపాలపట్నం రైతు బజార్ సమీపంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైఎస్‌ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి వైఎస్‌ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.ఈసందర్భంగా రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి,ఆనంద్‌కుమార్ బిఎస్ కృష్ణతో వైస్ చైర్మన్ డైరెక్టర్స్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా వీరు కమిటీ చైర్మన్‌ను వైస్ చైర్మన్ డైరెక్టర్స్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమానికి పక్షపాతం లేకుండా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని పక్షపాతం లేకుండా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఈసందర్భంగా వీరు ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ పరశీలకులు మల్ల విజయప్రసాద్, డిప్యూటీ మేజర్ జియాన్ శ్రీధర్ నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీగా అమర్ ?

7వ పేజీ తరువాయి..


ఉండడంతో అమర్‌ను బరిలోకి దించాలని జగన్ భావించినట్లు సమాచారం, అనకాపల్లిలో స్థానికులకే పెద్ద పీట వేయాలని పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అమర్ ఎంపిక దోహదపడింది, తెలుగుదేశం పార్టీ నుంచి బరిలోకి దిగుతున్న బైరాదిలీప్ చక్రవర్తి కానీ జనసేన నుంచి బరిలోకి దిగుతున్న కొణిదెల నాగబాబు ఇద్దరు స్థానికేతరులు కావడం విశేషం, స్థానిక అంశం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపితే మాత్రం అమర్ గెలుపు సునాయాసమని వైసీపీ అధిష్ఠానం భావిస్తోంది. అయితే ఎలమంచిలి, చోడవరం, పెందుర్తి నియోజకవర్గాలలో మాత్రం అమర్‌కు పార్టీ శ్రేణుల సహకారం అంతగా ఉండదని తెలుస్తున్న నేపథ్యంలో అమర్ ఏ విధంగా నెగ్గుకొస్తారో తెలియాల్సి ఉంది.

## రికార్డు సమయంలో కోడూరు ఎంఎస్ఎం ఈ పార్కు నిర్మాణం

### 40.57కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పన-మంత్రి అమర్నాధ్ చరవతో

### అందుబాటులోకి వచ్చిన లేఅవుట్-లేఔట్ ప్రారంభించిన మంత్రి అమర్నాధ్, ఎంపీ సత్యవతి

అనకాపల్లి, మార్చి 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పం రాష్ట్ర పరిశ్రమల వాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చొరవతో ఒక పారిశ్రామిక వాడ శరవేగంగా రూపు దిద్దుకుంది అనకాపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయా లన్న సంకల్పంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లికి సమీపంలో కోడూరు వద్ద 59.47ఎకరాల స్థలంలో ఎంఎస ఎం ఈ పార్క్ ఏర్పాటు చేయాలని మంత్రి నిర్ణయించారు. వెంటనే ఏపీఐఐసీ అధికారులను రంగంలోకి దించి తర్వితగతిన పార్కు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2022 అక్టోబర్ 30వ తేదీన దీనికి భూమి పూజ చేశారు. 2023 మార్చిలో ఈ లేఔట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సరిగ్గా సంవత్సరం కాలంతోనే ప్లాట్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా 40.57కోట్ల రూపాయలతోపూర్తి స్థాయి లో మౌలిక సదుపాయాలు కల్పించారు. ఇప్పుడు ఈ లేఔట్‌లో ఎంఎస్ఎం ఈ పార్క్ చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి రాబోతుంది దీనివలన చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు కు ప్రభుత్వం చేయూతను అందించినట్లు అవుతోంది. అంతేకాకుండా అనకాపల్లి నియోజకవర్గం ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. గత ప్రభుత్వాలు ఏవి ఇటువంటి ఆలోచనలు చేయలేదు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ఒకటోకటిగా అందుబాటులో కి రాబోతున్నాయి. కాగా ఈ ఎం ఎస్ ఎం ఈ పార్కును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అనకాపల్లి, ఎంపీ బీశెట్టి సత్యవతి, శనివారం ప్రారంబించారు. రికార్డు సమయంలో ఎంఎస ఎం ఈ పార్కు అందుబాటులోకి రావడం పట్ల చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Garigi Praveena W/O Mekala Ashok R/O 22-116-20/A, Dayal Nagar, Pedagantyada, Vizag changing my name from Garigi Praveena to Mekala Praveena W/O Mekala Ashok henceforth being called as Mekala Praveena for all purposes.
(Ro.No. 52404)

★ I, Sooru Srinivasa Rao S/O Suru Tavitiraju R/O 2-18, Main Road, Cheepurupalli, Vizianagaram, changing my name from Sooru Srinivasa Rao to Suru Srinivasa Rao S/O Suru Tavitiraju henceforth being called as Suru Srinivasa Rao for all purposes.
(Ro.No. 52296)

BUSINESS

★ Home Made Soft Chapati, Samosa ,Etc Are Available On Order Basis, Contact No : 9985655980 /9700817227.
(Ro.No.52224)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల కేవలం రెండు తరగతి గదులు ,120మంది తో ఆరంభమైంది. ఈ ఏడాది స్వర్ణోత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నాది అయిదు దశాబ్దాల విద్యా చరిత్రను వాటింది. 10ఎకరాల సువిశాల మైన ప్రాంగణం అత్యాధునిక మౌలిక సదుపాయాలూ మరియు ప్రయోగశాలలు 450మంది సిబ్బంది, 4500మందికి పైగా విద్యార్థులు స్వాగతం పలికారు శనివారం జరిగిన స్వర్ణోత్సవాల సదస్సులో కళాశాల సాధించిన విజయాలను,భవిష్యత్తు కార్యాచరణ గురించి సిబ్బంది ,సంస్థ అయిదు దశాబ్దాల కాలంగా విద్యార్థులకు అందించిన ఉత్తమ విద్యా భోధనా గురించి కళాశాల కరస్పాండెంట్ కార్యదర్శి డాక్టర్ జి మధు కుమార్, పత్రికా విలేఖరుల తో పంచుకున్నారు. ప్రస్తుత ఉపాధి అవకాశాల దృష్ట్యా ఆధునిక నైపుణ్య తలతో పారిశ్రామిక నైపుణ్యతల శిక్షణ ను అందించే ప్రయత్నంలో భాగంగా కళాశాల కొన్ని కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు డా, మధుకుమార్ తెలిపారు. ఈ పరిణామంలో భాగంగానే జిటీయివి టీవీ ఎస్ ట్రైనింగ్ సర్వీసెస్ ఎలక్ట్రికల్ వాహనాలు కొరకు కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఇందులో ఇతర ఇంజనీరింగ్ విద్యార్థులు సైతం పాల్గొనే అవకాశం కల్పించినట్లు చెప్పారు. విద్యతో పాటు కళాశాల నందు వివిధ క్రీడలను ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలను ప్రోత్సాహించడం ద్వారా విద్యార్థులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తున్నట్లు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు రంజీ ట్రోఫీ జాతీయ క్రీడలలో పాల్గొన్నారని, ఏపీ లో అతి పెద్ద ఎన్‌సిసి బృందాన్ని కళాశాల కలిగి ఉన్నట్లు, ఈసందర్భంగా డాక్టర్ మధు కుమార్ గర్వంగా పేర్కొన్నారు. ప్రస్తుతం బుల్లయ్య కళాశాల ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధంగా ఎన్ఏఏసి వారి ఏ గ్రేడ్ అక్రెడిషన్ కలిగి స్వయం ప్రతిపత్తి హోదాలో ఉన్నదని అన్నారు. నేటి పరిశ్రమలకు అవసరమైన విద్యా భోధన చేపట్టి వారికి కావలసిన నైపుణ్య శిక్షణను విద్యార్థులకు అందించటంలో కళాశాల నిమగ్నమైనట్లు తెలిపారు. స్వర్ణోత్సవాలు మార్చి 3,ఆది వారం నిర్వహించు గ్రాండ్ ఫినాలేతో ముగుస్తాయి అన్నారు. ఈ గ్రాండ్ ఫినాలే నందు కళాశాల వ్యవ స్థాపక అధ్యక్షులు కె జయభారత్‌రెడ్డి,ముఖ్య అతిధిగా డా.బివిఆర్ మోహన్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఏయూ ,జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు,ఏపీ హైకోర్టు రిటైర్డ్ జడ్జి పాల్గొంటున్నారు.ఈ సదస్సుకు కళాశాల అధ్యక్షులు ప్రొఫెసర్ కె సి రెడ్డి అధ్యక్షత వహిస్తారని కళాశాల కార్యదర్శి డా.మధు కుమార్ తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి లక్ష్యం

## సహాయ నిధి ద్వారా 5లక్షల చెక్ అందజేసిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



ఆర్థికంగా చితి కిపోయినకుటుంబాలకు డబ్బుతో ముడిపడిన సమస్య ఏదైనా పెద్దదే. .!ఇలాంటి పరిస్థి తుల్లో ఉన్నవారికి ఆఖరి ఆశాదీ పం ఏదైనా ఉందంటే అది ముఖ్యమంత్రి సహా య నిధినని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని ఎ.కోత్తపల్లిగ్రామానికి చెందిన కర్రీ అప్పల నాయుడు సుమారు 10సంవత్సరాలు క్రితం ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోయాడు ఎన్ని ప్రయత్నాలు చేసిన ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు మంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపకు కార్యక్రమంలో బాధితుని చూసి తానే సమస్యను తెలుసుకుని వెంటనే స్పందించి అతని వైద్యం పట్ల మంత్రి మానవత్వంతో చలించారు సదరు వికలాంగుడు విజ్ఞప్తి మేరకు మంత్రి అతనికి 5లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ చెక్ ను స్వయంగా మంత్రి లబ్ధిదారుని గ్రామా నికి వెళ్లి అందజేశారు.ఆయన వెంట గ్రామ సర్పంచ్ చింతల సత్యవెంకటరమణ ,గ్రామస్తులు ఉన్నారు.

# 4న జరగనున్న బిసి ఆత్మీయ సభ జయప్రదం చేయండి

జగదాంబ, మార్చి2, ప్రభాతవార్త



నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంధాల యంలో ఈనెల 4వ తేదీ ఉదయం పది గంటలకు జరిగే బిసి ఆత్మీయ సభకు రాజకీయ అతీతంగా హాజరై జయప్రదం చేయాలని బహుజన వాది, బిఎస్పీ రాష్ట్రకార్యదర్శి, విశాఖ సౌత బిఎస్పీ అభ్యర్థి కదిరిరాము బిసిలకు, బహుజనవాదులకు, అంబేద్కరిస్టులకు, సామా జికవాదులకు పిలుపునిచ్చారు. విశ్రాంత ఐపి ఎస్ అధికారి,డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జె.పూర్ణచంద్రరావు ముఖ్యఅతిధిగాను, బహుజనసమాజ్‌పార్టీ ఏపి రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి విశిష్ట అతిథిగా హాజరౌతారని కదిరిరాము తెలిపారు. 'బిసిల సమస్య..ఈ దేశపు సమస్య' అని మాన్యశ్రీ కాన్షీరాం అన్నట్లు 56శాతం ఉన్న బిసిలు సంఘటితమైతే తప్పా, సుసమగ్రాత్మకత భారతదేశపు తలరాత మారదని కదిరిరాము అన్నారు. 83శాతం ఉన్న మహజనులు ఏకంకావాలని, అప్పుడే పూలే, అంబేద్కర్ ఆశయాల రాజ్యాసిద్ది లభిస్తుందని అభిప్రాయపడ్డారు. బిసి ఆత్మీయ సభ కార్యక్రమానికి అందరూ హాజరై తమ బహుజన స్ఫూర్తిని చాటాలని కదిరిరాము కోరారు.

# శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



ఆశీలమెట్ట నందు వెంచేసిన శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో 28రోజులకు గాను శనివారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వ హించారు. రూ. 21,78,208/-, బంగా రం 4గ్రాముల 375మిల్లీ గ్రాములు గాను, వెండి-168గ్రాముల 300మి ల్లిగ్రాములుగాను, యు ఎస్ ఏ డాలర్స్ 16,మలేసియా రింగ్గిట్-26, ఇంగ్లాండ్ పౌండ్ 10, ఆస్ట్రేలియా 5పౌండ్లు, కువై ట్-1, దీనార్, మొత్తం న్గిన్ డాంగ్-1లక్ష మరియు ఎస్‌బిఐ చెక్ 111/-వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ హుండీ లెక్కింపునకు శివజ్యోతి శ్రీ వెంకటశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా టి రాజగోపాల్ రెడ్డి వచ్చారు.దేవాలయం సిబ్బంది జి గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్,ఈ అప్పలరాజు భక్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖలో బౌద్ధ విజ్ఞాన కేంద్రం నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది:

## మాజీ విసి,ఆచార్య కె.ఎస్ చలం

జగదాంబ, మార్చి2, ప్రభాతవార్త



బుద్దుని భోధనలు, బుద్దుడి జీవితంతో పెనవేసుకున్న విశాపట్నంలో బౌద్ధ విజ్ఞాన కేంద్రంను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ విసి పూర్వ సభ్యులు ఆచార్య కెఎస్ చలం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, పంచశీల ఫౌండేషన్ ట్రస్ట్, విశాఖపట్నం సంయుక్తంగా ప్రొఫెసర్ కెఎస్ చలం రచించిన 'బౌద్ధ విజ్ఞానం-లౌకిక జీవనం' పుస్తకావిష్కరణ సభ శనివారం పౌరగ్రంధాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆచార్యకెఎస్.చలం మాట్లాడుతూ బౌద్ధం పై పరిశోధనల కోసం బుద్ద విజ్ఞాన కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనేక పుస్తకాలు, పరిశోధన గ్రంధాలు పరిశీలించి ఈ పుస్తకాన్ని వెలుగురలోకి తెచ్చామన్నారు. బైద్ధం జీవన విధానంగా ఒకసామాజిక ఉద్యమంగా రూపొందాలని, దేశంలో సాంస్కృతిక చైతన్యం రావాలని ఆశించే వాళ్ళలో నేను కూడా ఒకరినన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన బిఖ్ఖు రాజధమ్మా (మయన్మార్) మాట్లాడూ నాది అనే స్వార్థాన్ని వీడాలన్నారు. ఈ ప్రపంచ వ్యాప ంగా బౌద్ధం విస్తరించిందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన ప్రొఫెసర్ వి.వెంకటరావురచయితలు, మేధావుల ఆలోచనలు ఈ సమాజంపై పనిచేస్తాయనా న్నరు.సమాజంలో పిచ్చి తగ్గులు ఉన్న తరుణంలో ఆధిపత్యంకోసం బౌద్ధ సిద్దాంతం వెలుగులోకి వచ్చిందని అభిప్రాయపడ్డారు. మాజీ విసి ముత్యాలనాయుడు మాట్లాడుతూ అనేక లోతైన పరిశోధనలు చేసి ఈ గ్రంథాన్ని మలిచారన్నారు. ఈ పుస్తకం చూస్తే అంబేడ్కర్‌ని తలపించారన్నారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా కూర్మాన శ్రీదేవి విశ్లేషించారు.ప్రముఖ రచయిత ఆచార్య చందుసుబ్బారావు,కా.వై.విజయకుమార్ మార్క్సిస్ట్ అధ్యన కేంద్రం కన్వీనర్ జెవి.సత్యనారాయణమూర్తి, డా.మాటూరి శ్రీనివాస్‌బుద్ధభూమి ఎడిటోరియల్‌సభ్యులు, అరసం ప్రధానకార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ఎస్.హనుమంతరావు, పి.శ్యామ్‌సుందర్ డా.పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఈ లో 9కోట్లు మంది పెట్టుబడుదారులు

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ 9కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారులు (ప్రత్యేకమైన ఏపే ఎన్‌లు) ను అధిగమించిందని ఎన్ఎస్ఇ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ చెప్పారు. శనివారం నాటి మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ మొత్తం ఖాతాల సంఖ్య 16.9కోట్లు ను దాటిందన్నారు. ఎన్ఎస్ఈ లో ప్రత్యేయ్య పెట్టుబడుదారుల రిజిస్ట్రేషన్ల గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన దోఅణిని చూశాయన్నారు. 6నుంచి 7కోట్ల (60నుంచి 70మిలియన్లు) ప్రత్యేక పెట్టుబడిదారులు పెరగడానికి తొమ్మిది నెలల సమయం పట్టగా ఎనిమిది నెలల్లో కోటి పెట్టుబడిదారులు వచ్చారన్నారు. 8నుంచి 9 కోట్ల కు కేవలం ఐదు నెలలు మాత్రమేకున్నారన్నారు.కొత్త ప్రత్యక రిజిస్ట్రేషన్‌లు అక్టోబర్ 2023లో దాదాపు 47,000నుంచి ఈ సంవత్సరం జనవరిలో 78వేల మధ్య నమోదుయ్యాయన్నారు.ఇన్వెస్టర్ బేస్ గత ఐదేళ్లలో 3రేట్లు కంటే ఎక్కువ పెరిగిందని డిజిటలైజేషన్ లో వేగవంతమైన వృద్ధి పెరుగుతున్న పెట్టుబడిదారుల అవగాహన ఆర్థిక చేరిక బలమైన మార్కెట్ పనితీరు కారణంగా ఇది సులభతరం చేయబడిందన్నారు. ఎఫ్ వై 24ప్రారంభం నుంచి ఫిబ్రవరి 29, వరకు నిఫ్టీ 50 27శాతం రాబడిని అందించగా అదే కాలంలో 38శాతం రాబడనిఇ నిఫ్టే 500అందించిందన్నారు. అక్టోబర్ 2023నుంచి మార్కెట్లోకి ప్రవేశించిన కొత్త పెట్టుబడిదారులలో దాదాపు 42శాతం మంది ఉత్తర భారతదేశం నుంచి వచ్చారని ఆ తర్వాత పశ్చిమ భారతదేశం 28శాతం, దోఇణ భారతదేశం17శాతం తూర్పు భారతదేశం 13శాతం ఉన్నాయన్నారు.

# నేడు జిల్లాలో పల్స్‌పోలియో కార్యక్రమం

## 05ఏళ్ళ పిల్లలంతా ఖశ్చితంగా పోలియోచుక్కలు వేసుకోవాలి డిఎంహెచ్‌ఓ డా.పి.జగదీశ్వరరావు

జగదాంబ, మార్చి2, ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా నేడు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు పేర్కొన్నారు. మార్చి 3న జిల్లాలోని అన్ని గ్రామీన, పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలోలను, అన్ని వార్డులు, విలేజి సచివాలయాల్లోను పోలియోచుక్కలు వేయడం జరుగుతాదన్నారు. వీటితోపాటు అన్ని బస్సు, రైల్వేస్టేషన్లలో ప్రత్యేక బృందాలతో పల్స్‌పోలియో చుక్కలను వేయడం జరుగుతుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ళ లోపు వయసు గల పిల్లలంతా పల్స్‌పోలియో చుక్కలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేస్తున్న పోలియోచుక్కలు అదనపు మోతాదు మాత్రమేనని, ఒకవేళ ఇప్పటికే గతంలో పోలియోచుక్కలు తీసుకున్నటికి మరలా ఈ పల్స్ పోలియోరోజున కూడా ఖశ్చితంగా పోలియోచుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు.ఈనెల 3న పోలియోబూత్‌లలో వాక్సిన్ వేసుకోనిచిన్నారులను గుర్తించి వారికి 4,5 తేదీల్లో జిల్లా అంతటా, 6న జివిఎంసి పరిధిలో పోలియోచుక్కలు వేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకు 2,65, 820 డోసుల పోలియో టీకాలు అందుబాటులో ఉంచినట్టు ఆయన స్పష్టంచేసారు. జిల్లాలో 1,002 పోలింగ్ కేంద్రాలు, 74 మొబైల్‌బృందాలు పనిచేస్తున్నట్టు తెలిపారు. 0-5 వయస్సులోపల గల 2,08,163 మంది చిన్నారులకు పలియోచుక్కలను వేసేందుకు అన్ని సిద్ధం చేయడం జరిగిందన్నారు.దీనికోసం 4,220 మంది వేక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బంది పనిచేస్తున్నట్టు చెప్పారు.

# షబీనాకు రవీంద్రనాధ్ రత్న పురస్కారం

## స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ డైరెక్టర్ మళ్ళ రామునాయుడు

విశాఖసిటీ, మార్చి 2 ప్రభాతవార్త



తమ పాఠశాలలో అభ్యసిస్తూన్నా షబీనాకు రవీంద్రనాధ్‌కు రత్న పురస్కారం ను బెంగుళూరుకు చెందిన వైల్ పౌండేషన్ సంస్థ అందిస్తూన్నాదని వండర్ కిడ్స్ డైరెక్టర్ మళ్ళ రామునాయుడు, ప్రిన్సిపాల్ వాణిశ్రీ, ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ షబీనా తండ్రి మహమ్మద్ హతషర్ ఆర్‌టీసీ కండక్టర్‌గా , తల్లి ఆయేషా ఖమర్ హౌస్ వైఫ్‌గా ఉంటూ కుమార్తెను ఎప్పటికప్పుడు మల్టీ టాలెంట్ యంగ్ స్టార్ గా తీర్చి దిద్దడంలో పాఠశాలతో సహకరిస్తూ న్నారని తెలిపారు. షబీన తమ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాదని అనేకమైన ప్రత్యక్ష ఆన్లైన్ కాంపిషన్‌లో పాల్గొని సుమారు 420 అవార్డులు కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు 257 ప్రధమ బహుమతులు , 152 ద్వితీయ బహుమతులు, 11 తృతియ బహుమతులు వచ్చాయని తెలియజేశారు.

# విద్యార్థులను ప్రాథమిక విద్యార్థిదశ నుంచే చైతన్యవంతులుగా చేయడమే లక్ష్యం

జగదాంబ, మార్చి2, ప్రభాతవార్త




ప్రాథమిక విద్యార్థి దశ నుంచి విద్యార్థులను చైతన్యవంతులుగా తయారుచేసేందుకు కృషి చేస్తున్నామని ఆర్టీఎన్ ఆశాజాస్తి, ఆర్టీఎన్ కరుణ పేర్కొన్నారు. శనివారం పలుఎంపిపి పాఠశాల లోని విద్యార్థులకు గుడ్‌ట్-బ్యాడ్ టచ్..జీవితం లో విద్య ఎంతోకీలకం.. పౌష్టికాహారం, ఆరోగ్యం అంశాలపైరోటరాక్ట్ క్లబ్ వైజాగ్‌కపుల్స్, సన్ ఇంటర్నేషనల్ నిర్వహణ లోరోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ యూత్‌సర్వీస్ బృందం పలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి రోజంతా వారితో గడిపారు. ఈ సందర్భంగా ఆర్టీఎన్ ఆశాజాస్తి, ఆర్టీఎన్ కరుణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అన్ని విధాలుగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. వారికి అర్థమయ్యేరీతిలో సమాజంలో ఎలా మెలగాలి.ఎలా ఉండాలి..ఆత్మరక్షణ, తదితర అంశాలపైనిశితంగావివరించడం జరిగిందన్నారు. ఆర్టీఎన్ శివకుమార్,ఆర్టీఎన్ పల్వవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వ పాఠశాలలల్లోని అవగాహన కల్పించడం వారంతా చైతన్యవంతులుకావడానికా దోహద పడుతుందన్నారు.తదుపరి విద్యార్థులకు ఆట వస్తువులు, పౌష్టికాహార ప్యాకెట్స్‌ను అందచేసా మన్నా రు.ఈకార్యక్రమంలోయూత్ సర్వీసెస్ డైరెక్టర్ ఆశాజాస్తి,రోటరీ వైజాగ్ కపుల్స్ సెక్రటరీ ఆర్‌విఎస్ రాజు ,రోటరాక్ట్ చైర్‌పర్సన్ నిత్యజాస్తి, రోటేరియన్ మాధవి,రోటేరియన్ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పదిరూపాయల భోజనాలు

జగదాంబ, మార్చి 2, ప్రభాతవార్త



ఘోషా ఆసుపత్రిలో, వాల్తేర్ రౌండ్ టేబుల్ సంస్థ వారు దూరప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్ల సహాయకులకు 10 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన, శుభ్రమైన భోజనా లను నిర్విరామంగా ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో వివేకానంద సంస్త ఆధ్వర్యంలో అందిస్తున్నారు. రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు కొన్ని నెలలుగా ఘోషా ఆసుపత్రిలో దూరప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్లు సహాయకుల ఇబ్బందులను గమనిం,ఇ వారికినారాయణ సేవను అందించాలని ఉద్దేశ్యంతో ఈపదిరూపాయల భోజనాలను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రౌండ్‌టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్‌అహ్మద్, వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు,సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఎం.పి.గొల్ల బాబారావుకు కలిసిన వైసీపీ శ్రేణులు

ఆరిలోవ, మార్చి 2, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన గొల్లబాబురావును శనివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యాక్షులు ద్రోణంరాజు శ్రీవత్సవ, మాజీ ఉడా చైర్మన్ పి.యస్.యన్. రాజు, వర్మ, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేసి మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే సీఎం చేస్తామని తెలిపారు.


**ఇండియన్ బ్యాంక్**

సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్థు, ప్లాట్ నెం.ఎమ్ఐజి-23, సీతమ్మధార, ఎన్ఇ లే అవుట్, విశాఖపట్నం - 530013.
ఫోన్. 0891-2723300

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.20-03-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.20-02-2024 నాటికి రూ.1,37,22,787/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రము) మరియు తేది.21.02.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఇతర ఖర్చులు అదనం. ఋణగ్రహీత ఆఫీసు చిరునామా : మెస్సర్స్ శ్రీ సాయి సూర్య ట్రాన్స్‌పోర్ట్, ప్రొప్రయిటర్: పి. హరికృష్ణ. డి.నెం.32-5-12/2, ఎన్‌హెచ్-5, నాతయ్యపాలెం బస్ స్టాప్, వెనుకవైపు, గాజువాక, విశాఖపట్నం - 530012. ఋణగ్రహీత నివాస చిరునామా : శ్రీ పూలపర్తి హరికృష్ణ, తండ్రి : పూలపర్తి నరసింహారావు, ఫ్లాట్ నెం.101, జికె సదన్, 21-207/5, కాకాని నగర్, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: శ్రీ పూలపర్తి హరికృష్ణ, తండ్రి : పూలపర్తి నరసింహారావు, ఇంటి నెం.5-11/2, కనుకుయివాడ, బేతపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్. హామీదారు నివాస చిరునామా : శ్రీమతి పి.లావణ్య, భర్త : పూలపర్తి హరికృష్ణ.ఫ్లాట్ నెం.101, జికె సదన్, 21-207/5, కాకాని నగర్, విశాఖపట్నం - 530041.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన అస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| అస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | అస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| అస్తి-1: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం టౌన్ & మండలం, గునుపూడి గ్రామం పరిధిలో, ఎస్.నెం.570/2లోని 236.5 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు అస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, దక్షిణం: అకుల విజయలక్ష్మి గారు అమ్మిన స్థలం, పడమర : అకుల విజయలక్ష్మి గారి భూమి, ఉత్తరం : దాసరి వెంకట సత్యనారాయణ గారి నుండి అప్లికెంట్ కొనుగోలు చేసిన ప్లాట్ నెం.24లోని స్థలం. అస్తి ఐడి నెం.: IDIBBE - 01 | రూ. 28,38,000/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,84,000/- (అక్షరాల రెండు లక్షల ఎనభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | 20-03-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| అస్తి -2 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం టౌన్ & మండలం, గునుపూడి గ్రామం పరిధిలో, ఎస్.నెం.570/2లోని 241.77 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు అస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.24-ఎ లోని అప్లికెంట్ యొక్క స్థలం, పడమర : అకుల విజయలక్ష్మి గారి భూమి, ఉత్తరం : నాచు రత్న సందీప్ మరియు వెంకటరత్న దిలీప్ గారికి అమ్మిన స్థలం. అస్తి ఐడి నెం.: IDIBBE - 02 | రూ. 29,02,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,90,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే) | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.19.03.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. అస్తి వివరాలు మరియు అస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని అస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న అస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 29-02-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్


# ఉత్తరాంధ్రలో ఉనికికోసం మే వెలమసంఘాల ప్రయత్నం

జగదాంబ, మార్చి 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో ఉనికికోసం (కొప్పుల) వెలమ సంఘాలు ప్రయత్నం సెంట్రల్ ఆర్గనైజేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని వెలమ సంఘాలను కలుపుకొని(కొప్పుల) వెలమలకు రాజకీయ ప్రాధాన్తయ కల్పించడం కోసం రాబోయే ఎన్నికల్లో వెలమలు అధికంగా ఉన్నస్థానాల్లో పోటీచేసే విధంగా అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను కలిసి ఎమ్మెల్యే , ఎంపి టిక్కెట్లుకేటాయించాలని విజ్ఞప్తిచేయడం జరిగింది.నిన్న, ఈరోజు రెండు రోజులు రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయపార్టీల అధ్యక్షులును కలిసి రాబోయే ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన వెలమలకు ప్రాధాన్యత కల్గించాలని విజ్ఞప్తి చేసారు. ఉత్తరాంధ్రలోని కనీసం 4 పార్లమెంట్‌సీట్లకు 18 అసెంబ్లీ స్థానాలను వెలమలకు కేటాయించాలని,రిజర్వేషన్ కారణంగా మేము ఒకప్పుడు ప్రాతినాధ్యంవహించిన స్థానాలను కోల్పోయిన కారణంగా ఆ ప్రాంతంవారికి ఎమ్మెల్సీ లోగాని, రాజ్యసభకు, నామినేటెడ్ పదవులను కేటాయించి,ఆ ప్రాంతంలో మా ఉనికిని కాపాడాలని, రాష్ట్రంలోని అన్ని ప్రధానపార్టీలకను కోరడం జరిగిందని సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చుక్క చినబాబు తెలియచేసారు. ప్రధాన రాజకీయపార్టీలు ఉత్తరాంధ్రలోని రిజర్వుడు స్థానాల్లో అభ్యర్థులను నిర్ణయించేటప్పుడు ఆ నియోజకవర్గాల్లో అధిక జనాభా కలిగిన కొప్పుల వలమసంఘంలోని నాయకులను కనీసం సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకొంటున్న కారణంగా దీనికి నిరసనగా ఉత్తరాంధ్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం తరుపునుండి ఉత్తరాంధ్రలోని అన్ని రిజర్వుడు స్థానాలకు అభ్యర్థులను (మాకు అనుకూలమైన వారిని) పోటీలో పెట్టాలని నిర్ణయించుకున్నామని,రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొమ్మినేని తిరుపతినాయుడు తెలిపారు. మా ఉనికిని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని నిర్ణయించడం జరిగిందని ఉత్తరాంధ్ర కొప్పుల వెలమ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరిశర్ల కృష్ణమూర్తినాయుడు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో దొగ్గదేవుడు, చిన్నంనాయుడు, వెంకటేశ్వరరావు,రామారావు,రాష్ట్రంలో ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# వివేకనందరెడ్డి హత్యకేసులో జగన్‌పై విచారణ జరపాలి.

## ఐప్యాక్ కు కూడా ఈ వ్యవహారం తెలుసా సజ్జల అడ్డుగోలుగా విరుచుకుపడటం కాదు సమాధానం చెప్పాలిపల్లా శ్రీనివాసరావు

విశాఖసిటీ, మార్చి 2 ప్రభాతవార్త



వివేకనందరెడ్డి హత్యకేసులో ముఖ్యమంత్రి జగన్‌పై విచారణ జరిపించాలని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వివేకానందరెడ్డి కుమార్తె సునీత కూడా జగన్‌రెడ్డి పై విచారణకు కోరారని ఈ హత్య కేవలం రాజకీయ లబ్ధికోసమే జరిగిందని ఆయన తెలిపారు. 2019 మార్చి 14 అర్ధరాత్రి జరిగిన ఘోరం కోడికత్తి డ్రామాలు పై జగన్‌కు సునితమ్మ అడిగిన ప్రశ్నిలపై ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. ఆరోజే గొడ్డలి పోటని చెప్పగతిగారని ఏవిధంగా చెప్పాగలిగారని ఆయన ప్రశ్నించారు. మరుసటిరోజే వారికి సందబందించిన పేపర్‌లో తమ అధినేత చంద్రబాబు చేతిలో ఒక కత్తి పెట్టి నారాసుర రక్త చరిత్ర అని వ్రాసారని , ఆరోజు సీబిఐ విచారణ జరిపాలని డిమాండ్ చేసి ఇప్పుడు సీబీఐ నుండి ఎందుకు విరమించుకున్నారని ఆయన ప్రశ్నించారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేస్తే దారుణాలు జరుగుతాయని చెప్పి ఇప్పటి వరకు తప్పించారని అన్నారు. ఇప్పటికీ పురోగతి సాధించకవడం ఏమిటని ఎంపీ, ఎమ్మెల్యే , మంత్రిగా పనిచేశారని ఆయన తెలిపారు. ఈ హత్యకేసు, కోడికత్తి కేసులో కూడా ఐ ప్యాక్ కూడా విచారణ జరపాలని ఆయన తెలిపారు. ప్రతిపక్షలపై ఈ బురదజల్లి ఓట్లు దండుకున్నారని ఆయన దుయ్యబట్టారు. విలువలు, విశ్వసనీయత అని చెప్పుకుంటున్నా జగన్ ఎక్కడ విలువలు ఉన్నాయని అన్నారు. సోంత చిన్నన్నా కుమార్తె కి న్యాయం చేయ్యాలని వ్యక్తి ఏమి న్యాయం చేస్తారని అసలు హంతకులకు పేదలకు మధ్య పోరాటం అని ఆయన తెలిపారు. సునితమ్మకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అవినాష్‌రెడ్డికి భారతీరెడ్డి వేకువజామున 3 గంటలకే తెలిసిపోయినట్లు సీబీఐ తెలిపిందని, 6 గంటలకు అందరూ సమావేశం పెట్టుకున్నారని ,గుండెపోటుతో మరణించారని ఏవిధంగా చెప్పారని వీటి అన్నింటిపై కూడా విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అసలు మూడు గంటల నుండి ఏమిజరిగిందో, సాక్షి పేపర్‌లో ఎందుకు వ్రాతలు వ్రాసారో, కోడికత్తి డ్రామా ,ఐప్యాక్ వ్యావహారం పై సజ్జల కూమా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు..


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం.10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి) ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహరాణిపేట, విశాఖపట్నం-530002, హామీదారులు: 1. కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. 2. శ్రీ కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: కె. మాణిక్యాలరావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై. (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 18-03-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 19-03-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ప్లాట్ నెం.6 తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.2627/2008 ప్రకారం). హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.5, ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.71 లక్షలు | రూ. 1.08 లక్షలు |
| ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ప్లాట్ నెం.5తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. (సేల్ డీడ్ నెం.2626/2008 ప్రకారం). హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.6, పడమర: పరవాడ-సునపర్తి రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.4, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 14.36 లక్షలు | రూ. 1.44 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.19-03-2024 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 01-03-2024
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## క్రీడల ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు

**శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత -నాగోతి సత్యనారాయణ, టిడిపి 5వ వార్డు అధ్యక్షులు కార్తీక్ -విద్యతో పాటు సామాజిక బాధ్యత కలిగిన నేటి యువత దేశానికి వెన్నెముక : కోర్రాయి సురేష్ -ఘనంగా ముగిసిన ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీలు -విజేతగా నిలిచిన ఎస్.ఎన్.డి. చంద్రంపాలెం జట్టు**



పీఎం పాలెం, మార్చి 2, ప్రభాతవార్త

యువత ప్రతిఒక్కరు సామాజిక స్ఫూర్తితో.. క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామమని వక్తలు అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి, బోట్టవానిపాలెం శివార్లలో గత 15రోజులుగా నిర్వహిస్తున్న ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. స్థానిక మధురవాడ పరిధిలో 24జట్లు పోటీ పడగా ఎస్.ఎన్.డి. చంద్రంపాలెం విజేతగా నిలిచింది. ద్వితీయ తృతీయ స్థానాలలో బొట్టవానిపాలెం, వాంబే కింగ్స్ క్రికెట్ జట్లు ట్రోఫీలను అందుకున్నాయి. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గణేష్ (పోలార్డ్) ఎస్.ఎన్.డి.టీం, బెస్ట్ బ్యాట్స్ మాన్ అశోక్ వాంబే కింగ్స్.. ట్రోఫీలు అందుకున్నట్లు నిర్వాహకులు ఎం.సి.బి. సీజన్-5 క్రికెట్ పోటీల నిర్వాహకులు పోతిన ఆనంద్(ఎం.సి.బి.) పిళ్ళ ఆనంద్, నాగోతి శ్రీను, మీడియాకు తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి 5వ వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, కోర్రాయి సురేష్, కనకదుర్గ సప్లయర్స్ అండ్ ఈవెంట్స్ కార్తీక్, జగ్గుపిల్ల నరేష్, శ్రీకాంత్ రెడ్డి, పిళ్ళ రమణ (లారీ ఓనర్), పిళ్ళశ్రీను,జగ్గుపల్లి నాని, సునీల్ కుమార్ పోలిమాటి తదితరులు హాజరై వారు మాట్లాడుతూ క్రీడల వలన శారీరిక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత కలుగుతుందని అన్నారు. సమాజంలో మంచి పేరు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, పసి వయస్సు నుండి క్రీడల మీద దృష్టి పెడితే బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసినట్లేనని, ఈతరం యువత క్రీడల పట్లమక్కువ చూపడం ఎంతో విశేషమన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తితో మెలగాలని అన్నారు ఆరోగ్యవంతమైన ఆటలతో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం శుభ పరిణామమని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీ

పీఎం పాలెం, మార్చి 2, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు డా.బి.సుజాత జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి సత్యం జంక్షన్ మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా.ఎస్.జీవనరాణి, జిల్లా ప్రోగ్రాం అధికారులు, బి.నాగేశ్వరరావు, డెమో, కె.ధర్మేంద, హెచ్ఈఈఓ కార్యాలయ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఐదు లక్షల వ్యాయంతో పెద్ద గంగవరం గ్రామంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం

**కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ నడిగట్ల రాజు**

గూడెంకొత్తవీధి, మార్చి 2, ప్రభాతవార్త



మండలంలో దారకొండ పంచాయితీ పెద్ద గంగవరం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో 5లక్షల అంచన వ్యాయంతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు తెలిపారు. శనివారం ఆయన కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో రహదారి సౌకర్యం లేక దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బంది పడేవారని గ్రావెల్ రోడ్డు మంజూరు కావడంతో రాకపోకల సమస్యలు తిరనున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. రహదారి మంజూరుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.వార్డు సభ్యులు పాంగి పుల్లయ్య, వీఆర్పీ బాకూరు లింగరాజు, గోవిందు, గ్రామ వాలంటీర్ పాల్గొన్నారు.

## ఫలితం పదింతలు కావాలి : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

స్థానిక కె.జి.బి.వి.పాఠశాలలో నిర్వహిస్తున్న పదవతరగతి విద్యార్థుల అదనపు తరగతులను స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు ఏయే సబ్జెక్ట్‌లను వెనుకబడి ఉన్నారో తెలుసుకున్నారు. 550 మార్కులను దాటి ఎంతమంది తెచ్చుకుంటారో అడుగగా ఎక్కువమంది చేతులెత్తడంతో వారిని అభినందించారు. నోట్స్‌లను పరిశీలించారు. గణితం, సైన్స్ తదితర సబ్జెక్ట్‌లపై పలు ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టించారు. ఈ ఏడాది మండలంలో శతశాతం ఫలితాలు సాధించేలా పలు పాఠశాలల్లో రాత్రివేళల్లో అదనపు తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. పదవతరగతిలో ఉపాధ్యాయులు ఎలా కష్టపడి పనిచేస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రివేళల్లో తరగతులను నిర్వహించడంతోపాటు డౌట్లు ఏమైనా ఉంటే వెంటనే చెబుతున్నారని విద్యార్థులు అన్నారు. ఇప్పుడు అన్ని సబ్జెక్టలలో రెండవసారి రివిజన్ నిర్వహించి వాటిని దోషరహితంగా వ్రాయించి తప్పులు సరిదిద్దుతున్నారన్నారు. ఇంకా పరీక్షలకు కేవలం 15 రోజులు మాత్రమే ఉందని కష్టపడి చదువుకుని మంచి మార్కులు సాధించాలని మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. ఇంకా వెనుకబడి ఉన్న విద్యార్థులను ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనవెంట ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, స్థానిక కె.జి.బీ.వీ.ప్రిన్సిపాల్ షేక్ సలీమా, వైస్ ప్రిన్సిపాల్ వి.నాగలక్ష్మి, స్టడీ అవర్ టీచర్లు పార్వతి, అమ్మాజీ తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సీరం ప్రత్యేక పూజలు





నక్కపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సిరం నరసింహమూర్తి ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నెలరోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసినదే..! ఈ మేరకు మొక్కుబడి తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఆలయంలో నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టి ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. నరసింహమూర్తి పాటు జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రావు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, జేసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ సూరకాసుల గోవిందు, గొర్ల నరసింహమూర్తి, పార్టీ మండల నాయకులు గొర్ల బాబురావు, గొర్ల నాగ అప్పలరాజు, పల్లా చిన్నబ్బాయి, బచ్చల రాజు, నల్లల రామకృష్ణ, ఎరుపల్లి నగేష్, ముసలయ్య, మెరుగు కొర్లయ్య, సిద్ధ బత్తుల నూకతాత, మన బాల తాతారావు, వియ్యపు శ్రీను, సుభాని, బేగం, కురుందాసు నానాజీ తదితరులు ఉన్నారు.

## ప్యాకేజీ, పరిహారం ఇచ్చే వరకు ఏవిధమైన పనులు చేపట్టవద్దని నిర్వాసితుల డిమాండ్



నక్కపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

నక్కపల్లిలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటుకు భూములు సేకరిస్తున్నారు. ఆ భూములు కోల్పోయిన రైతులకు, ఉపాధి కోల్పోతున్న కూలీలు, దళితులు, మత్స్యకారులకు ప్యాకేజీ ఇచ్చే వరకు ఈ భూములలో ఎటువంటి పనులు చేపట్టవద్దని శనివారం బుచ్చిరాజు పేట కొత్తూరులో శనివారం జరిగిన నిర్వాసితుల సమావేశంలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు, అమలాపురం వైస్ సర్పంచ్ గంటా నర్సింగరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఆర్.గోవిందరావు, పి.బాబ్జీ, ఎం.బాబ్జీ, ప్రసాద్, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో జాతీయ పల్స్ పోలీయో కార్యక్రమం

**1,23,673 పిల్లలకు పోలీయో చుక్కలు వేసేందుకు చర్యలు**

పాడేరు, మార్చి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జాతీయ పోలీయో నిర్మూలనా కార్యక్రమంలో ఈ నెల 3వ తేదీ ఆదివారం ప్రారంభం కానుంది.ఈ జిల్లాలో 1,23,673 మంది 5సం.లలోపు పిల్లలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. వీరందరికిని 2,232 పల్స్ పోలీయో బూతులల్లో హెల్త్ సిబ్బంది ద్వారా పోలీయో వాక్సిన్ వేసెందుకు ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమం నిమిత్తమై మొత్తం 4,464 వ్యాక్సినేటర్లను, 267 మంది సూపర్‌వైజరీ స్టాఫ్‌ను వినియోగిస్తున్నారు. అలాగే 63 మొబైల్ బూత్‌ల ద్వారా హైరిస్క్ ఏరియాలలో ఉన్న చిన్న పిల్లలకు కూడా వాక్సిన్ వేసెందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. సంతలలో, బస్టాండ్ పాయింట్లలో కవరేజి నిమిత్తము మొత్తము 54 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా కలెక్టర్, పాడేరు, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్టు అధికారుల ద్వారా ప్రార్ధించనున్నారు.

## నాకు పునర్జన్మను కల్పించింది వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**బాబురావు లాంటి నాయకుడు దొరకడం నా అదృష్టం -నా జీవితాంతం రుణపడి ఉంటాను -సీరం నరసింహమూర్తి**



నక్కపల్లి, మార్చి2, ప్రభాతవార్త

చనిపోయాడు నరసింహమూర్తి అని అందరూ అనుకుంటే ఈనాడు ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధి వరకు నడిపించగలిగాడంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కల్పించిన పునర్జన్మని మండల పార్టీ వైకాపా అధ్యక్షులు సీరం నరసింహమూర్తి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నెలరోజులపాటు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడిన సందర్భంలో మెరుగైన వైద్యం పొంది ఇంటికి చేరుకున్న నరసింహమూర్తి ఉపమాక వెంకటేశ్వర స్వామిని పార్టీ కార్యకర్తలు, నాయకులు నడుమ దర్శించుకున్న విషయం తెలిసినదే..! ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కనిపించని దేవుడు ఉన్నాడో లేడో నాకు తెలియదు గానీ ఆ దేవుడి దయతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూపించిన ఆధర అభిమానాలను బట్టి చనిపోతాను అనుకున్నా నేను బ్రతికి వచ్చానంటే వారి చూపించిన ప్రేమ ప్రత్యేక శ్రద్ధ వల్లనే రాగలిగానని, ఇది నాకు పునర్జన్మని ఆ పునర్జన్మ పార్టీ పెట్టిందేనని, అందుకోసం కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు వైఎస్ జగన్మో హన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకునే పార్టీ కోసం కష్టపడతానని అన్నారు. ప్రమాదం జరిగిన దగ్గర నుంచి నా వెంటే ఉండి చనిపోతున్నాను అనుకున్న నన్ను ప్రతిరోజు ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతూ ఇంటికి ప్రాణంతో తీసుకొచ్చిన పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు రుణం ఈనాటికీ ఏనాటికి మా కుటుంబం తీర్చుకోలేనిదని, నన్ను బ్రతికించడానికి తను పడిన శ్రమ తనతో పాటు నిత్యం నాకోసం పరిస్థితులు తెలుసుకోవడమే కాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం రూ.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి గొల్ల బాబురావు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావులు తీసుకొచ్చి కృషి చేసిన కృషి బ్రతికించడానికి వారు పడిన ఆత్రుత నిద్రపోతున్న మర్చిపోలేకపోతున్నానని అన్నారు. ఇదే కాకుండా ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇంటికి చేరుకునేంతవరకు మండల స్థాయి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు నిత్యము వారు చూపించిన ఆదరణ నా కుటుంబానికి ఇచ్చిన ధైర్యం ఎన్నటికీ మర్చిపోలేనని కన్నీటితో చెప్పారు. ఇటు వంటి పార్టీ నాయకులను పార్టీ కార్యకర్తలను సంపాదించుకున్నందుకు వారందరికీ రుణపడి ఉంటానని అన్నారు. నేను బ్రతకాలని ఆరోగ్యంగా రావాలని అభిమానులు స్నేహితులు చేసిన పూజలు ప్రాంతంలో చేశారని పూర్తిగా కోలుకున్న తర్వాత ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలుస్తానని అన్నారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రావు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, జేసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ సూరకాసుల గోవిందు, గొర్ల నరసింహమూర్తి, పార్టీ మండల నాయకులు గొర్ల బాబు రావు, గొర్ల నాగ అప్పలరాజు, పల్లా చిన్నబ్బాయి, బచ్చలరాజు, నల్లల రామకృష్ణ, ఎరుపల్లి నగేష్, ముస లయ్య, మెరుగు కొర్లయ్య, సిద్ధ బత్తుల నూకతాత, మన బాల తాతారావు, వియ్యపు శ్రీను, సుభాని, బేగం, కురుందాసు నానాజీ, అల్లాడ రమణబాబు, హనుమంతు, ప్రకాష్, ప్రసాదుల శీను ఉన్నారు.

## వైసీపీ వర్సెస్ వైసీపీ

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గంలో అధికార పార్టీ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఎన్నికల వేళ కలిసి పనిచేయాల్సిన నాయకులు తొడకొడుతూ వర్గపోరుకు దిగుతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ వర్గాలు నేటికీ ఎడముఖం పెడముఖంగానే ఉన్నారు. పార్టీ అధిష్టానం అప్పగించిన ప్రతి కార్యక్రమం శతశాతం పూర్తి చేసిన ఎమ్మెల్యేలలో కన్నబాబు జిల్లాలో ప్రథములుగా నిలిచారు. పార్టీ నిర్వహించిన అనేక సర్వేలలో ఎమ్మెల్యే కన్నబాబుకు అనుకూలంగా నివేదికలు వచ్చాయి. ఎమ్మెల్యే కన్నబాబు సీటు తనకి కావాలని మంత్రి అమర్ కోరినా జగన్ నిరాకరించారు. మళ్లీ కన్నబాబుకే సీటు ఇవ్వడానికి జగన్ మొగ్గు చూపారు. దీంతో ఖంగుతిన్న ప్రసాద్ వర్గీయులు ఒక కుట్రకు తెరతీసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా ఆయన ప్రతిష్టపై బురద చల్లడం, ఏదేదో జరిగిపోతుందంటూ ఆందోళనలకు దిగడం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వర్గీయుల ఆరోపణ. ఇటీవల సెజ్ కంపెనీల్లో ఇరువర్గాల గొడవ ఈ నేపథ్యంలోనే జరిగినట్లు తెలుస్తోంది. ఒక పధకం ప్రకారం ఎమ్మెల్యే కన్నబాబుపై వ్యూహాత్మకంగా దాడి చేస్తున్నట్లు పార్టీ వర్గాలే అంటున్నాయి. ఎమ్మెల్యే కన్నబాబు, బొడ్డేడ పరస్పరం వేదికలపై ఆలింగనాలు చేసుకోవడం, కన్నబాబు విజయానికి అంతా కృషి చేయాలని ప్రసాదు చెప్పడం ఇవన్నీ డ్రామాలా? ఆరు నెలల క్రితం కన్నబాబు లో కనిపించని అవినీతి ఇప్పుడెందుకు కనిపిస్తుంది? జిల్లాలో ఏ నియోజకవర్గంలో అయినా గ్రూపులు, వర్గాలు ఉంటే వాటిని చక్కదిద్దాల్సిన బొడ్డేడ ఎలమంచిలి విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అంటే ఎమ్మెల్యే వర్గీయులు ఆరోపిస్తున్నట్లుగా తెరవెనుక పాత్ర పోషిస్తున్నది బొడ్డేడయేనా? నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపు సాధిస్తే ఆ క్రెడిట్ బొడ్డేడదే కదా. మరెందుకు ఆ దిశగా ఆయన కదలడం లేదు? అంటే పార్టీ బలోపేతం కంటే వర్గపోరే బొడ్డేడకు ముఖ్యమా? ఎన్నో అనుమానాలు, మరెన్నో సందేహాలు పార్టీ శ్రేణులలో ఉన్నాయి. నియోజకవర్గంలో పరిస్థితులు ఇలా ఉండగా పార్టీ అధినేతకు మస్కా కొట్టే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు తాడేపల్లికి ఫిర్యాదులు చేస్తున్నారు. ఎమ్మెల్యే పట్ల నియోజకవర్గంలోని ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, పార్టీ కేడర్ ను ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఆయనకు సీటు ఇస్తే పార్టీ కేడర్ పని చేయదని, ఆయన తప్ప ఎవరైనా సునాయాసంగా విజయం సాధిస్తారట... ఈ విధంగా ఫిర్యాదులు కేంద్ర కార్యాలయానికి చేరుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పార్టీ అధినేత జగన్ ఈ నియోజకవర్గం పై దృష్టి సారించకుంటే మరింతగా ఇక్కడ వర్గ విభేదాలు తారాస్థాయికి చేరుకుంటాయి. జిల్లాలో పక్కాగా గెలుపు సాధించే నియోజకవర్గాలలో యలమంచిలి ది ప్రధమ స్థానం. వైసీపీలో వర్గపోరుతో ప్రతిపక్షాలు తన్నుకుపోకముందే మేలుకుంటే మంచిదని పార్టీ వర్గాల భావన.

## టిడ్కో లబ్ధిదారులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

**ఎన్నికలు వస్తున్నాయనే హడావుడి ఇళ్ల పంపిణీ : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**

నర్సీపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

టిడ్కో లబ్ధిదారులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మోసం చేస్తున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. శనివారం జనసేన నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్ల కాలంలో టిడ్కో గృహాలను పట్టించుకోలేదన్నారు. ఈ గృహాలకు వైసిపి రంగులు వేశారు కానీ ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు.ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని హడావుడిగా ఇళ్లను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా లబ్ధిదారులు ఆ ఇళ్లల్లో ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి నర్సీపట్నం వచ్చి తాము అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేదని, రుణాలన్ని మాఫీ చేస్తామని ప్రకటించారని,ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమ రాజకీయ అవసరాల కోసం లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయవద్దని హితవు పలికారు. ఉత్తరాంధ్ర ప్రచార కమిటీ సభ్యులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న టిడ్కో ఇళ్లలో కనీస అవసరాలైన మంచినీరు, సెప్టిక్ ట్యాంక్ వంటివి లేవన్నారు. కేవలం 15 నెలల్లో ఈ గృహాలను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదని ఎమ్మెల్యే ఆరోపిస్తున్నారని,అసలు వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రూ.6 కోట్లతో వెంకటేశ్వరస్వామి గుడి నుండి పెదబొడ్డేపల్లి వరకు రోడ్డు వేశామని చెబుతున్నారని, వెంకటేశ్వరస్వామి గుడి నుంచి రోడ్డు ఎక్కడ వేశారో చూపించాలని సవాల్ విసిరారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు టిడ్కో గృహాల నిధులతో రూ.10కోట్లతో ఇల్లు కట్టుకున్నారని ఎమ్మెల్యే అనడం ఆయన అమాయకత్వానికి నిదర్శనమన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు టిడ్కో గృహాల నిధులతో రూ.10 కోట్లతో ఇల్లు కట్టుకున్నారని ఎమ్మెల్యే అనడం ఆయన అమాయకత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలని, అలాగే టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మాకవరపాలెం ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు, నాతవరం మండల ఉపాధ్యక్షులు బైన మురళీ, నర్సీపట్నం టౌన్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు కొత్తకోట రామశేఖర్, పినపాత్రుడు నాగు, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, గొలుగొండ మండల యూత్ అధ్యక్షులు వాసం వెంకటేష్, చిట్టిబాబు, నాతవరం మండల ఉపాధ్యక్షులు అశ్వనికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

శనివారం కావడంతో ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వందలాది మంది భక్తులు దర్శనాల కోసం క్యూలో బారులు తీరారు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో పురోహితులు స్వామి వారిని భక్తులు దర్శనార్థం అలంకరించారు. ఈ మేరకు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయండి- విస్తృత స్థాయిలో ప్రచారం

నక్కపల్లి, మార్చి 2, ప్రభాతవార్త



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని గుడిచర్ల, ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా ఆదివారం నిర్వహించే కార్యక్రమానికై శనివారం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వైద్యులు సుకన్య, కృష్ణ ప్రసాద్, సోనియా ఆధ్వర్యంలో పోలియో చుక్కల లాభాలు ప్రచారం ద్వారా తెలిపారు. 65 పోలియో కేంద్రాల ద్వారా చుక్కలు ఏర్పాట్లు చేసేందుకు ఏర్పాటు చేశామని వైద్యులు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆ వయసు కలిగిన పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు సహకరించాలని కోరారు.

## వెదురు ఉత్పత్తులతో గిరిజనులకు ఉపాధి

రంపచోడవరం, మార్చి 2, ప్రభాతవార్త



ఏజెన్సీలోని వెదురు ఉత్పత్తులు తయారు చేసే గిరిజనులకు ప్రోత్స హించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీలోని సూర్లవాడ గ్రామంలోని వెదురుతో తయారు చేసే ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పర్యటించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని వెదురు తో తయారు చేసే ఉత్పత్తులు గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వెదురు ఉత్పత్తులకు సంబంధించిన శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారిని రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో 30 రోజులపాటు శిక్షణతో పాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వెదురుతో తయారు చేసే వెదురు ఉత్పత్తు లకు శిక్షణ పొంది తయారుచేసిన వాటిని మైదాన ప్రాంతంలోని కొన్ని సిటీలకు మార్కెట్‌కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే వెదురుతో తయారు చేసే ఉత్పత్తుల శిక్షణ కొరకు దరఖా స్తులు కోరడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం రాకోడ గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామానికి సంబంధించిన గిరిజనులతో మాట్లాడడం జరిగింది. మా గ్రామంలోని త్రాగునీరు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారి వారి దృష్టికి గ్రామస్తులు తీసుకురావడం జరిగింది. వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి సంబంధిత అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ప్రాజెక్ట్ అధికారి వెంట వెలుగు ఏపీడి ఎ.శ్రీనివాసరావు, వెలుగు కోఆర్డినేటర్ రామరాజు పాల్గొన్నారు.

## ఐదు సం.లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

రంపచోడవరం, మార్చి 2, ప్రభాతవార్త



ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణం నుండి పల్స్ పోలియో చుక్కల రాలిని ప్రాజెక్ట్ అధికారి జెండా ఊపి ప్రారంభించారుజ ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ మూడు రోజులపాటు పల్స్‌పోలియో కార్యక్ర మం జరుగుతుందని మొదటి రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో బూత్లలో ఐదు సంవత్సరాలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అదేవిధంగా మరో రెండు రోజులపాటు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పోలియో రహిత గ్రామాలు చేసే విధంగా ప్రతి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పిల్లల తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించే విధంగా వైద్య సిబ్బందిని సహరించాలని ఆయన అన్నారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగ పంచుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఐటీడీఏ కార్యా లయం నుండి దేవీపట్నం సెంటర్లో వరకు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ర్యాలీ నిర్వహించి పోలియో నివారణపై నినాదాలు చేయుచూ మానవహారం నిర్వహించారు. వైద్యాధికారులు శిరీష, రాధిక, వినోద్‌కుమార్, పవన్, ఎంపిహెచ్ఓ పీటర్ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మలేరియా వర్కర్లు పాల్గొన్నారు.

## రెండు చుక్కలతో పోలియోని తరమికొట్టాలి..

హుకుంపేట, మార్చి 2, ప్రభాతవార్త



మూఢనమ్మకాలు పసర మందులతో పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం చెయ్యకుండా పోలియో చుక్కలు వేసుకోని పోలియో వ్యాధిని తరిమికొట్టాలని డిఎంహెచ్ఓ జమాల్ బాషా కోరారు. శనివారం మండల కేంద్రంలో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో భాగంగా వారం సంతలో భారీ ర్యాలీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఇప్పటికీ మూఢనమ్మకాలు, పసరుమందులను నమ్మి పిల్లల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నారని అటువంటి వాటిని నమ్మకుండా మార్చి మూడో తేదీన జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసి నట్లయితే వారికి పోలియో వ్యాధి నుండి కాపాడేవారవుతామన్నారు. జిల్లావ్యాప్తంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు1, లక్ష 23 వేల,673 మంది పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. పోలియో చుక్కలు వేయడం కోసం2వేల232 పోలియో సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలియో వ్యాక్సిన్ వేయడం కోసం 8,927 మంది సిబ్బందిని ఇప్పటికి నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ మార్చి మూడున జరిగే పోలియో చుక్కల కార్యక్రమానికి రాకపోయిన వారికోసం 4న, 5వ తేదీ ఇంటింటి కార్యక్రమం ద్వారా పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లల ప్రతి ఇంటిని గుర్తించి పోలియో చుక్కలువేసే కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. అదే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రతి బస్ సెంటర్లలో గాని అలాగే రైల్వే సెంటర్లలో గాని ప్రత్యేక మొబైల్ సెంటర్లను గుర్తించి వాటికోసం ప్రత్యక్ష సిబ్బందిని నియమించామన్నారు. ప్రతి టీంలో అంగన్వాడి సిబ్బంది వాలంటీర్లు ఏఎన్ఎం, ఎన్జీవో సిబ్బంది ద్వారా ప్రతి ఒక్క పిల్లవాడికి కూడా తప్పకుండా ఈకార్యక్రమం ద్వారా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## మై హోమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

యలమంచిలి,మార్చి2, ప్రభాతవార్త



యలమంచిలి మండలం, ములకలాపల్లి గ్రామం నందుగల మై హోమ్ ఇండస్ట్రీస్ వైజాగ్ గ్రైండింగ్ యూనిట్ (సిమెంట్ ఫ్యాక్టర్) ఆధ్వర్యంలో ఎటికొ ప్పాక గవర్నమెంట్ పాఠశాలలో సామాజిక బాధ్యతలో భాగంగా ఉచిత వైద్య శిబిరంను శనివారం నిర్వ హించారు. ఈ వైద్య శిబిరంలో 634 మంది విద్యా ర్థులకు ప్రత్యేక వైద్య నిపుణులచే (హిమోగ్లోబిన్, కళ్ళు, దంతములు, సాధారణ సమస్యలు, గైనిక్ సమస్యలు) మొదలగు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడమైనదని మైహోమ్ ఇండస్ట్రీస్ జి.ఎం.ఆపరేషన్స్ బి.రామస్వామి తెలిపారు. ఈ సందర్భముగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మై హోమ్ ఇండస్ట్రీస్ సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఇక్కడ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని పిల్లలు మీ ఆరోగ్య సమస్యలకి డాక్టర్స్ దగ్గర తగిన మందులు తీసుకోవాలని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా వారి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చునని, విద్యార్థులు జీవితంలో ముందుకు వెళ్ళడానికి క్రమశిక్షణతో పాటు లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత స్థితిలోకి వెళ్ళాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో, సీనియర్ డి.జి.ఎం (పి.అండ్.ఎ) ఎల్.శ్రీనివాసరావు, డా.సాంబ మూర్తి, డా.ప్రియ, డా.నరేష్, డిస్పెన్సరి సీనియర్ ఆఫీసర్ రాజు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. పదవ తరగతి నమూనా పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన

## ప్రతిభ సాధించిన 10వ తరగతి విద్యార్థులకు బహుమతి ప్రధానం

యలమంచిలి, మార్చి 2, ప్రభాతవార్త



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి నమూనా పరీక్షలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు యలమంచిలి స్టేషన్ రోడ్డు ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాబ్జీ అధ్యక్షతన ఎంపీపీ గోవింద్, ఎంఈఓ మీనాక్షి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ అనే ఒక విద్యార్థి సంఘం విద్యార్థుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థులలో ఉన్నటువంటి పరీక్ష భయాన్ని పోగొట్టే పరీక్షలను నిర్వహించడం ఎంతో మంచిదని ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు మనో ధైర్యాన్ని పెంపొందించుకొని రాబోయే పరీక్షలను సమర్థవంతంగా రాసి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఇటువంటి పరీక్షలను నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ సభ్యులకు అభినందనలు తెలి పారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ ఈ నమూనా పరీక్ష విద్యార్థులు రాయబోయే పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని దీని ద్వారా విద్యార్థులలో ఉన్నటువంటి ప్రతిభను వెలిక తీసి వారిని ప్రోత్సహించడం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని వారికి రాబోయే రోజుల్లో చదువుకోడానికి ఎటువంటి అవసరం ఉన్న ఏఐఎస్ఎఫ్ సంప్రదిస్తే వారికి సాధ్యనంతవరకు సహాయ సహకారాలు అందిస్తామని, ఈ పరీక్షలో పాల్గొని అవకా శాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రసాద్, కౌశిక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 8 నుండి 30వ తేదీ వరకు పది పరీక్షలు

**జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు : జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు**

పాడేరు, మార్చి 2,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు పదవతరగతి పరీక్షలు జరుగుతాయని, అందులో భాగంగా జిల్లాలో 65 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసామని జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు తెలిపారు. అందులో పాడేరు డివిజన్ ఫరిధిలో 40 కేంద్రాలు, రంపచోడవరం డివిజన్ ఫరిధిలో 25 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్ -ఎ), ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1, 19న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 22న మేథమెటిక్స్, 23న ఫిజికల్ సైన్స్, 26న బయలాజికల్ సైన్స్, 27న సోషల్ స్టడీస్, 28న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్2, ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1, (సంస్కృతం, అరబి, పెర్షియన్) 30న ఎస్ఎస్‌సి ఓకేషనల్, కోర్సులు (థియరీ) పరీక్షలు ఉంటాయన్నారు.

## పల్స్‌పోలీయో కార్యక్రమం విజయవంతం చేయండి-సీతామహాలక్ష్మి

మాకవరపాలెం మార్చి 2 ప్రభాతవార్త



ప్రతీ చిన్నారికి పల్స్‌పోలియో చుక్కలు వేసి పోలియో నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వా మ్యం కావాలని పి.హెచ్.పి వైద్యాధికారి సీతామహాలక్ష్మి పిలుపు నిచ్చారు. ఈమేరకు శనివారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి మాకవరపాలెం వరకూ ఫల్స్‌పోలీయో కార్యక్ర మం విజచవంతం చేసి ప్రతీ చిన్నారని పోలీయో చుక్కలు వేయించేలా ప్రతీ ఒక్కరూ చూడాల న్నారు.మార్చి తేది ఆదివారం జరిగే పల్స్ పోలీయో కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతీ గ్రామంలోను పోలీయో చుక్కలు వేసేందుకు ఆదివారం ఉదయం నుంచి అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.మాకవరపాలెం పిహెచ్‌సి పరిదిలో 0-5 సంవత్సరాల వయస్సు కలిగిన 1800మంది చిన్నారులను గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికి ఆదివారం తు.చ.తప్పకుండా పోలీయో చుక్కలు వేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.వీరితోపాటు మాకవరపాలెం అర్.టి.సి బస్సు స్టాఫ్‌తోపాటు మరికొన్ని ప్రదాన కూడలిల్లో పోలీయో చుక్కలు వేసేందుకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 31 పోలీయో కేంద్రాలు ఏర్పాటుచేసి మూడు రూట్లుగా విభజించి 62 మంది సిబ్బందితోపాటు 120మంది పల్స్‌పోలీయో కార్యక్రమంలో పాల్గోనడం జరుతుందన్నారు. గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ తనవంతు భాద్యతగా0-5వయస్సు కలిగిన చిన్నారులకు పోలీయో చుక్క లు తప్పసరిగా వేయించుకునే విదంగా సహకరించాలని డాక్టర్ సీతామహాలక్ష్మి కోరారు.కార్యక్రమంలో సి.హెచ్.ఓ ఎస్.అనూరాధ పిహెచ్‌ఎన్ సరస్వతి హెల్త్ సూపర్‌వైజర్ ప్రభాకర్ అరోగ్యసిబ్బంది పాల్గోన్నారు.

## రాచపల్లి సంఘటనలో కుటుంబ సభ్యులను విచారిస్తున్న డిఎస్పీ

మాకవరపాలెం మార్చి 2 ప్రభాతవార్త



రాచపల్లిలో భార్య,పిల్లలపై పెట్రోల్ పోసిన భర్త సంఘటనపై నర్సీపట్నం డిఎస్పీ జి.అర్.అర్.మోహాన్ విచారణ చేపట్టారు. ఈమేరకు శనివారం మండలంలోని రాచపల్లిలో డిఎస్పీ మోహన్ కుటుంభ్యలతో మాట్లాడి జరిగిన సంఘటపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాచపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో తంగళ్ళ విజయ అమె కుమార్తె కావ్యపై తనభర్త రమణ గురువారం అర్ధ రాత్రి నిదురిస్తున్న సమయంలో కిటికీలో నుంచి పెట్రోల్ పోసి నిప్పు అంటించిన సంగతి తెలిసిందే.ఈసంఘటకు స ంబందించి శుక్రవారం రాత్రి నిందుతుడు రమణను పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఘటనలో తీవ్రగాయపడిన కావ్య(11) విజయ్(35) అసుపత్రిలో చిక్సిత పొందుతున్నారు. జరిగిన సంఘటన సంబందించి శనివారం నర్సీపట్నం డిఎస్పీ జి.అర్.అర్.మోహన్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సంఘటనకు దారితీసిన పరిస్థితిలపై డిఎస్పీ అరా తీసారు. తంగళ్ల విజయ భర్త సంఘటనలో నిందుతుడు రమణ ప్రేమించుకొని కులాంతర వివాహం చేసుకున్నారు.గత కొంతకాలంగా భార్య,భర్త ల మధ్య పొంతన లేదని తరచూ వివాదాలు పడేవారని తెలిసింది.దీనిలో భాగంగానే గురువారం రమణ భార్యపై ఉన్న అక్కసుతో పెట్రోలు పోసి నిప్పుపెట్టాలని ప్రయత్నించిగా ఈక్రమంలో అక్కడే నిద్రుస్తున్న కుమార్తె కావ్యకు నిప్పు అంటుకొని గాయాలు అయినట్లు సంఘన బట్టి తెలుస్తుంది.రాచపల్లి సంఘటనపై నర్సీపట్నం డిఎస్పీ మోహాన్ శనివారం సంఘటనా స్థలంలోనే విచారణ చేయడంతో కేసుమరింత చర్చాంశమయ్యింది. డిఎస్పీ విచారణలో నర్సీపట్నంరూరల్ సిఐ హారి మాకవరపాలెం ఎస్సై పి.రామ కృష్ణారావు గ్రామరెవిన్యూఅధికారులు సిహాంద్రి శాంతికుమారి పాల్గోన్నారు.

## పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ భూమి ప్యాకేజీ కల్పించాలి

**వాటికి తక్షణమే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి సీపీఎం కూనవరం మండల కమిటీ డిమాండ్**

కూనవరం, మార్చి 2, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు ముంపు ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మర్చిపోయిందని, మరల కళ్లబొల్లి మాటలతో ఈ ప్రాంత ప్రజలను మోసం చెయ్యడానికి వస్తున్నారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య విమర్శించారు. సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ గతంలో ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. గతంలో 1 లక్ష 15వేలు ఇచ్చిన మీకు సరికాదు నేను అధికారంలోకి వచ్చిన తర్వాత 5లక్షలు భూమి ప్యాకేజీ అమలు చేస్తానని మాట ఇచ్చినట్లు గుర్తు చేశారు. అలాగే పిల్లలు ముంపులో ఉన్నా, అన్ని గ్రామాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారన్నారు.కానీ కూనవరం మండలంలో ఎవరికి ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. నిర్వాసితుల సమస్యలు నిర్వాసితుల పక్షాన నిలబడి అసెంబ్లీలో శాసనమండలిలో మాట్లాడలేని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఏ విధంగా మండలాల్లో పర్యటనలు చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. అంటే ఇంకా ఈ ప్రాంత ప్రజలు పోలవరం ముంపులోనే ఉండాలా? మేము మాత్రం అసెంబ్లీలో శాసనమండలిలో ఉండాలి అనే ఉద్దేశ్యంతో వస్తున్నారా? అంటూ ప్రశ్నించారు .తక్షణమే ముంపు గ్రామాలకు ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించాలని, ముంపు భూములకు ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్యాకేజీ ఇచ్చిన భూమికి ఇచ్చిన హామీ మేరకు 5లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, కొండా ఈశ్వర్లు, పాల్గొన్నారు.



## ఘనంగా సరోజినినాయుడు వర్ధంతి వేడుకలు

కశింకోట,మార్చి 2ప్రభాతవార్త

మండలంలోని పల్లపుసోమవారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వతంత్ర్య సమరయోధురాలు,కవయిత్రి సరోజినీ నీయుడు వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా తెలుగురైతు అధికార ప్రతినిధి సరోజనియుడు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగురైతు కార్యదర్శి ఉగ్గిప రమణమూర్తి,అచ్చెర్ల గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నైనంశెట్టి రమణారావు,తాళ్ళపాలెం అధ య్యక్షుడు ఉల్లింగల రమేష్,చింతలపాలెం మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు,చింతలపాలెం పార్టీ అధ్యక్షుడు కోన రమణ,సోమవరం పార్టీ అధ్యక్షుడు కోన మాణిక్యం,నాయుకులు తాడేలు సూరిబాబు,నానాజీ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా భూదేవి,శ్రీదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం

కశింకోట,మార్చి 2, ప్రభాతవార్త



మండలంలోని నర్సింగపల్లి ,జట్టపురెడ్డితుని ,చింతలపాలెం గ్రామల ఆరాధ్యదైవం,కలియుగ ప్రత్యక్షదైవం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవెంకటే శ్వరస్వామివారి 12వ వార్షికోత్సవ వేడుకల సంధర్భంగా శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటే శ్వరస్వామివారి కల్యాణోత్సవం గ్రామ పురోహితులు గోరుగుంతల భాస్కరరావు ,ఆలయ అర్చకులు వెలమూరి రమేష్‌బాబు ఆద్వర్యంలో శనివారం నర్సింగపల్లి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కన్నలపండువగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం నాయుకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు.రత్నాకర్‌ని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.అనంతరం రత్నాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మద్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాదన కార్యక్రమం నిర్వమింహించారు.అనంతరం ఉత్సవమూ ర్తులను గ్రామ పురవీధులలో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో కాయల మురళి,స్థానిక సర్పంచ్ కోన అరుణనాగేశ్వరరావు,చింతపాలెం సర్పంచ్ కొట్టె రాము,ఎంపీటీసీ షేక్ దర్గా,నర్సింగపల్లి పాల సొసైటీ అధ్యక్షుడు కసిరెడ్డి కన్నయ్య,ఆలయ కమిటీ సభ్యులు మజ్జి ప్రసాదరావు,బుదిరెడ్డి చిట్టిబాబు,కోన నాగేశ్వరరావు పాల్గొన్నారు.





ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు ,మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) చేతుల మీదుగా జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు లబ్ధిదారులకు అందజేయడమైనది అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కుల మత ప్రాంత వర్గ పార్టీ భేదాలు లేకుండా అర్హులైన వారు అందరికీ పట్టాలు అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున లబ్దిదారులు అచ్చుతాపురం మండల ప్రజా ప్రతినిధులు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన టైలర్ల సంఘం

కశింకోట, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని కొత్తపల్లి బుచ్చెయ్యపేట గ్రామనికి చెందిన టైలర్ తంగేటి సింహాచలం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు.ఈ విషయం స్థానిక టైలర్లు న్యూ నవ్యాంధ్ర టైలర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పత్తికొండ వెంకటేశ్వరరెడ్డికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంది మహేశ్వరరావు ద్వారా తెలియపరచగా ఆయన స్పందించి బాధిత కుంటుంబ సభ్యులకు అంది మహేశ్వరరావు ఆర్ధిక సహాయం,మండల టైలర్ల సంఘం తరుపున రెండు కట్టల బియ్యం శనివారం మృతుని కార్యంలో అందజేసారు.ఈ కార్యక్రమంలో టైలర్లు సంఘ అధ్యక్షులు పల్లెల నూకినాయుడు,కె.నాగేషు,ఎం.గురుమూర్తి,శ్రీమంతుల సూర్యనారాయణ,పెండ్యాల నాగేశ్వరరావు ,మొల్లేటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి అమర్‌నాధ్‌చే కన్నూరుపాలెంలో తులసీ కళ్యాణ మండపం ప్రారంభం

కశింకోట, మార్చి 2, ప్రభాతవార్త

నేడు మండలంలోని కన్నూరుపాలెం గ్రామంలో విశాఖ డెయిరీ నిధులతో నిర్మంచిన నూతన భవనాన్ని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభిస్తారని కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు తెలిపారు.ఈ కార్యక్రమం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.మరలా మంత్రి అమర్‌నాధ్ భీమిలిలో కార్యక్రమంలో హాజరుకావలసి ఉన్నందున ఉదయమే ప్రారంభ కార్యక్రమం ఉందని తెలిపారు.కావున పార్టీ నాయుకలు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు విధిగా హాజరు కావాలని ఎంపిపి కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు విజ్ఞప్తి చేసారు.

## రెండవరోజు అల్లూరిజిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు:

పాడేరు,మార్చి2,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఇంట ర్మీడియెట్ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా ముగిసాయి.జిల్లాలో 27 ఇంటర్ పరీక్షా కేంద్రాలలో5,835 మంది విద్యార్థినీ విద్యార్థు లు పరీక్షలకు హాజరుకావలసి ఉండగా 189 మంది పరీక్షలకు గైర్హజర్ కాగా 5646 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు.ఇంటర్ జనరల్ విద్యార్థులు 4,951 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 144 మంది పరీక్షలకు గైర్హాజర్ కాగా 4,807 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు.అలాగే ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులు 884 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 45 మంది పరీక్షలకు గైర్హాజర్ కాగా 839 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా రెండవ రోజు పరీక్ష సజావుగా జరిగినట్టు ఇంటర్ విద్యాశాఖ అధికారి పి.అప్పలరాము పేర్కొన్నారు.

## పాడేరు అసెంబ్లీ టిడిపి టిక్కెట్ సీనియర్లకే కేటాయించాలి:

**టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడుకు నియోజకవర్గ సీనియర్లు విజ్ఞాప్తి సీనియర్లకు కేటాయిస్తే పాడేరులో టిడిపి జెండా ఎగురవేస్తాం**

పాడేరు,మార్చి2,ప్రభాతవార్త



2024 సంవత్సరం త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టాణం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేఅభ్యర్థిగా సీనియర్ నాయకులకు అవకాశం కల్పించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడును నియోజకవర్గ టిడిపి సీనియర్లు కలిసి విజ్ఞాప్తి చేసారు.శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడును పాడేరు నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిసి ఈ సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్ సీనియర్‌లకే కేటాయించాలని సీనియర్లకు కేటాయిస్తే పాడేరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తామని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడుకు సీనియర్లు హామీ ఇచ్చారు.టిడిపి కి పాడేరు నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకువస్తామని నియోజకవర్గ సీనియర్లు స్పష్టం చేసారు.దీనికి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతానని ఆయన్ను కలిసిన సీనియర్లకు హామీ ఇచ్చారు.రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడును కలిసిన వారిలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు,మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,టిడిపి సీనియర్ నాయకులు సమిరెడ్డి నాగబ్బాయి,ఎంపిటిసి సీదరి సుబ్బారావు,ముక్కల మహేష్,మండల పార్టీ మత్స్యరాజు,జనసేన పార్టీ నాయకులు బలరాం,ప్రెసిడెంట్ నారాయణ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాకూరు బాలరాజు,బిసి సెల్ అధ్యక్షులు పూసర్ల గోపి,కొణతాల ప్రశాంత్,రామకృష్ణ,తెలుగుమహిళ నాయకులునీలమ్మ,నారాయణమ్మ,కించే సూర్యనారాయణ, టిఎన్ నాయకులు వినోధ్, రాజు,పాడేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మైదానంలో దర్జాగా ప్రైవేట్ కార్యక్రమలు

**భారీ సౌండ్స్‌తో హెల్త్‌సిటీ రోగులు బెంబేలు ..పట్టించుకొని జీవీయంసీ అధికారులు**



ఆరిలోవ, మార్చి 2, ప్రభాతవార్త

చుట్టూ ఆసుపత్రులు ... ఆసుపత్రుల్లో పలు రోగాలతో బాధపడుతున్న రోగులకు ఒక ప్రైవేటు ఫంక్షన్ తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. చుట్టు ఉన్న ఆసుపత్రిల్లో కొన్ని వందల మంది రోగులు చికిత్స పొందుతున్నారనే ఆలోచన కూడా లేని ఒక స్కూల్ యాజమాన్యం భారీ సౌండ్స్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి రోగులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ మైదానంలో శనివారం ఒక ప్రైవేటు స్కూల్ యానివర్సరీ ఫంక్షన్ భారీ స్టేజ్‌తో, భారీ సౌండ్స్ సిస్టమ్స్‌తో హోడవిడి చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడాకారులు, వకర్సు రోజు వ్యాయామం చేస్తూ ఉండే ఈ మైదనంలో ప్రైవేట్ ఫంక్షన్స్ నిర్వహించరాదని, మైదానంలో ఇటువంటి ప్రైవేటు ఫంక్షన్లు అపివేయ్యలని స్థానికులు అడ్డుకున్నారు. దీంతో స్కూల్ యాజమాన్యానికి స్థానికులకు మద్య ఘర్షణ చేటుచేసుకుంది. ఇంత జరుగుతున్న పోలీసుగాని, జీవీయంసీ అధికారులుగాని అటువైపు చూడకపోవడం విడ్డూరంగ ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారపార్టీ నాయకులు, జీవీయంసీ అధికారులు అండదండలు ఉండడంతో స్కూల్ యాజమాన్యం ఇంతటి భారీ సౌండ్స్ ఏర్పాటు చేసిన కనీసం ఏ అధికారి కూడా పట్టించుకొకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనధికారికంగా ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు ఫంక్షన్ ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మీడియా సెంటర్ ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



డా.వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయబడిన మీడియా సెంటర్ ను కళాశాల విద్యాశాఖ కమిషనర్ డా పోలా భాస్కర్ శనివారం కళాశాలలో ప్రారంబించారని కళాశాల ప్రిన్సిపాల్ డా ఐ విజయ బాబు, తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పోలా భాస్కర మాట్లాడుతూ కళావాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్ఆర్‌సీ లు గా గుర్తించబడిన కళాశాలలు అన్నింటిలోనూ కళాశాల అధ్యాపకులు కంటెంట్ అభివృద్ధి కోసం వీటిని వుపయోగించుకోవలన్న మంచి ఉద్దేశ్యంతో ఈ విధమైన స్టూడియోగలు ఏర్పాటు చేశామని తెలిపారు. వీటితోపాటు కళాశాలలు త్వరలో ఆగ్మెంటెడ్ రియాలిటీ కంటెంట్ అభివృద్ధి కేంద్రాలుగా ఏర్పరచపోతున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఐ విజయబాబు మాట్లాడుతూ దృశయ శ్రవణ విధానంలో అధ్యాపకులు పాఠ్యాంశాలను బోధిస్తారని వాటిని కళాశాల యూట్యూబ్ ఛానల్ వీక్షణ ద్వారా విద్యార్థులు ఎప్పుడైనా చూడగలరని తెలియజేశారు. ఈసమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా పి జయవ అకడమకిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి శ్రావణ్‌కుమార్ మీడియా సెంటర్ కోఆర్డినేటర్ డా టి సామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యాపకులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరావు డా జి విజయప్రతాప్ డా. శ్రీనివాస్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు రాంజీ ఎస్టేట్ కమ్యూనిటీ హాల్లో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సుగుణ కుమార్ ఆధ్వర్యంలో 47, 48 వార్డుల పారిశుద్ధ్యం కారి ్మకులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది .ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు పాల్గొని వారి చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంటిపాము, కామేశ్వరి 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, సీనియర్ నాయకులు, సుకుమార్, విజయ్, రమేష్, సురేష్ కనకరాజు సాయి ముక్క రమణ, రాఘవులు జయ కుమార్, జగజ్జీవన్,రావు, సుధాకర్ నరసింగ్ పవన్ మురళి తదితరులు పాల్గొన్నారు.



## మధ్యపాన నిషేదం ఎక్కడా ...

**పార్లమెంటరీ అధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి**



విశాఖసిటీ, మార్చి 2 ప్రభాతవార్త

మధ్యపాన నిషేదం ఎక్కడా అని రా తేల్చుకుందాం రా అని తెలుగుమహిళలు కధం తొక్కారు. శనివారం ఎన్‌టీఆర్ భవన్ వద్ద మద్యం సీసాలు, తెగిన తాళిబొట్లు చేతిన పట్టుకొ ని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాధాలు చేశా రు. అనంతరం విశాఖ పార్లమెంటు అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తెచ్చిన కల్తీ మధ్యంతో ఎంతో మంది అమాయకులు మృతి చెందారని ఎన్నో కుటుంబాలు కూలిపోయాయని ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. నీవు తీసుకొని వచ్చిన లిక్కరు మాఫియాకు నీవే డాన్ అని ఆమె దుయ్యబట్టారు. గత నాలుగు ఏళ్ళలో లిక్కరు దుకాణాలలో నీవు దోచుకున్నాది కనీసం అధికారులకు కూడా తెలియదని ఆమే అనుమానం వ్యక్తం చేశారు. ఎక్కడా కూడా ఆన్‌లైన్ పేమెంట్‌లు లేవని అంతా కూడా సోమ్ములతో నే నడుపుతున్నారని తెలిపారు. 2019 మందు సంపూర్ణ మధ్య పాన నిషేదం చేసి ఓట్లు అడుగుతాను అని చెప్పిన మరి మధ్యపాన నిషేదం ఏదని మరీ ఓట్లు ఎలా అడుగుతామని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు పాల్గోన్నారు.

## నాయి బ్రాహ్మణుల క్యాలెండర్ను ఆవిష్కరణ

**ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా నాయి బ్రాహ్మణుల క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతా పురం మండలం ప్రజాప్రతినిధులు అనకాపల్లి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గణేష్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంపటావు నూకరాజు జిల్లా కోశాధికారి కేసిన గుర్తి శివ కార్యదర్శులు కోడూరు సింహాచలం రాజాన రాము, బయ్యవరపు మని నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్న శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి



రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం కిర్రాబు పంచాయతీ తాళ్ళపాలెం.. కిర్రాబు గ్రామాల మద్య మదేరువాగు ఒడ్డున కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రి పూజలకు ఆలయకమిటీ సిద్దం చేసారు. మూడు రోజులు పాటు ఆలయం వద్ద పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ, ఉపసర్ప ంచ్ కొట్టే పెద్ధబ్బాయి తెలిపారు.ఈఆలయం ప్రక్కనే నవగ్రహాల ఆలయం కూడా ఉన్నదని కమిటీ తెలిపారు. ఉత్సవాలు మూడు రోజులు పాటు కోలాటం, నందరాట, వివిధ సాంస్కృతికకార్యక్రమాలు జరుగుతా యని బచ్చలి వెంకట్రావు, మూలపర్తి వెంకట్రావు, బచ్చలి మల్లేష్, ఈరే రాజబాబు అన్నారు. ఆలయ కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చే భక్తులు కమిటీ వారిని సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో తమరపు రాజు,లోసుల కృష్ణ,రెడ్డి గంగాభవాని, లోసుల రాజబాబు,బొడారపు ఆనంద రావు, ముర్ల జోగిరాజు,తమరపు సత్తిబాబు, ముర్ల చిన్నారావు, కాకూరి బాలరాజు,వానపల్లి పెద్ధ బ్బాయి, యాదల రామారావు, సుంద్రు మల్లేష్,పొత్తూరి అబ్బాయిరెడ్డి, పెద్ధలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు కరుదేవపాలెంలో నీలకంఠేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ఠ

రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ కరుదేవపాలెం గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత నీలకంఠేశ్వరస్వామి విగ్రహా ఆలయ వాయు ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఉదయం 9.49 ని.లకు అనూరాధ నక్షత్రయుక్త మేష లగ్నమందు జరుగుతుందని సర్పంచ్ కోండ్ల సూరిబాబు, గ్రామస్థులు, యూత్ సభ్యులు తెలిపారు.

## జెడ్డంగిలో పల్స్ పోలియో ర్యాలీ



రాజవొమ్మంగి, మార్చి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో శనివారం పిహెచ్‌సి వైద్యాధికారులు డా.యామిని ప్రియ, డా.నాగార్జు నఆధ్వర్యంలో వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పల్స్‌పోలియో ర్యాలీని నిర్వహించారు. నిండైన ప్రాణానికి రెండు చుక్కలు అంటూ నినాదాలుచేసారు. పోలియో లేని సమాజమే అందరి లక్ష్యమని డా.యామిని ప్రియ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, యంపిహెచ్‌యస్ కంచెం శ్యామూల్, హెచ్‌వి చిన్నయ్యమ్మ, పార్మాసిస్ట్ దుర్గ, సత్యనారాయణ, ఎఎన్ఎమ్ కుమారి,ఆశవర్కర్లు గొర్లె వసంతకుమారి, చెక్కా అరుణకుమారి, అంగన్వాడీ వర్కరు చిన్నమ్ములు పాల్గొన్నారు.వాతంగి గ్రామంలో పల్స్‌పోలియో ర్యాలీ జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, యం. యల్. హెచ్.పి బి.లక్ష్మి, ఎఎన్ఎమ్ లీలావతి,ఆశవర్కర్లు బి.బాలమ్మ, కె.మల్లేశ్వరి, బి.చంద్రకళ, అంగన్వాడీవర్కరు సిహెచ్.కాంతం పాల్గొన్నారు.దోనెలపాలెం గ్రామంలో మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ ఆద్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీ జరిగింది.ఈకార్యక్రమంలో గడుఓకుర్తి పంచాయతీ సర్పంచ్ సవిరాల చంద్రుడు, సిహెచ్ఓ దైవకృపాచార్యులు,సుష్మ,ఆశవర్కరు దేవి,అంగన్‌వాడీ వర్కరు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ ఎమ్మెల్యే శంకుస్థాపన

అగనంపూడి, మార్చి 2, ప్రభాతవార్త



జీవీఎంసీ నిధులుతో 79వ వార్డు పరిధి ఆల్ ఇండియా రేగియో స్టేసన్ నందు 55లక్షల రూపాయలతో బస్ స్టేసన్ ఎలక్ట్రికల్ ఫెసిలిటీ బీటీ రోడ్డ నకు గల్లవానిపాలెం పెట్రోల్ బంక వెనుక 19.90 లక్షల రూపాయలతో సిమ్మెంట్ రోడ్డు కాలువలు, అగనంపూడి ప్రశాంతి నగర్ ఏరియాలో ప్రధానగెడ్డ లో 16 లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్‌నకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో వార్డు పెద్దలు నాయకులు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



**ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి , రాజ్యసభ సభ్యులు డా. వై వి సుబ్బారెడ్డి శనివారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుంటారు అని ఒక ప్రకటనలో తెలిపారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త**

## కొలువులు ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా ఉన్న ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల



పీఎం పాలెం/మాధవధార, మార్చి 2, ప్రభాతవార్త

కొలువులు ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా ఉన్న ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల మరొక మైలురాయిని దాటింది. 2020 సంవత్సరంలో డిప్లమో ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ (ప్లాస్టిక్స్ అండ్ పాలిమర్స్) విభాగంలో జాయిన్ అయినా ఏ.అనూష, వై.సంధ్య, టి.శ్రావణి, వై బంగారు భావన అనే విద్యార్థినిలు ఆదిత్య బిర్లా గ్రూపుకు సంబంధించిన ఆల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ, స్టాఫ్ ట్రైనీ జాబ్‌ను, సంవత్సరముకు నాలుగు లక్షల ప్యాకేజ్‌తో సంపాదించడంను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ, విభాగాధిపతులు డా.బి.వి.లక్ష్మణరావు, సి.హెచ్.జయప్రకాశ్ రెడ్డి, డి.దామోదర్, డా.ఎస్.ప్రశాంతి కుమారి తమ హర్షాన్ని వ్యక్తపరిచారు. మరెందరో విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని కొలువులు సాధించడంలో ముందడుగు వేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ అభిలాషించారు.

## శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం



యలమంచిలి, మార్చి 2, ప్రభాతవార్త

ప్రపంచ మానవాళి అభివృద్ధి కొరకు వన్యప్రాణుల ఆవశ్యకతను వివరిస్తూ వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రతీ సంవత్సరం మార్చి 3న నిర్వహించ బడే ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంను శనివారం ఉదయం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జంతు శాస్త్ర విభాగం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం వార్షిక దినోత్సవం అయినప్పటికీ ప్రపంచంలో వన్యప్రాణులు సంరక్షణ ప్రతీరోజు శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరించిపోతున్న జంతువులు, మొక్కలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అయిన డా.ఆడారి అర్జున అప్పారావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న మానవ అవసరాలు, వాతావరణ కాలుష్యం, జీవజాతులు, సహజవనరులు జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని, ఈ విధంగా జరిగితే ప్రకృతిలోని జీవుల మధ్య సమతుల్యత లోపించి మిగిలిన జీవులు కూడా అంతరించి పోయే అవకాశం ఉందని, మానవ జాతి మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుందని, అందువలన వన్యప్రాణుల పరిరక్షణలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జంతు శాస్త్ర ఉపన్యాసకులు కే.సుజాత, జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారి వి.చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో అత్యధికంగా విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో అవసరమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్ అన్నారు. శనివారం విశాఖ సిటీ పోలీసు విభాగ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారుల నుండి మార్చ్ ఫాస్ట్ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నారు. రక్తపోటు, హిమోగ్లోబిన్ స్థాయి, బరువు, కొలెస్ట్రాల్ స్థాయిలను ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. క్రీడలు మన సంస్కృతిలో ఉండాలి, ఫిజికల్ ఫిట్‌నెస్ ప్రాముఖ్యత ఏమిటో అందరికీ తెలుసునని అన్నారు. విశాఖ పోలీస్ విభాగంలో పరవాడ కృష్ణ లాంటి కానిస్టేబుల్, పలుమార్లు అంతర్జాతీయ స్థాయిలో ఐరన్ మ్యాన్ టైటిల్ గెలుచుకోవడం జరిగిందన్నారు. అలాగే యోగాలో ఒక మహిళా సీఐ పలు టైటిల్స్ గెలుచుకున్నారన్నారు. అయితే ఈ స్పోర్ట్స్‌మీట్ ముఖ్యమైన సందేశం ఉద్యోగం, కుటుంబంతో పాటూ ఫిట్‌నెస్ సంస్కృతిని అలవరుచుకోవడం జరిగిందని తెలిపారు. పోటీలలో ఉత్తమంగా గెలవాలని, ఓడిపోయిన వారు బాధ పడకూడదన్నారు. వారు తిరిగి ప్రయత్నించ వచ్చనీ, తదుపరి గెలువవచ్చని తెలిపారు. చాలా తక్కువ నోటీసులో ఇంత అద్భుతమైన ఫంక్షన్‌ను ఏర్పాటు చేసిన ఏఆర్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. జాయింట్ సీ.పీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలు ప్రతీ మనిషికి మానసికముగా, శారీరకంగా ఎంతో ముఖ్య ఆవశ్యకమన్నారు. అందులోనూ పోలీసులకు మరింత ప్రధానమని, అందరూ ఈ ఏన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో పాల్గొని తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలనీ తెలిపారు. నగర ఆర్మడ్ రిజర్వ్ మైదానంలో మూడు రోజులు పాటూ నిర్వహించనున్న ఈ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మొత్తం 10 టీమ్‌లు పాల్గొంటున్నాయి. మొదటగా 800 మీటర్స్ (పురు షులు) పోటీలను సీపీ ఇతర ఉన్నాధికారులతో కలిసి ప్రారంభించారు, క్రైమ్ డి.సి.పిచే 800 మీటర్స్ (మహిళలు) ప్రారంభించి, విజేతలకు పతకాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో డి.సి.పి-1 వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-2 ఎం.సత్తిబాబు, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకటరత్నం, ఏ.డీ.సి.పిలు, ఏ.సి.పిలు, సీఐలు, ఆర్.ఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి
## ఐఓసీఎల్ కంపెనీ ముందుకు రావడం మంచి పరిణామం
### ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు



యలమంచిలి, మార్చి 2,ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి ఐఓసీఎల్ కంపెనీ ముందుకు రావడం మంచి పరిణామం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. అచ్యుతాపురం ఏపీఎస్ఈ జెడ్‌లోని ఇండియన్ ఆయిల్ కంపెనీ నందు వర్చువల్గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అచ్చుతాపురం ఆంధ్రప్రదేశ్ పైప్‌లైన్ టెర్మినల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో సుమారు రూ.26 లక్షలతో కొనుగోలు చేసిన జెసిబిని యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికిగాను ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్, ఐఓసిఎల్ కంపెనీలు సిఎస్ఆర్ నిధులతో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి చేయడం చాలా మంచి పరిమాణం అని మా నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కంపెనీలకు ఏ అవసరం వచ్చినా ఎల్లవేళలా మీకు నా సహకారం వుంటుందని అన్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీకి జెసిబిని ఇవ్వడం ద్వారా పట్టణంలో ప్రధానంగా యానాద్రి కాలువ పుడికతీతకు చాలా ఉపయోగపరంగా ఉంటుందని దీనివల్ల మున్సిపాలిటీలోని ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఓసిఎల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నిండైన జీవితానికి రెండు చుక్కలు
### పల్స్ పోలియో విజయవంతం చేయాలి : డా.శ్యాంకుమార్

గొలుగొండ, మార్చి 2, ప్రభాతవార్త

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆశా వర్కర్లకు గొలుగొండ వైద్యాధికారి డా.శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ ఆదివారం ఉదయం 7గం.ల నుండి సాయంత్రం వరకు అన్ని ప్రాధాన్యత కేంద్రాల వద్ద ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పుగా ఇప్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే మండలంలో మూడు పిహెచ్‌ల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, ఇటికల బట్టీల వద్ద, గ్రామ సచివాలయాలు తోపాటు స్థానికంగా ప్రాధాన్యత కలిగిన ప్రదేశాల్లో ప్రతిగ్రామంలో పోలియో చుక్కలు పంపిణీ ఉంటుందన్నారు. తల్లిదండ్రులు గమనించి స్థానికంగా ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు పోలియో చుక్కలు ఇప్పించాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా స్థానికంగా సహకరించి కార్యక్రమాన్ని 100శాతం పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. మండలంలో మూడు వేలకు పైగా ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు ఉన్నారని వారందరికీ తప్పగా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని డా.శ్యామ్‌కుమార్ తెలిపారు.

## 5న మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటన
### టీడీపీ బీసీ పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు

మునగపాక, మార్చి 2, ప్రభాతవార్త



ఈనెల 5న మంగళగిరిలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటించ నున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల తరువాత ఏర్పడబోయే తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ కూటమి ప్రభుత్వంలో జగన్ బీసీలకు చేస్తున్న అన్యాయాలు, రిజర్వేషన్లు కోత, ఉపాధి ఉద్యోగ అవకాశాలు విషయంలో తీసుకోవలసిన చర్యలు, అదేవిధంగా బీసీలకు రక్షణ చట్టం అమలు మొదలగు అంశాలపై బీసీ నేతలతో సమాలోచనలు జరిపి చంద్రబాబు నాయుడు ప్రకటించనున్నారని బీసీ విభాగం సీనియర్ నాయకులు గుడాల సత్యనారాయణ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఈ సమావేశానికి అధికసంఖ్యలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నేతలు పాల్గొంటున్నారని గుడాల సత్యనారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ పార్లమెంట్ అధ్యక్షులు గింజాలా లక్ష్మణరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, రాష్ట్ర బీసీసంఘం ఉపాధ్యాయురాలు నాయకురాలు పెదపాటి కళ్యాణి, జిల్లా కన్వీనర్ బత్తుల లక్ష్మి, జిల్లా యాదవ్ కన్వీనర్ సబ్బి శ్రీనివాసరావు, పార్లమెంట్ డైరెక్టర్ దాడి శ్రీనివాస్, కె.సత్యవాణి పాల్గొన్నారు.

## ప్రజా పోరాటంతో అనకాపల్లి -అచ్చుతాపురం రోడ్డు పునర్నిర్మాణం
### పోరాటంలో పాల్గొన్న ప్రజలందరికీ అఖిలపక్షల తరపున ధన్యవాదాలు
### -నిధులు మంజూరు అయేలా కృషి చేసిన ఎమ్మెల్యే కన్నబాబుకి ధన్యవాదాలు



మునగపాక, మార్చి 2, ప్రభాతవార్త

అనకాపల్లి బైపాస్ నుండి అచ్యుతాపురం వరకు రోడ్డు పునర్నిర్మాణం చేయాలనే ప్రజా పోరాటంతో రోడ్డు పనులు ప్రారంభమయని, ఇది ప్రజా విజయమని ఈ పోరాటంలో పాల్గొన్న ప్రజలకీ, పార్టీలకు, ప్రజా సంఘాలకు అఖిలపక్ష పోరాట కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. శనివారం మునగపాకలోని అచ్చుతాపురం, మునగపాక మండలాలకు సంబంధించిన అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు మునగపాక కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద సమావేశంమై ఈ పోరాట ఫలితంగా ఫిబ్రవరి 29న స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ కాంద్రేగుల రామ సదాశివరావు మాట్లాడుతూ 6కోట్ల 50 లక్షల నిధులతో వి.ఎం.ఆర్.డి (ఉడా) ఆధ్వర్యంలో పనులు ప్రారంభం కావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి రోడ్డు విస్తరణ పేరుతో అత్యంత అధ్వాన్నంగా తయారైన రోడ్డుతో ప్రజలంతా నరకం చూశారన్నారు. రోజూ వేలాది భారీ వాహనాలు రాకపోకలతో నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రజలను ఇతర పక్షాలను భాగస్వామ్యం చేసి అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండలాలతో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి అఖిలపక్ష పోరాట కమిటీని ఏర్పాటు చేసింది.ఫిబ్రవరి 12న బైపాస్ నుండి అచ్యుతాపురం వరకు భారీ మానవహారాన్ని నిర్వహించడమైనదన్నారు. దీనిలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారన్నారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చంనాయుడు మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులను గమనంలో తీసుకొని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవతో రోడ్డు పునర్నిర్మాణానికి నిధులు రాబట్టారన్నారు. ఈ రోడ్డులో భారీ వాహనాలు రాకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం అచ్చుతాపురం మండల నాయకులు కర్రి అప్పారావు, మునగపాక సిపిఎం నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశురామ్, తెలుగుదేశం నాయకులు మద్దాల కృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు పాలపల్లి రామ్మోహన్‌రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు, టెక్కలి జగ్గ అప్పారావు, ఆళ్ల సూరిబాబు, శరగడం శివ బాపునాయుడు, యల్లపు గోవింద, ఆడారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే విజయం సాధించవచ్చు : సిఐ కాంతికుమార్

నర్సీపట్నం, మార్చి 2, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే విజయం సాధించవచ్చునని నర్సీపట్నం టౌన్ సిఐ కాంతి కుమార్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సి పాలిటీలో పెదబొడ్డేపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో 9,10 తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐ ఎలా చదవాలి, సమాజంలో ఎలా జీవించాలనే విషయాలపై చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్కూల్ చైర్మన్ బేతిరెడ్డి విజయ్ కుమార్‌కు స్కూలు యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్కూలు యాజమాన్యం స్కూల్ కమిటీ సిఐను ఘనంగా సన్మానించారు. స్కూలు ఉపాధ్యాయు లు ఊడి అప్పారావు, అల్లు అప్పారావు, బాబీ మాస్టర్, ప్రభాకర్, ఫ్రాన్సిస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 33 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందజేత



నర్సీపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన 33 మంది లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి ఆధ్వర్యంలో శనివారం టిడ్కో గఅహాలను అప్పగించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ వైసీపీ హయాంలోనే పేదల సొంతింటి కళ సాకారమైందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, యూత్ అధ్యక్షుడు దనిమిరెడ్డి ప్రసాద్, పలువురు నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



నర్సీపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-2025 విద్యాసం వత్సరంకు సంబంధించి 6వ తరగతి ప్రవేశా నికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. దీని కోసం ఈ నెల 31వ తేదీ వరకు ఏపిఎంఎస్.ఏపి.జీవోవి. ఇన్‌లో అప్లై చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న పాఠశాల వద్ద పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెట్టుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



నర్సీపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోలుగుంట పిహెచ్సి వైద్యాధికారి కె.ధనలక్ష్మీ, ఈఎన్ వైద్యులు డా.ఎస్.స్వాతి, అర్థోపెడిక్ అసిస్టెంట్ డా.కరుణ కుమారి, అట్తో ఎ.హనుతేజలు గ్రామస్థులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, నాయకులు ఇన్నం రమణ, మాపూరి రాజుబాబు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 3న పాడేరులో వైసిపీ నియోజకవర్గ స్థాయి క్యాడర్ సమావేశం

పాడేరు, మార్చి2, ప్రభాతవార్త

ఈ నెల 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో పాడేరు నియోజకవర్గ స్థాయి క్యాడర్ సమావేశం జరగనుందని వైసిపీ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలిపారు. ఈ సమావేశానికి రీజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరుకానున్నారన్నారు. కావునా ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ అండ్ వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు వైసీపీ పార్టీ అన్ని విభాగాల రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు, జేసిఎస్ కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని సమన్వయకర్త ఎం.విశ్వేశ్వరరాజు కోరారు.


## బజాజ్ డిస్కవర్ మోటారు బైక్ వేలం : డిఎఫ్ఓ కె.వినోద్ కుమార్

పాడేరు,మార్చి2,ప్రభాతవార్త

ఈనెల 7న బజాజ్ డిస్కవర్ మోటారు బైక్ వేలంలో విక్రయిస్తున్నామని పాడేరు డి.ఎఫ్.ఓ, కె.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 2022 మే 6న ఎనిమిది కేజీల శ్రీగంధం ముక్కలను అక్రమంగా రవాణా చేస్తున్న బైకును పెదబయలు రేంజ్ పరిధిలో అరడకోట బీటు పరిధిలో గంపరాయి గ్రామ సరిహద్దులో ఎపి 31బిక్యూ 9785 డిస్కవర్ 125 సిసి మోటారు బైకును అదుపులోకి తీసుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సదరు వాహనాన్ని వేలం వేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు 9440648260 కార్యాలయపు పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ వెబ్‌సైట్లో తొలగించిన గిరిజన ఉపకులాలను పున్నరుద్ధరణ చేయాలి
### పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి : టిడిపి డివిజన్ నాయకులు పాంగి, పాండురంగ స్వామి

పాడేరు, మార్చి2, ప్రభాతవార్త



ప్రభుత్వ వెబ్‌సైట్‌లో తొలగించిన గిరిజన ఉపకులాలైన వాల్మీకి గొడ కులాలను పునరుద్ధరణ కోరుతూ అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్‌కు టిడిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వ వెబ్‌సైట్ నుంచి గిరిజన ఉపకులలైన వాల్మీకి గొడ కులాలను ప్రభుత్వ వెబ్బైట్ నుంచి తొలగించడం చాలా దుర్మార్గమని వైసిపి ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని వెబ్‌సైట్‌లో ఉప కులాలు లేకపోవడం వల్ల కనీసం కులా ధృవీకరణ పత్రం తీసుకోవడానికి ఆయా కులాల వారు అనేక ఇబ్బందులు గురవుతున్నారని గతంలో కూడా వైసీపీ ప్రభుత్వం భగత, వాల్మీకి, మాలి, కమ్మర కులాలను వెబ్బైట్ నుంచి తొలగించి గిరిజనులకు ఆందోళనకు గురి చేసిందని ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఎవరైతే గిరిజన ఉపకులాలను తొలగించారు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం వైసీపీ ప్రభుత్వం చేస్తుందని వెబ్‌సైట్‌లో వాల్మీకి గొడు కులాలను పునరుద్ధరణ చెయ్యకపోతే ఆందోళనకు పిలిపిస్తామని అలాగే పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పెరాల్సిస్ పేషంట్లను బయట నుంచి మందులు తెచ్చుకోవాలని డాక్టర్లు చెప్పడం చాలా దుర్మార్గమని పాడేరు ఆసుపత్రిలో పేదలకు వైద్యం అందుతున్న తీరును సమీక్షించాలని జిల్లా కలెక్టర్‌కు కోరామని టిడిపి నాయకులు పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, రూడీ త్రినాథ్, జంపరంగి తిరుపతిరావు, ఆగతబిడి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవి ఎంలు పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు
### అరకు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, మార్చి2, ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి కేటాయించిన స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాలులను శనివారం పీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఈవిఎంలు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ కౌంటర్లు, ఫుడ్ కౌంటర్లు ఎక్కడెక్కడ ఏవిధంగా ఏర్పాటు చేయాలో సూచించారు. డిస్ట్రిబ్యూషన్లకు మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. డిగ్రీ కళాశాల మైదానంలో పూర్తిగా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పక్కాగా బారికేడింగ్ నిర్మించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, ఈవిఎంలు తరలించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. రిసెప్షన్ సెంటర్ ఏవిధంగా ఏర్పాటు చేయాలో సూచించారు. కౌంటింగ్ సిబ్బంది, పోలిటికల్ పార్టీల ఏజెంట్లుకు ప్రత్యేకంగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, అరకు తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డి.ఇ.అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికల ప్రశాంత నిర్వహణకు అన్ని పార్టీల వారు సహకరించండి
### పోలింగ్ సిబ్బందికి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు : కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ సునీత

పాడేరు, మార్చి2, ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయసునీత విజ్ఞప్తి చేశారు. శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ జిల్లాలో 1021 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఎటువంటి మార్పు ఉండబోదని, ఐతే 21 కేంద్రాల పేరు మార్పును గుర్తించడం జరిగిందని, అదే ప్రాంతంలో లొకేషన్ చేంజ్ లేదా సరిపడా వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. మూడు నియోజకవర్గాలకు మూడు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అరకు నియోజకవర్గంలో అరకు తహశీల్దార్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాడేరు నియోజకవర్గంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రెసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో రంపచోడవరం బాయ్స్ ఆశ్రమ పాటశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, తలారిసింగి (పాడేరు) ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఆయా కేంద్రాలలో అరకు పార్లమెంటరీలోని అసెంబ్లీ సిగ్మెంట్ల కౌంటింగ్ కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలింగ్, కౌంటింగ్ బృందాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జనవరి 22న తుది జాబితా ప్రచురణ నాటికి 7,61,255 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం జరుగుతున్న సవరణలు, కొత్తగా నమోదైన ఓటర్లు సోమవారం నాటికి నాలుగువేల వరకు పెరిగాయని, మరో రెండు వేల ఓటర్లు పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. తొలగింపులకు మాత్రం ఎన్నికల కమిషన్ అనుమతి పొందాల్సి ఉందన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ జారీ చేస్తున్న ఆదేశాలను అనుసరించి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల సరళి, నామినేషన్ ప్రక్రియ, దరఖాస్తు పూరించటం, పరిశీలన, ఉపసంహరణ, కౌంటింగ్ తదితర అంశాలపై ఒక వర్క్ షాప్ నిర్వహించి అవగాహన కల్పిస్తామని, ఈ అవకాశాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి బి.పద్మావతి, కాంగ్రెస్ పార్టీ తరుపున కే. బాలకృష్ణ, సిపిఐఎం తరుపున ఎల్.సుందరరావు, బిజెపి తరుపున కే. ఆనంద రావు, వైఎస్ఆర్ సిపి తరుపున ఎస్.మంగ్లన్న దొర, టిడిపి తరుపున జి. శివకుమార్, బీఎస్పి తరుపున ఎం.పండన్న, ఆప్ తరుపున ఎం.వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా నూతన డిఆర్ఓగా పద్మావతి బాధ్యతలు స్వీకరణ



పాడేరు, మార్చి2, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా బి.పద్మావతి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇక్కడకు రాకముందు శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ న్యూక్లియర్ ప్లాంట్ భూసేకరణ ప్రత్యక ఉప కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం డిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణమూర్తిని ఆమె స్థానంలో ప్రత్యేక ఉప కలెక్టర్‌గా బదిలీ చేశారు. పద్మావతి తన శిక్షణా కాలం పూర్తైన తరువాత 1995లో రెవెన్యూ పర్యవేక్షకులుగా, ఉప తహశీల్దార్‌గా, తహశీల్దార్‌గా, రాజీవ్ విద్యా మిషన్ ప్రాజెక్ట్ అధికారిగా, మైనారిటీ సంక్షేమ అధికారిగా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిగా రాష్ట్రంలోని అనేక జిల్లాలలో విధులు నిర్వర్తించారు. అనంతరం అనకాపల్లి రెవెన్యూ డివిజినల్ అధికారిగా నాలుగు సంవత్సరాలు పని చేసారు. ప్రస్తుతం అల్లూరి జిల్లాకు డిఆర్ఓగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపధ్యంలో ఆమె శుక్రవారం ఐటిడిఎలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలసి జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు.



## చిరు ధాన్యాలు, పసుపుతో అధిక ఆదాయం

పాడేరు, మార్చి2, ప్రభాతవార్త

చిరు ధాన్యాలు, పసుపు విలువ ఆధారిత ఉత్పత్తులతో అధిక ఆదాయం పొందవచ్చని నాబార్డ్ డీడీఎం సంతోష్ తెలిపారు. స్మైల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వంజంగి పంచాయితీ కొత్తవలస, బొర్రా మామిడి గ్రామాలలో నాబార్డ్ వారి సహకారంతో మహిళలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ చిరు ధాన్యాలను, పసుపును ప్రాసెస్ చేయకపోవడం వలన వాటి ధర తక్కువై రైతులకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. విలువ హెచ్చింపు చేయడం వల్ల క్వాలిటీ, గ్రేడింగ్, మార్కెటింగ్‌పై అవగాహనతో అదనపు ఆదాయం సంపాదించవచ్చు అని మహిళలకు సూచించారు. బీసీటీ కేవీకే నుండి వచ్చిన హోం సైన్స్ దివ్య, సుధ మాట్లాడుతూ చిరుధాన్యాలు ప్రాముఖ్యత, సంస్థ రైతుల జీవనోపాధిని పెంపొందించడానికి నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను వివరిం చారు. ఒక్క గ్రామము నుండి 30 మంది మహిళలకు ప్రాసెసింగ్ చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయ డానికి కావలసిన సదుపాయం కల్పిస్తామని స్మైల్ సంస్థ డైరెక్టర్ మురళి తెలిపారు. చిరుధాన్యాలతో ఇడ్లీ, దోశ, పకోడీ, కిచిడి, న్యూట్రీ మిక్స్, జంతికలు, ఇతర వంటకాలపై శిక్షణ ఇచ్చారు. పసుపు పొడి ప్రాసెస్ చేయడం, పసుపు పచ్చడి, పసుపుతో హల్వా వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం 15 రోజులు వరకు పై రెండు గ్రామాలలో నిర్వహించి మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం స్మైల్ సంస్థ డైరెక్టర్, ప్రతినిధులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఖాళీ అవుతున్న వైసీపీ
### నర్సీపట్నంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, 100 మంది కార్యకర్తలకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన అయ్యన్న

విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి రాష్ట్రప్రజలను మోసం చేస్తూ జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నంలో సుమారు 100 మంది టీడీపీలో చేరే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన పార్టీలో చేరే వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీసం పేదవారికి ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇల్లులు ఇచ్చినా కొంత వరకు పేదల సొంత ఇంటి కల నెరవేరేదని ఆయన తెలిపారు. రుణమాఫీలు చేస్తానని ఇప్పటి వరకు అతీగతి లేదని పెరుగుతున్న ధరలతో పాటు కనీసం రాబడి లేకపోవడంతో పేదవారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంట్లోకి దిగకుండానే 90వేల వడ్డీ అయ్యిందని ఒక్కొక్కరికి రెండు, మూడు నెలల్లో జైలుకు పోయేవాడని మద్యంపై 25 ఏళ్లు తీర్చేలా వేల కోట్లు అప్పులు తెచ్చా దన్నారు. ఆస్పత్రిలో జనరేటర్లో ఆయిల్ పోసేందుకు డబ్బుల్లేని దుస్థితి ఉందని నర్సీపట్నం అభివృద్ధి మీద ఎమ్మెల్యే చర్చకు సిద్ధమా...? దమ్ముంటే రా.. ఒకే వేదికపై మాట్లాడుకుందామని ఆయన అన్నారు.

## వేర్వేరు కేసుల్లో యువకుడు, యువతి అదృశ్యం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర కంచరపాలెం పరిధిలో వేరువేరు కేసుల్లో యువకుడు, యువతి అదృశ్యం అయ్యారు. పోలీసుల సమాచారం మేరకు స్థానిక అయ్యప్ప నగర్‌లో నివాసం ఉంటున్న చుక్కా వెంకటేష్(27) బీటెక్ ఇంజనీరింగ్ చదువుకున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 25న మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఇంటి దగ్గర నుండి కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా వెంకటేష్ అదృశ్యం అయ్యాడు. ఆ విధంగా అదృశ్యం అయినా వెంకటేష్ రాత్రి అయిన ఇంటికి చేరకపో వడంతో అతను కోసం కుటుంబ సభ్యులు బంధువులు ఇళ్ళ వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బి.సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే బిలాయి ప్రాంతానికి చెందిన ఎస్ జ్యోతికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు కంచరపాలెం ప్రాంతానికి చెందిన యువకునితో వివాహం జరిగింది. రెండో కుమార్తె రోహిణి(20) ఐటిఐ చదువుతోంది. ఇదిలా ఉండగా గత నెల 26న తల్లిజ్యోతి, కుమారుడు, కుమార్తె రోహిణితో కలిసి రామ్మూర్తి పంతులు పేటలోని సోదరుని వద్దకు వెళ్లారు. ఈ తరుణంలో మేడ మీద బట్టలు ఆరబెట్టి వస్తానని రోహిణి వెళ్లి కనిపించకుండా పోయింది. దీంతో ఆమె కోసం చుట్టుపక్కల బంధువుల ఇళ్ల వద్ద గాలించిన ఆచూకీ తెలియలేదు. ఈ మేరకు తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కంచరపాలెం హెడ్ కానిస్టేబుల్ ప్రకాశరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 'సరిపోదా శనివారం' రిలీజ్ డేట్

నాచురల్ స్టార్ నాని , టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా మూవీ సరిపోదా శనివారం.. చిత్రంలో నాని మునుపెన్నడూ కన్పించని యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో అలరించనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాయ్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. ఇటీవల విడుదలైన



టీజర్‌కు మంచిస్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ ఈచిత్రాన్ని ఆగస్టు 29న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్‌చేశారు.. హీరో నాని పిడికిలి బిగించి మరో చేత్తో రౌడీని పట్టుకున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది.. ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్..ఎస్‌జె సూర్య కీలకపాత్రలో నటిస్తునాననరు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ పాన్‌ఇండియా మూవీ తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# నితిన్ 'రాబిన్‌హుడ్'.. సంగతులు

హీరో నితిన్ తనకు బ్లాక్‌బస్టర్ 'భీష్మ'ను అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న చిత్రం 'రాబిన్‌హుడ్'.. ఈచిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్‌లో అలరించనున్నారు.. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న హ్యూమర్స్ యాక్షన్ అడ్వెంచర్‌లో నితిన్ దొంగగా నటిస్తున్నారు..



కొద్ది రోజు క్రితం విడుదల చేసిన క్యారెక్టర్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. వెంకీ కుడు ముల , నితిన్ పాత్రను చాలా డిఫ రెంట్‌గా ప్రజెంట్ చేస్తున్నారు. పాత్ర సీరియస్‌గా కన్పించినా, అతని యాక్షన్స్ ఫన్ క్రియేట్ అవుతుంది. తాజాగా ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్‌ను ప్రారంభించారు. ఎపుడూ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చే రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రెస్టింగ్‌గా డిజైన్ చేశారు. ఇంటర్వెల్‌లో రానున్న ఈ యాక్షన్ సక్వెన్స్ కోసం వారు స్పె షల్ కేర్ తీసుకుం టున్నారు.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈచిత్రా నికి అత్యున్నత సాంకేతిక నిపు ణులు పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లో నటి స్తున్నారు.

# కావాలని ఇలాంటి పాత్రలను ఎంచుకోలేదు: ఇమ్రాన్ హష్మీ..



షోటైమ్‌లో ఇమ్రాన్ హష్మీ తన యాంటీ హీరో పాత్రలను పోషించటంలో నిల కడగా రాణించారు. ఆయన రఘు ఖన్నా పాత్రలో పూర్తిగా లీనమయ్యారు.. హాట్‌స్టార్ స్పెషల్స్ షోటైమ్ మార్చి8 నుంచి ప్రత్యేకగా డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారంకానుందని తెలిపారు. దీనిపై ఇమ్రాన్ హష్మీమాట్లాడారు.. నేను పూర్తిగా క్లీన్ అని, నీతివంతమైన పాత్రను పోషించగలనని నేను నమ్మను అని అన్నారు. కనీసం నా స్క్రీన్ ఇమేజ్‌ను బట్టికాదు.. అందులో కొంత భాగం నేను కన్పించే తీరు వల్ల కావచ్చు అని అన్నారు. ప్రజలు నా గురించి కుట్ర లేదా, మోసపూరిత భావాన్ని ఫీల్ అవుతారని, నా మొదటి చిత్రం నుంచి నేను కావాలని ఈ పాత్రను ఎంచుకోలేదని అన్నారు. నా కెరీర్ ప్రారంభంలో అలాంటి పాత్రలకు అవకాశాలు వచ్చా యని, ఆదశలో ఎవ్వరూ కూడ సెలెక్టివ్‌గా ఉండలేదన్నారు. నాకు అందిన అవకాశాలను నేను ఉత్త మంగా ఉపయోగించు కుంటు న్నానని, కాలక్రమేణా ప్రేక్షకులు నన్ను గ్రేషేడ్స్ ఉన్న పాత్రల్లో ఆదరించారని అన్నారు. ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా దర్శకత్వం వహించిన ఈ ధారా వాహికలో మౌనిరాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రియాశరణ్, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా కీలకపాత్రల్లో నటించారు.

## శ్రీవిష్ణుచే ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'

# ఫస్ట్ లిరికల్ సాంగ్

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆరంభం' ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్‌వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఆరంభంసినిమా నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్ అనగా అనగా... యంగ్ హీరో శ్రీవిష్ణు రిలీజ్ చేశారు. అనంతరం మాట్లాడారు.. టీజర్, ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను చూశానని, చాలా బాగుందన్నారు. ఫ్రెష్‌గా అన్పించిందన్నారు. ఈ మూవీ నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేయటం చాలా హ్యాపీగా ఉంద ని, ప్రేక్షకులకు ఈచిత్రం నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. అనగా అనగా.. పాటకు స్వరూప్ గోలి లిరిక్స్ అందించారు.. ఎస్‌పి చరణ్ ఆలపించారు.. సింజిత్ ఎర్రమిల్ల క్యాచీ ట్యూన్‌తో పాటను కంపోజ్ చేశారు. ఒక ఊరి నేపథ్యంగా ఆహ్లాదకరంగా ఈ పాటసాగింది.. త్వరలో ఈసినిమాను రిలీజ్ చేయనున్నారు.




# బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివ కందుకూరి హీరోగా నటించిన యూనికన క్రైమ్‌థ్రిల్లర్ 'భూతద్దం భాస్కర నారాయణ'. స్నేహాల్, శశిధర్,కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిం చారు.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్‌తోరూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మార్చి 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అన్ని వర్గాల ప్రేక్షకులను అందించి థ్రిల్లింగ్ ప్యాక్డ్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందు కుంది.. ఈనేపథ్యంలోయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహిం చింది.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, సినిమా స్టార్ట్‌చేసినపుడు సినిమా భాగా వస్తే చాలు అని అనుకున్నామని, తర్వాత ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులకు రీచ్ అయితే చాలనుకున్నా మని తెలిపారు. అన్నిటికి మంచి ఒక మంచి హిట్ కొడితే బాగుండు అని కోరిక లోపల ఉండేదని, మా టీం అందరి కోరిక బలంగా ఉందన్నారు. మేం అనుకున్న హిట్ ఈసినిమాతో అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. మాకు ఇంత బ్లాక్‌బస్టర్ ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. అద్భుతమైన రివ్యూలు వచ్చాయన్నారు. ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నా రని, వారికి ఇవ్వాల్సిన విజువల్స్ ఎక్స్‌పీరియన్స్ ఈసినిమాతో



ఇవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారని, మంచి కంటెంట్‌ఉన్న చిత్రాలనుప్రేక్షకులు ఎక్కడ ఉన్నా అయినా ప్రోత్సహిస్తారు అనే విషయాన్ని ఈచిత్రం రుజువు చేసిందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రాశీసింగ్, దర్శకుడు పురుషోత్తం రాజ్, రాజ్ కందుకూరి, నిర్మాతలు స్నేహాల్, శశిధర్ తదితరులు మాట్లాడారు.





న్యూ ఫోటో లుక్: సమంత రూత్ ప్రభు

# 'ప్రేక్షకుల వల్లే ఈ విజయం సాధ్యమైంది

## 'హనుమాన్' 50రోజుల వేడుకలో హీరో తేజ సజ్జా

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజి నల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... యంగ్ హీరో తేజ సజ్జా హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈచిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరించారు. రికార్డుబ్రేక్ కలెక్షన్లు రాబట్టుకుంది.. ఈసందర్భంగా 50 రోజుల వేడుకను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ, 50 రోజుల పండగ చూసి చాలా కాలమైందన్నారు. అది హనుమాన్‌కు జరగటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు పనిచేసిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. సక్సెస్‌ఫుల్ సినిమా ఇండ్రస్టీలోని చాలా మంది జీవితాలను మారుస్తుందని అన్నారు. అందుకే



సినిమా వేడుక చాలా ముఖ్యమని తెలిపారు.. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబో యే చిత్రాలకు హనుమాన్ విజయం గట్టిపునాది వేసిందని తెలిపారు. హీరో తేజ సజ్జా మాట్లా డుతూ, ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. వారి వల్లే ఈ అద్భుత విజయం సాధ్యపడిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాతనిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ,చాలా రోజుల తర్వాత 50 రోజుల వేడుక హనుమాన్‌తో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూని వర్స్ నుంచి ఇంకా అద్భుతమైన చిత్రాలు రాబోతున్నాయని తెలిపారు. తేజ చాలా నమ్మ కంతో అంకితభావంతో సినిమా చేశారని అన్నారు. అనంతరం జ్ఞాపికలను ప్రదానం చేశారు.

**మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'గామి' విద్యాధర్ కాగిత దర్శకుడు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీస్ నిర్మించిన ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్.. ఈసినిమాకు క్లౌజ్‌ఫండ్ చేశారు. వి.సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో హీరో విశ్వక్‌సేన్ మీడియాతో మాట్లాడారు..**

**గామి జర్నీ ఎపుడు స్టార్ట్ అయ్యింది?**

దర్శకుడు విద్యాధర్... నేను చేసిన 'వెళ్లిపోదామా' చూసి సంప్రదించారు. అప్పటికే ఈ నగరానికి ఏమైంది. రిలీజ్ కాలేదు.. తను కథ చాలా పెద్ద కాన్వాయ్‌లో కథ రాసుకున్నారు.. తను ఆ కథను తీయగలడనే నమ్మకంతో ప్రాజెక్టులోకి వెళ్లాను. ఈ సినిమాకు ఐదేళ్లు పడుతుందని నాకు ముందే తెలుసు.. ఒకవేళ ఏడాదిలో తియాలనుకుంటే వందకోట్ల పైగా బడ్జెట్ అవుతుంది.. వారణాసి, కుంభమేళలోగొరిల్లా షూట్ చేయగలిగాం... అలా బడ్జెట్ కలిసివచ్చింది.. సమమయే దీనికి పెద్దపెట్టుబడి.. ఇది ఎపుడొచ్చినా కొత్తగా

# నిజంగా అఘోరా అనుకుని దానాలు చేశారు..



ఉండే సినిమా. ఈ తరహాలో ఇప్పటి వరక ఎవరూ తీయలేదు..

**అప్పటికీ ఇప్పటికీ మీ ఇమేజ్‌లోమార్పు వచ్చింది.. ఏమైనా మార్పులు చేశారా?**

అలాచేస్తే సినిమా చెడిపోతుంది.. మా టీంలో ఆ సందేహాలు లేవు. ఆ మీటర్‌లో లెక్కలు వేసుకుని చేసిన సినిమా కాదు.

**దర్శకుడు విద్యాధర్ గురించి చెప్పండి?**

విద్యాధర్ షూటింగ్ ముందుస్రినకప్ప అంతా చదవాలని చెప్పాడు.. చదివాను..చాలా పెద్ద స్క్రిప్టు.. చదువుతున్నపుడే అసలు దీన్ని ఎలా తీయగలమనే భయం వేసింది.. ఈసినిమాకోసం దర్శకుడు ఓ మూడేళ్లు ముందుగానే ప్రీప్రొడక్షన్ వర్క్‌చేసుకున్నాడు.. తన ఆఫీసు అంతా ప్రిపరేషన్ ఉంటుంది... దాదాపు తొమ్మి దేళ్లు ఈ సినిమాతోనే వున్నాడు.. తను అనుకున్న సినిమాను అనుకున్నట్టు తీయా లంటే ఎలాంటి రిసెర్చ్ చేయాలో ముందుగానే చేసుకున్నాడు. ఈసినిమా టీం మొత్తం పదిశాతం అయితే 90 శాతం కష్టం దర్శకుడితే..

**'గామి' విశ్వక్‌సేన్ గేమ్‌ఛేంజర్ అంటున్నారు... కథ,మేకింగ్ పరంగా అనుకోవచ్చా?**

ప్రతిసినిమాకు ఒకలానే కష్టపడతా. ప్రాణం పెట్టి పనిచేస్తాను. గామికి ఎంత కష్టపడ్డానో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీకి కూడ అంతే కష్టపడ్డాను.ఈమూడూ గేమ్‌ఛేంజర్స్ గానే భావిస్తాను.

**అఘోరాగా కన్పించటానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?**

లుక్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.. 15 రోజులకు ముందే షూటింగ్ గురించి తెలిపాక మెల్లగా ఆ లుక్‌లోకి రావటానికి ప్రిపేర్ అయ్యేవాడిని . అఘోర పాత్ర కోసం దర్శకుడు కావాల్సిన రీసెర్చ్‌చేశాడు. కుంభమేళాలో అయితే కొన్ని లక్షల మంది అఘోరాలు ఉంటారు.. వారిలో కలిసి పోయి ఉండేవాడిని నా స్లయిల్‌లో ఎక్స్‌ప్లోర్ చేసుకుంటూ వెళ్లాను.. నిజంగా నేను అఘోరా అనుకుని చాలా మంది దానాలు చేశారు. ఈసినిమా ప్రతిరోజు ఒక సవాలే.. మైనస్ 30 డిగ్రీల్లో షూట్ చేశాం. కాళ్లు చేతులూ గడ్డలు కట్టేసేవి... నిజంగా అవి తలుచుకుంటే ఇంత రిస్క్‌చేశామా ?, అన్పిస్తుంది.. ఇపుడు చేయమంటే మాత్రం చేయను (నవ్వుతూ).

**మిగతా భాషల్లో సినిమాను విడుదల చేస్తున్నారా?**

ప్రస్తుతం తెలుగు రిలీజ్‌పై దృష్టిపెడుతున్నాం. సినిమాను పిసిఎక్స్ ఫార్మెట్‌లో రిలీజ్ చేస్తున్నాం.. మన దగ్గర నాలుగు స్క్రీన్స్ ఉన్నాయి. ఒక తెలుగుసినిమా ఈ ఫార్మాట్‌లో రావటం తొలిసారి.

# 'సేవ్ ది టైగర్స్ 2' ట్రైలర్

సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ సేవ్ ది టైగర్స్ సీజన్2 వచ్చేస్తోంది.. ఫస్ట్‌సీజన్ సేవ్ ది టైగర్స్ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకోవటంతోఈ సెకండ్‌సీజన్‌పై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడు తున్నాయి.. ఈనెల 15 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్ 2 స్ట్రీమింగ్ కాబోతోంది. మహి.వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం ఈ వెబ్‌సిరీస్‌ను క్రియేట్ చేశారు. అరుణ్ కొత్తపల్లి దర్శకత్వం వహించారు.. ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్యకృష్ణ, పావని, జోర్దార్ సుజాత, శ్రీకాంత్ అయ్యంగార్, గంగవ్వ తదితరులు నటించారు. ఈసిరీస్ ట్రైలర్‌ను శనివారం విడుదల చేశ్వారు.



మహి.వి.రాఘవ్ మాట్లాడుతూ, సెకండ్ సీజన్‌ను అనౌన్స్‌చేయటం ఆనందంగా ఉందన్నారు. ఫస్ట్ సీజన్‌కు మించిన హ్యూమర్, సస్పెన్స్, ఫన్‌ను ఈ సీజన్2లో మీకు అందించబోతున్నామని తెలిపారు. ట్రైలర్‌ను చూస్తే ఈ మూవీ మంచి ఫన్ రైడింగ్‌గా ఉంటూ హిలేరియస్‌గా సాగింద న్నారు. వైవాహిక జీవితంలో విసిగిపోయిన భర్తలుగా ప్రియదర్శి, అభి నవ్ గోమఠం, చైత న్య కృష్ణ మరోసారి తమ ప్రస్టేషన్‌తో నవ్వించారని అన్నారు. సంసారం లో ఒత్తిడి నుంచి రిలాక్స్‌కావటం కోసం ఈ ముగ్గురు చేసే ప్రయత్నాలు







హ్యూమరస్‌గా ఉన్నాయని తెలిపారు. భార్యలు కూడ తమ భర్తలకు బుద్ధి చెప్పే పనులు చేస్తుంటారని, ఈ క్రమంలోప్రియదర్శి అభినవ్, చైతన్య కృష్ణ.. ఈ ముగ్గురు హంసలేఖ మిస్సింగ్ కేసులో ఇరుకోనకవటంతో కథలో సస్పెన్స్ క్రియేట్ అవుతుం దన్నారు. హంసలేఖ ఎవరు, ఆమెతో వీళ్లు చేసిన ఫ్రెండ్‌షిప్ ఎక్కడికి దారితీసింది.. ఆ కేసు నుంచి వీల్లు ఎలా బయటపడ్డారు అనే సీన్స్‌తో సేవ్ ది టైగర్స్ 2 ట్రైలర్ ఇంట్రెస్టింగా సాగింది.

## ఇద్దరి మధ్య స్నేహం అలా మొదలై ఇలా..!.

శృంగవరపుకోట, మార్చి 2 ప్రభాతవార్త



గత ఎన్నికలు జరిగిన దాదాపు ఐదువేళ్ళు పూర్తి కావస్తోంది. అయిదేళ్లలో మూడేళ్లవరకు ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉండేది ఎక్కడికి వెళ్లినా ఇద్దరూ కలిసి వెళ్ళేవారు. పార్టీ కార్యక్రమాలను ఇద్దరూ కలిసి నిర్వహించేవారు. ఇద్దరు ఒకే మాట మాట మీద ఉండేవారు. ఒక్కొక్క సమయంలో ఇద్దరు ఒకే రకం దుస్తులు ధరించేవారు. రామలక్ష్మణులా ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. ఆకస్మాత్తుగా రెండేళ్ళు నుంచి వీరిద్దరి స్నేహం వీడిపోయింది. ఇక ఇద్దరు మధ్య అగ్గి బరాటా మొదలైంది. వారే ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు అసలు వీరిద్దరి మధ్య అగ్గి బరాటా ఎలా మొదలైందో విషయానికొస్తే రెండేళ్ళ క్రితం ఒక ఫ్లెక్సీ కారణంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు మొదలైనట్లు సమాచారం. ఎస్.కోట మండలంలో ఒక గ్రామంలో ఒక ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్సీ రఘురాజుతో ఆహ్వానించారు. అయితే అప్పుడు రఘురాజుకు ఎమ్మెల్సీ పదవి లేదు. రాష్ట్ర వైసిపి కార్యదర్శిగా ఆయన కొనసాగుతున్నారు. ఇక ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేసి అందులో రఘురాజు ఫోటోను పెట్టారు. ఫ్లెక్సీలో ఎమ్మెల్యే కడుబండి ఫోటో లేదు. అప్పటి నుంచి ఎమ్మెల్యే కడుబండికి, ఎమ్మెల్సీ రఘురాజులు మధ్య మనస్పర్థలు ఏర్పడినట్లు తెలుస్తోంది. అయితే మరి వీరిద్దరి మధ్య ఒక్క ఫ్లెక్సీ విషయంలోనా లేదా ఇతర ఏ కారణాలు ఏమైనా ఉన్నాయో గాని తరువాత ఇద్దరు మధ్య తారాస్థాయిలో విబేధాలు పొడచూపాయి. అప్పటి నుంచి వర్గ పోరు ప్రారంభమైంది. ఇక మండల జెసీఎస్ కన్వీనర్ పదవి విషయంలో వీరిద్దరి మధ్య ఆగాదం పోటు చేసుకుంది. గత రెండేళ్ళుగా వీరిద్దరి మధ్య వర్గ పోరాటాలు పెద్ద ఎత్తున పొడచేసుకున్నాయి. చివరకు రానున్న ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వద్దని ఒక వేళ ఆయనకు టికెట్ కేటాయిస్తే సహకరించమని ఇటు మంత్రి బొత్స, జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అటు ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డితో పాటు సీఎం జగన్ దృష్టికి ఎమ్మెల్సీ రఘురాజు తీసుకెళ్ళిన పరిస్థితి ఏర్పడింది. ఇది వీరిద్దరి మధ్య గత రెండేళ్ల వ్యవధిలో జరిగిన సంఘటనలని తెలుస్తోంది. మొత్తం చిన్న ఫ్లెక్సీ కారణంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య మొదలైన స్నేహం అలా మొదలై ఇలా ముగిసిందని చెప్పతప్పదు.

## ఆర్బికెలో ఈ క్రాప్ జాబితాలు పరిశీలన

పాచిపెంట, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని పాంచాలి, మాతుమూరు గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల్లో క్రాప్ లబ్ధిదారుల జాబితాలను నోటీసు బోర్డులో అంటించిన లబ్ధిదారుల పేర్లను మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు పరిశీలించారు. ఈ క్రాప్ సోషల్ ఆడిట్లో భాగంగా రైతుభరోసా కేంద్రాలు వద్ద ఈ క్రాప్ జాబితాను మార్చి ఒకటి నుంచి మూడవ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుందని ఈ క్రాప్ నమోదు పూర్తి పారదర్శకంగా జరగాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ గుంటూరు వారి ఆదేశాల మేరకు ఈ పంట నమోదు వివరాలను రైతుభరోసా కేంద్రాల వద్ద ప్రదర్శన జరుగుతుందని అలాగే రైతుల సమావేశాలు నిర్వహించి మార్చి 3 వ తేదీ వరకు ఈ పంటలో నమోదైన వివరాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. ఈ పంట జాబితాలో నమోదైన తప్పులను రైతుభరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న దరఖాస్తు ద్వారా తప్పులను సరిదిద్దుకునే అవకాశం మార్చి 5వ తేదీ వరకు సవరించిన తుది జాబితాను మార్చి 8వ తేదీన రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## ఈ క్రాప్లో తప్పుల సవరణ

బలిజిపేట, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలో వంతరం గ్రామంలో ఈ క్రాప్ తప్పులు సవరణకు చివరి అవకాశం కల్పిస్తూ రైతుభరోసా కేంద్రంలో మండల అగ్రికల్చర్ అధికారి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2023-24 రబీ సీజన్లో ఈ క్రాప్లో నమోదైన పంటల వివరాలను విధిగా రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శించబడిన గ్రామ సభలు నిర్వహించే వివరాలను చదివి రైతులకు వినిపించాలని వ్యవసాయాధికారి ఎం.శ్రావణ్కుమార్ నాయుడు రైతుభరోసా కేంద్రంలో గ్రామ సభ శనివారం జరిగింది. గ్రామంలో ప్రదర్శించిన ఈ క్రాప్ ముసాయిదా జాబితాను పరిశీలించిన అనంతరం ఈ పంట నమోదులో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి చివరి అవకాశం అని కాబట్టి ఈ పంటలో నమోదైన రైతుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించడమే కాకుండా రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శించాలన్నారు. రైతులు కూడా బాగాస్వాములు అయి ఈ పంట సోషల్ ఆడిట్ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు వి.ఎ.ఎ.ఆర్.సాయి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రహదారులు శంకుస్థాపన : డిప్యూటీ సీఎం రాజన్నదొర

పాచిపెంట, మార్చి 2 ప్రభాతవార్త



అభివృద్ధి, సంక్షేమ వైఎస్సార్ పార్టీతోనే సాధ్యపడుతుందని ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహనరెడ్డి వచ్చిన తరువాత రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడికరాజన్నదొర అన్నారు. మండలంలో ఆయన శనివారం గిరిజన సంక్షేమశ్శాఖ ద్వారా మంజూరైన పలు రహదారులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా రాయగుడ్డివలస నుంచి బీమందొర గ్రామానికి 80 లక్షల రూపాలయతో నిర్మించ తలపెట్టిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే కొండ తాడూరు అలాగే కర్రివలస పంచాయతీ బొబ్బిలివలస గ్రామానికి లింకు రోడ్డు నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. పి.కోనవలస గ్రామంలో గిరిజన బాలుర సంక్షేమ కళాశాల వసతి గృహంలో వంట గదులు, బోజనశాల నిర్మానానికి కోటి పది లక్షలు రూపాయలు మంజూరు చేశారు. శనివారం నాడు శంకుస్థాపన చేశారు. నేడు నాలుగు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసి గత రెండు నెలల్లో 16 అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ పాంచాలి వంతెన, మోసూరు వంతెన, తాడూరు వెంతెన కొత్తవలస వంతెన నిర్మాణాలు చేపట్టామని, గుమ్మడగుడ, నీలంవలస మధ్య బిటి రహదారి చేపట్టే ఘనత వైఎస్సార్ పార్టీదేనన్నారు. అలాగే ఊబిగుడ్డి బిటి రహదారి తాడూరు బిటి రహదారి, కరడ వలస, కుంబీవలస, రోడ్డవలస గిరిజన గ్రామాల మధ్యలో రహదారి నిర్మాణం చేపట్టిందన్నారు. టీడీపీ తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదని మీరు అభివృద్ధి చేస్తే తాను గతంలో ఎన్నోసార్లు చర్చకు రావాలని కోరితే ఎందుకు రాలేకపోయారని ఈ సందర్భంగా విలేకర్లకు తెలిపారు. ఆనాడు అభివృద్ధి జరిగి ఉంటే ఇప్పుడు ఈ కార్యక్రకమాలు జరిగి ఉండేవా అని తెలుగుదేశంపార్టీ నాయకులకు ప్రశ్నించారు. అనంతరం ఆయన పి.కోవలస గిరిజన బాలుర కళాశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు పాచిపెంట ఎంపిపి ప్రమీల, గిరిజన సంక్షేమ రాష్ట్ర ఇఎస్సి శ్రీనివాసరావు, ఇఇ శాంతేశ్వరరావు, డిఈ మణిరాజు, మండల వైఎస్సార్ పార్టీ నాయకులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు కార్యకర్తలు ప్రజలు తతదితరులు హాజరయ్యారు.

## ఎంవిజిఆర్ కళాశాల 26వ వార్షికోత్సవం

విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త



డాక్టర్ పి.వి.జి.రాజు శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంవిజిఆర్ కళాశాల 26వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్రెడ్డి అల్యూమినియం కంపెనీ డైరెక్టర్ ఎల్.ఎస్.రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇద్దరు ప్రముఖులకు ఎన్.సి.సి బాయ్స్,గర్ల్స్ వింగ్ నుంచి ప్రత్యేక గార్డ్ ఆఫ్ హానర్తో స్వాగతం పలికారు. తరువాత వారు విద్యార్థుల స్టాల్స్ను సందర్శించి అక్కడ విద్యార్థులు అభివృద్ధి చేసిన వివిధ ఆవిష్కరణల పరికరాల నమూనాలను చూసి, విద్యార్థులతో మాట్లాడుతూ ప్రదర్శించిన సృజనాత్మక పనులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంవిజిఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమేష్ మాట్లాడుతూ జాతీయ,అంతర్జాతీయంగా మారుతున్న విద్యావిధానంలో గత ఏడాది విద్యాసంవత్సరంలో ఎంవిజిఆర్ అనేక మార్పులు తీసుకొచ్చారని విద్యార్థి ఉపాధ్యాయ సంబంధాలు మెరుగుపర్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంవిజిఆర్ సంస్థ 26 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం కాబట్టి ఎంవిజిఆర్లో ఉన్న సమగ్ర వ్యవస్థ కారణంగా భారతదేశంలో వేగంగా మారుతున్న విద్యావిధానానికి ఎంవిజిఆర్ త్వరగా అవలంబించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ వైస్ ప్రిన్సిపాల్ వై.ఎం.సి శేఖర్, వివిధ డీన్లు, విభాగాధిపతులు, సిబ్బంది ప్రొఫెసర్ సీతారామరాజు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం వాఖ్యలు ఖండిస్తున్నాం

సాలూరు, మార్చి 2 ప్రభాతవార్త




ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర సీపిఎం పార్టీ గిరిజన సంఘాల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యాలను పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మర్రి శ్రీనివాసరావు, ఎన్.వై.నాయుడు మండల కమిటీ సభ్యుడు వంతల సుందరరావు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శనివారం ఉదయం వారు మాట్లాడుతూ మెంటాడ మండలలో గిరిజన దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం ఇస్తే తీసుకోకుండా బాధ్యత రాహిత్యంగా వ్యవహారించడం మంత్రికి తగదన్నారు. సమస్యల పరిష్కరించడానికి చిత్తశుద్ధి ప్రదర్శించకుండా సాలూరులో సీపీఎం గిరిజన సంఘాల నాయకులు దర్నాలు చేస్తున్నారని దానివల్ల ఏం జరగదని పైగా తగువులు పెడుతున్నారని ఆయన అనవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా ఉద్యమాలను కించపరచి మాట్లాడటం సరికాదని, సీపీఎం పార్టీ చాలా కాలంగా గిరిజనుల సమస్యల మీద నిరాటకంగా పోరాడుతున్న విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. కాబట్టి మంత్రిగా ఉన్నత స్థానంలో ఉండే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కారం చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నామన్నారు.

## పేదలకు న్యాయం జరగాలంటే టీడీపీ,జనసేన పార్టీని గెలిపించాలి

దత్తిరాజేరు, మార్చి 2 ప్రభాతవార్త



బడగు బలహీనవర్గాల పేద ప్రజల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేన పార్టీని గెలిపించుకోవాలని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం చౌదంతి వలస గ్రామంలో బాబుష్యూరిటీ భవిష్యత్కు గ్యారంటీ అన్న నినాదంతో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్సిక్స్ పథకాలు అమలు చేస్తారన్నారు. ఈ పథకాల వల్ల ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించాలంటే టీడీపీ, జనసేన పార్టీని గెలిపించుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ఇప్పటికే ప్రతి మనిషికి లక్షన్నర చొపుప అప్పుందని మళ్ళీ వైసిపి ప్రభుత్వ వస్తే మీ భూములను కూడా లాక్కుని పరిస్థితి ఉంటుందని అది ప్రజలు గమనించి మీ పిల్లలు భవిష్యత్ బాగుండాలనన ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని సీఎం చేయాలన్నారు. ఎమ్మెల్యేగా నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పారీట అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, జగన్నాథం, కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్స్కూల్ ఆరోతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

కురుపాం, మార్చి 2 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ మోడల్ పాఠశాలల్లో 2023-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి తెలిపారు. మార్చి 3 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 21న స్థానిక పాఠశాలలో ఐదోతరగతి స్థాయి సిలబస్తో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆమె తెలిపారు. పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే బోదిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి పీజులు కట్టనవసరం లేదని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసి, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు రూ.75లను మార్చి 2 నుంచి మార్చి 31 వరకు పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు.

## గొర్రెల మేకలు వృత్తిదారుల పొట్ట కొట్టొద్దు

దత్తిరాజేరు, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని చినచామరపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించరాదని గొర్రెల మేకల పెంపకం వృత్తిదారులు పొట్ట కొట్టవద్దని వ్యవసాయ కూలీ సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం తహశీల్దార్కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గొర్రెల కాపరుల భూములు తీసుకోవడాన్ని నిరసిస్తూ అనేకసార్లు పోరాటాలు చేయడం జరిగిందని వెంటనే ప్రభుత్వం నిలుపుదల చేసిందని మళ్ళీ ఇక్కడే కృషి విజ్ఞాన కేంద్రం పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని దాని విరమించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఆ కొండ మాత్రమే గొర్రెలకు మేకలకే జీవనాధారం అన్నారు. మా బతుకుల్ని నాశనం చేయడానికి ప్రభుత్వ అధికారులు చూస్తున్నారని ఎంతవరకు న్యాయమని అధికారులు నాశనం చేయకుండా కాపాడేందుకు బంజరు భూములు కేటాయించి జీవోకూ 1996లో చేసి ఉన్నారని ప్రభుత్వ జీవో ప్రకారం కొండలను మా సొసైటీకి దాఖలాలు చేయకపోగా భూమి నుంచి తరిమేసే దానికి కట్టడం చాలా దుర్మార్గమని తెలపిఆరు. సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి నిరసన తెలిపి మా సమస్యలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మన్యాల ఎరుకునాయుడు, గ్రామ పెద్ద మజ్జి శ్రీనివాసరావు, మహేష్, తిరుపతి, శంకరరావు పాల్గొన్నారు.

## నాటు సారా సీజ్ వ్యక్తి అరెస్టు; సిఐ వాసునాయుడు

సాలూరు, మార్చి 2 ప్రభాతవార్త



సాలూరు పట్టణ గుమడాం దగ్గర నాటుసారాతో ఒక వ్యక్తిని అరెస్టు చేశామని సిఐ వాసునాయుడు స్థానిక విలేకర్లకు తెలిపారు. శనివారం ఉదయం ఆయన అందించిన వివరాలు ప్రకారం కోట శ్యామలరావు అనే వ్యక్తి గత రాత్రి ఒడిశా రాష్ట్రం అలమండ నుంచి పట్టణంలో ఉన్న పెదహరిజన పేటలో నాటుసారా అమ్మేందుకు తీసుకొచ్చాడని సమాచారం అందిందని తెలిపారు. వెంటనే సిబ్బందితో అక్కడకు చేరుకుని తనిఖీలు చేపట్టగా గుమడాం కెనాల్ సమీపంలో ఆ వ్యక్తి దగ్గర ఉన్న పది కేన్లతో ఉన్న 200 లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకున్నామన్నారు. ఆ వ్యక్తిని అరస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామని తెలియజేశారు. పట్టణ ఎస్.ఐ కె.సీతారాం సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి తీర్థంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, మార్చి 2 ప్రభాతవార్త



మంలంలోని కాపుసోంపురం గ్రామంలో శనివారం సుందరమ్మ అమ్మవారి తీర్థం మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆయన సతీమణి సుధారాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి సోమేశ్వరరావు, మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు, నాయకులు సుంకరబుల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటికల నెరవేర్చిన ముఖ్యమంత్రి

బొబ్బిలి:మార్చి2ప్రభాతవార్త



పేదల సొంటికళ నెరవేర్చిన మన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని బొబ్బిలి శాసన సభ్యులు శంబంగివెంకటచినప్ప లనాయుడు అన్నారు. బొబ్బిలి మండలంకు చెందిన 654ఇళ్ళుకు పట్టాదారు.పాస్ బుక్లు రిజిస్ట్రేసన్తోకూడినవి అందజేసారు. అనంతరం ఆయనమాట్లాడుతూ దేశంలో ఎక్కడలేనివిదంగా నవరత్నాలు పేరుతో 4సంవత్సరాల 10నెలలలో 31లక్షలమందికి ఇళ్ళపట్టాలు అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి జనగన్మోనరెడ్డికే చెందుతుందని అన్నారు.10సంవత్సరాలుతరువాత మీఇళ్ళును మీరు విక్రయించే ఆవకాశం వస్తుందని అన్నారు.బొబ్బిలిల నేడు106మందికి ఇంటి హాక్కులు అందజేసారు.అవనీతికి తావులేని పరిపాలనసాంచిన ఘనతమాప్రభుత్వానిక ఉందని అన్నారు.మీరంతా మళ్ళీ వైస్ఆర్పార్టీ వచ్చేవిధంగా మీయొక్క పూర్తి సహాకారం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసి సంకిలిశాంత కుమారి తాహశీల్దార్ త్రినాధరావునాయుడు ,డిటిలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## వైసీపీకార్యాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట

విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసిపి శ్రేణులు ఏర్పాటు చేసిన పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. గత ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా జోనల్ వ్యవస్థతో ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు సమాయత్తమవుతున్న వేళ పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన సాగిందన్నారు. అవినీతి, లంచగొండితనం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి వరకు చేరే విధంగా నూతన విధానానికి నాంది పలికారన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అందుకే ఓట్లు అడిగే హక్కు తమకే ఉందన్నారు. ప్రజలను మభ్యపెట్టి లేని పోని ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీ తీరుని ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ రాజేష్, జోనల్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## జగన్...జవాబు చెప్పగలవా ?.

**అదితి విజయలక్ష్మి గజపతిరాజు**

విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త




మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రముఖుల పాత్రపైవిచారణ జరగాలని విజయనగరం నియోజకవర్గం ఇన్చార్జి, తెలుగుదేశం-జనసేన శాసనసభ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మిగజపతిరాజు డిమాండ్ చేశారు. వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికి చంపారని జగన్కు ముందే ఎలా తెలుసునని ప్రశ్నించారు. అత్యంత కిరాతకంగా హత్య చేసిన వ్యక్తి గుండెపోటుతో మరణించారని అబద్దపు మాటలు ఇంకొకరితో ఎందుకు చెప్పించారో సమాధానం చెప్పాలన్నారు. ఈ హత్య కేసులో మొదట సిబిఐ విచారణ కోరిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సిబిఐ విచారణ పిటిషన్ ఎందుకు వెనుకకు తీసుకున్నారో తెలియజేయాలన్నారు. తన సొంత బాబాయ్ హత్య కాబడి ఐదేళ్ళు అవుతున్నా కేసులో పురోగతి ఎందుకు సాధించలేదన్నారు. కేసులో సంబంధం ఉన్న అవినాష్రెడ్డిని జగన్ కాపాడుతున్నారని ఆరోపించారు. తన సోదరి సునీతారెడ్డి అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సీఎం జగన్ పై ఉందన్నారు. సునీత చేస్తున్న న్యాయపోరాటానికి తమ మద్దతు ఉంటుందని అదితి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సీనియర్ అసిస్టెంట్ సూర్యారావు సేవలు మరువలేనివి

**జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి డి.రమేష్**

విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త



సీనియర్ అసిస్టెంట్గా ఇ.సూర్యారావు అందించిన సేవలు మరువలేనివని సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.రమేష్ అభినందించారు. ఆయన సుమారు 44 ఏళ్ల పాటు సమాచార పౌర సంబంధాల శాఖకు సుదీర్ఘంగా సేవలు అందించారని చెప్పారు. విధి నిర్వహణ పట్ల సూర్యారావు చూపించిన అంకిత భావం ఇతరులకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పౌర సంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్గా సేవలు అందించి, ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ చేసిన సూర్యారావును విజయనగరంలోని డీపీఆర్వో కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడి రమేష్ మాట్లాడుతూ సూర్యారావు చేసిన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత సూర్యారావు మాట్లాడుతూ శాఖలో విధి నిర్వహణలో తన అనుభవాలను సహచరులకు వివరించారు. 44 ఏళ్ల పాటు పార్ట్టైమ్, కంటెంజెంట్, అటెండర్, టైపిస్ట్, సీనియర్ అసిస్టెంట్గా పని చేశానని చెబుతూ విధి నిర్వహణలో సహకరించిన వారందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డిఈఈ ఎస్.వి.రమణ, ఏఇ శ్రీలక్ష్మి, పిఆర్ఒ మజ్జి వాసుదేవరావు, ఎస్.వి.ఎస్ సత్యనారాయణ, రికార్డ్ అసిస్టెంట్ విజయలక్ష్మి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ

విజయనగరం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త




రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు, కె.ఆర్.హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ట్రస్టు చైర్మన్ బి.కాంతరావు యాదవ్ చేతుల మీదుగా యాత కార్పొరేషన్ డైరెక్టర్ అప్పలరాజు ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గం అద్దెపల్లివారి వీధిలో బడుగు, బలహీన వర్గాల పేదలకు ఉచితంగా పంపిణీ చేశారు. కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ గడచిన 8 నెలలుగా విజయనగరం నియోజకవర్గ కేంద్రంగా పలు వార్డుల్లో చాలా కార్యక్రమాలు హెల్పింగ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేయడం జరుగుతుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు పేద విద్యార్థులు పరీక్షలకు ప్రిపర్ అవుతున్నట్లు విద్యార్థులు అవసరాల రీత్య బియ్యం పంపిణీ చేయడం, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు తదనుగుణంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఆర్థికంగా మాకు ఉన్నదాంట్లో ప్రజాసేవకు ఖర్చుపెడుతున్నామన్నారు. పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేస్తామని కాంతరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్ అప్పలరాజు, కె.ఆర్.హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్టు టీమ్మెంబర్స్ ఎం.నవీన్దాస్, రామ్నాయుడు, కిరణ్, అనిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

కంచిలి, మార్చి 2 ప్రభాతవార్త



యువతలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లాస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను మండలం బూరగాం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం గణిత అవధాని మద్దు తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీలు నిర్వహణ వలన యువకులు శారీరకంగా, మానసికంగా మంచి ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. సీనియర్ న్యాయవాది మద్దు నరేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఒక్కరిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి మంచి వేదికగా ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ పోటీల్లో 30 టీంలు పాల్గొనగా శ్రీరాంపురం ప్రథమస్థానం, నర్సుపుట్టుగ ద్వితీయ స్థానం లభించింది. వీరికి నగదుతోపాటు షీల్డులు, మెడల్స్‌ను మాజీ సర్పంచ్ కప్పు గోపినాథ్, కప్పు మీనారావు అందించారు. ఈ సందర్భంగా గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాట్లాడుతూ ఒక ఓటమి మరో గెలుపుకు నాంది అని, ఓటమి ఎప్పుడు శాశ్వతం కాదని, గెలుపు ఎప్పుడు ముగింపు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి డివిజనల్ మేనేజర్ మండపాటి వెంకటేశ్వరరావు, బద్రి ఢిల్లీరావు, బద్రి లోకనాథం, దొక్కరి రామారావు, కప్పు హేమరాజు, ముప్పేనేటి తులుభానాథం, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు బడియా రామారావు, బద్రి వంశీ, బద్రి గోపి, ఆరోపు తారకేష్, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## చోట్రాయిపురం ఎంపీపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ

కంచిలి, మార్చి 2 ప్రభాతవార్త



కంచిలి మండలం చోట్రాయిపురం ఎంపీపీ స్కూల్‌ను మండల విద్యాశాఖాధికారి 2 కుంబిని చిట్టిబాబు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం అసెంబ్లీ సమయంకు హాజరై విద్యార్థులు నిర్వహించే ప్రార్థన, ప్రతిజ్ఞ, సూక్తి, జీకే, పొడుపు కథ, దినపత్రిక ప్రశ్న, బ్రమస పదం, లెర్న్‌ఏవర్డ్, సబ్జెక్టు వారీగా టిబిట్స్, పద్యం భావం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల యొక్క లెసెన్ ప్లాన్స్, డైరీలు, పాఠశాల రికార్డ్స్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు మరియు రాగిజావను పరిశీలించారు. జగనన్న గోరుముద్దలోని మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టిక భోజనం చక్కగా, రుచికరంగా వండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌ను సూచించారు. ఈ సందర్భంలో హెచ్‌ఎం మద్దు తిరుపతిరావు, సహోపాధ్యాయులు చల్ల లింగమూర్తి, విద్యార్థిని కర్రి దివ్య పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులాహ్వానం

పాతపట్నం, మార్చి 2 ప్రభాతవార్త



2024-25 విద్యా సంవత్సరానికి గాను ఏపీ మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాల కొరకు మార్చి 3 నుంచి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 21న ప్రవేశపరీక్షలు ఉంటాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలాల్లో ఉన్న ఆదర్శపాఠశాలల్లోనే 5వ తరగతి స్థాయి సిలబస్‌తో తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థు లు రూ.75 లు ఆన్‌లైన్ ద్వారా రుసుం చెల్లించాలని తెలిపారు. ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుంచి 31-08-2014 మధ్య, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుంచి 31-08-2014 మధ్య జన్మించిన వారై ఉండాలని అన్నారు.సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేక ప్రభు త్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నివధికంగా 2022-23,2023-24 విద్యా సంవత్సరాలు చదివి, 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలని అన్నారు.

## అప్సరాదేవి పెద్దఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం

పాతపట్నం, మార్చి 2 ప్రభాతవార్త



మాజీ అటవీశాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అత్తగారు (నట్టుబాబు తల్లి) అప్సరాదేవి పెద్దఖర్మ కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు పాల్గొన్నారు. శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరాలి సర్పంచ్, పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు, దారపు గోవిందనాయుడు, మామిడి చినబాబు, లింగాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని రామన్నపేటలో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

### గ్రామంలో టీడీపీ వార్డు సభ్యునితో సహా 52 కుటుంబాలు వైకాపాలో చేరిక

కొత్తూరు/పాతపట్నం, మార్చి 2 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు మండలం నేరడి గ్రామసచివాలయం పరిధిలోని నీలకంఠాపురం పంచాయతీ ఎన్ని రామన్నపేట గ్రామంలో గతంలో శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నిర్మాణం చేపట్టిన సీసీ రహదారిని శనివారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. గ్రామానికి ఉన్న రహదారికి గ్రామస్తులు విన్నపం మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణంలో ఎంతగానో సహకరించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా ఎన్నిరామన్నపేట గ్రామంలోని టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ పార్టీలోకి వార్డు మెంబర్ తిర్లంగి ముకుందరావుతో సహా 52 కుటుంబాలు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో చేరారు. వైకాపాలో చేరిన వారందరికీ వైకాపా కండువాలతో పార్టీలోకి ఆహ్వానం పలికారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, గూనభద్ర ఆర్ఆర్‌కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, కలమట రమేష్, ఓంద్రుజోల సర్పంచ్ ప్రతినిది గంధవరపు నాగేంద్ర, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్, సొంత్యాన తమ్మినాయుడులతో సహా వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు, నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు ధరఖాస్తులు

బూర్జ, మార్చి 2 ప్రభాతవార్త

బూర్జ మండలంలోని ఓ.వి.పేట ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశాలకు ఆదివారం నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఏప్రిల్ 21వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం 9550331946, 7799493969 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు అరెస్ట్

నరసన్నపేట, మార్చి 2 ప్రభాతవార్త



పలు ప్రాంతాల్లో ఇటీవల జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసుల విషయమై ఒరిస్సాకు చెందిన శివశంకర్ మహంతి, సురేష్‌పాడి అనే ఇద్దరు నిందితులను నరసన్నపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 21 తులాల ముప్పావు బరువు కలిగిన పలు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా వారి వద్ద నుంచి ఒక నాటు తుపాకి, ఐదు ద్విచక్ర వాహనాలకు సంబంధించిన డమ్మీ నెంబరు ప్లేట్లు, చాకులు, స్క్రూడ్రైవర్లు ఇంకా సొంతంగా ఆభరణాలను కరిగించే రసాయనాలు వాటి సామాగ్రిలను నరసన్నపేట సిఐ బి.ప్రసాదరావు, ఎస్సై అశోక్‌బాబు, పోలీసులు సేకరించారు. ఈ కేసులో చొరవ చూపిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి రాధిక అభినందించారు.

## అర్హత కలిగిన ఎస్సీ మహిళలకు ఉన్నతి రుణాలు ఏపీఎం పైడి కూర్మారావు

ఆముదాలవలస, మార్చి 2 ప్రభాతవార్త



స్వయంశక్తి సంఘాల్లో పంచ సూత్రాలు పాటిస్తూ అర్హత గల అందరూ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన మహిళలు తమ జీవనోపాదులను మెరుగుపర్చుకునే నిమిత్తం చేపడుతున్న ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఉన్నతి పథకం ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మండల మహిళా సమాఖ్యలో ఏర్పాటు చేసిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు కేవలం 135 మంది అర్హత గల మహిళలకు 67 లోల రూపాయల ఉన్నతి రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ రుణాలు పొందిన మహిళలు నెలవారి గడువు దాటకుండా, బకాయి లేకుండా, వాయిదాలు చెల్లించిన వారు వడ్డీ చెల్లించనవసరం లేదని తెలిపారు. ఈ రుణాలకు ధరఖాస్తు చేసుకోబోయే మహిళలు వారి సంఘ సభ్యుల తీర్మానంతో పాటు గ్రామ సంఘం ఆమోదం తప్పని అన్నారు. వీధి వ్యాపారస్తులు, తోపుడు బండ్లు, చిన్నచిన్న చిల్లర వర్తకుల పెట్టుబడి నిమిత్తం అన్ని కులాల వారు కూడా జగనన్న తోడు రుణాలకు అర్హులని తెలిపారు. వైఎస్సార్ చేయూత లబ్ధిదారులు అందరూ మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేయించుకుని వారి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీనిధి ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, రైతు ఉత్పత్తిదారుల సంఘం కోఆర్డినేటర్ రామప్పడుతోపాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, విఓఏలు పాల్గొన్నారు.

## మెట్టూరులో మద్యం సీసాలు పట్టివేత

కొత్తూరు, మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని అతిపెద్ద రెండో కూడలి అయిన మెట్టూరులో ఓ పాన్‌షాప్ వద్ద అక్రమంగా నిషేదిత మద్యం అమ్మకాలు జరుపుతుండగా కొత్తూరు ఎస్సై ఎం.ఎ. అహమ్మద్ తన సిబ్బందితో కలిసి సోదాలు జరిపి 13 మద్యం బాటిళ్లు పట్టుకున్నట్లు ఎస్సై స్థానిక విలేకర్లకు తెలిపారు. పాన్‌షాప్‌లో అక్రమంగా అమ్మకాలు జరుపుతున్న వ్యక్తి మెట్టూరుకు చెందిన పెదకోట తవిటినాయుడుగా తెలిపారు. పట్టుకున్న 13 మద్యంసీసాలు స్వాధీనపర్చుకుని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అహమ్మద్ ప్రకటనలో పేర్కొన్నారు.

## 509 మంది లబ్ధిదారులకు దస్తావేజులు అందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వీరఘట్టం, మార్చి 2 ప్రభాతవార్త



వీరఘట్టం మండలానికి సంబంధించి నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి 509 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇల్లు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి దస్తావేజులను ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్‌లు శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వమే లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించి వీటిని అందజేయడం ఎంతో గొప్ప విశేషమన్నారు. ఈ దస్తావేజులు వారికి అందజేయడం వారికి పూర్తి హక్కు ఏర్పడినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయప్రకాష్, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, కర్రి లీలాప్రసాద్, ఎఎంసి ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు, తూడి సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణమూర్తి, పివిఆర్‌పురం ఎం.వి.పురం సర్పంచ్ ఉదయాన జగన్మోహన్‌రావు,పట్నాన వెంకటరమణ, బిటివాడ ఎంపీటీసీ బుగత అమృతరావు,నీలం సత్యంనాయుడు, చందక వెంకటరమణ, మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పల్లెలకు వెలుగు నింపిన సచివాలయ వ్యవస్థ

### తూడిలో సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వీరఘట్టం, మార్చి 2 ప్రభాతవార్త



సచివాలయ వ్యవస్థతో పల్లెలు కళకళలాడుతున్నాయని, ప్రతి పని క్షణాల్లో జరిగిపోతున్నాయని, ఊరు దాటకుండా తమ పనులను జరిపించుకుని ఆనందాన్ని వెళ్లబుచ్చుతున్న సచివాలయ వ్యవస్థ పల్లెలకు వెలుగు నింపినట్లుగా ఉందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. శనివారం మండలంలోని తూడి గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాలన్నీ ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో కాళ్లు అరిగేలా తిరిగినా సమస్యల పరిష్కారం అయ్యేవి కాదని, జన్మభూమి కమిటీ సభ్యుల కనుసన్నల్లోనే పచ్చచొక్కాలు వేసుకున్న వారికే పనులు జరిగేవని వారు అన్నారు. రేషన్‌కార్డు కావాలన్నా, పెన్షన్ కావాలన్నా నెలల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉండేదని వారు అన్నారు. వైకాపా ప్రభుత్వంలో అర్హతే కొలమానంగా పార్టీలకు అతీతంగా పనులు జరుగుతున్నాయని వారు గుర్తు చేశారు. 539 రకాల సేవలను అందించి సచివాలయాలు సేవలను పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, గ్రామ సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణమూర్తి, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## 423 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, మార్చి 2 ప్రభాతవార్త



స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదకు ఇల్లు కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యే యమన్నారు. నవరత్నాలలో భాగంగా నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు పట్టాలు కల్పించామని ఆమె అన్నారు. ఇళ్ల పట్టాలు పంపిణీలో భాగంగా మండలంలో కొత్తూరు 137,పారాపురం 51, కర్లెమ్మ 50, నేరడి 28, సిరుసువాడ 26, ఓంద్రుజోల 18,బలద 18,కుంటిభద్ర 17,గురండి 16, పొన్నుటూరు 12, వసప 11, మహర్తాపురం 9,కురిగాం 8, గూనభద్ర 7,బమ్మిడి 6,దిమిలి 5,రాయల 2, అల్తి 1, ఇరపాడు ఒకరికి చొప్పున ఇళ్లపట్టాలను ఎమ్మెల్యే రెడ్డిశాంతి చేతుల మీదుగా కొత్తూరు తహశీల్దార్ వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,విఆర్వోల సమక్షంలో ఆమె లబ్ధిదా రులకు జగనన్న ఇళ్లపట్టాలు అందజేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ జెడ్పీటీసీ కామక భాగ్యవతి,కొత్తూరు,పారాపురం ఎంపీటీసీలు,వనుము లక్ష్మీనారా యణ గండివలస రత్నకుమారి,సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, పెదకోట సాధుబాబు,కుంచాల రత్నం, వైకాపా నేతలు ఆనందరావు,దాస్‌లతో పాటు కొత్తూరు తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.సత్యన్నారాయణ,మండల సర్వేయర్ వెంకటరమణ,సిఎస్‌డిటి అనంతకుమాం విఆర్వోలు తోట సత్య న్నారాయణ,వలురౌతు నారాయణరావు,రాజగోపాలరావుతో పాటు లబ్ధిదారులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## రాజన్న పాలన రామరాజ్యం

కోటబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన రామరాజ్యమని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు సుగ్గు పుణ్యావతి,ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావులు అన్నారు.శనివారం కోటబొమ్మాళిలోని రైతుబజారు ఆవరణలో ఆయన విగ్రహాన్ని ఎఎంసి అధ్యక్షురాలు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఆయన హయాంలో పేదలకు గృహాలు, రేషన్‌కార్డులతో పాటు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. 108 వాహనం ద్వారా పల్లె ప్రజలకు అత్యవసర సమయంలో ఆసుపత్రులకు తరలించి నాణ్యమైన వైద్యం అందించడానికి ఆయన కృషి ఎంతో ఉందన్నారు. గతంలో ఉన్న 200 వృద్ధాప్య పింఛనును 400చేసి పేదలను ఆదుకున్నారన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఎంసి ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, కొత్తపేట సర్పంచ్ ప్రతినిధి ఆర్.శివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.రంజాన్ రాజుభాయ్, ఎఎంసి ఉపాధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ, కల్లి విశ్వనాథంరెడ్డి, అక్కురాడ సురేష్, సంతబొమ్మాళి మండలం జెసిఎస్ కన్వీనర్, ఎఎంసి డైరెక్టర్లు భాస్కరరావు, నర్సింగరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వీరాస్వామి, నర్సింగరావు, కె.నాగరాజు, రామయ్య, రెయ్యి ఆనంద్, సురేష్, సిమ్మ అప్పన్న,రాజు,మాధవరావు,కె.ఈశ్వర్‌రెడ్డి, స్థానిక ఎఎంసి సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.





## నేడు 18 కేంద్రాల్లో పల్స్‌పోలియో

రాజాం, మార్చి 1 ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘ పరిధిలో ఆదివారం 18 కేంద్రాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ రామప్పలనాయుడు ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలో బుచ్చంపేట సచివాలయం, డోలపేట, పొనుగుటువలస సచివాలయం మారుతీనగర్ ఎస్‌బిఐ దగ్గర, ఆర్టీసీ బస్టాండ్, కురాకులవీధి, శ్రీకాకుళం, రాజాం ప్రాంతీయ హాస్పిటల్, ఎంపీపీ స్కూల్. ఇంద్రమ్మ కాలనీ, సారధి, కాలేపువీధి, బొబ్బిలి సెంటర్, పోలీస్‌స్టేషన్‌రోడ్డు,ఎంపీఈ స్కూల్,మల్లికార్జునకాలనీ, అంగన్వాడీ కేంద్రం, గాయత్రి కాలనీ, అంగన్వాడీ కేంద్రం,ఆర్‌సియం స్కూల్, బొబ్బిలి రోడ్డు, కొండపేట సచివాలయం, విపి ఎంపీపీ స్కూల్, కొత్తవలస, బాబా నగర్ తదితర కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 0-5 సంవత్సరాల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.

## ఈ నెల 16న జాతీయ లోక్‌అదాలత్

కోటబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త



ఈ నెల 9న జరగవల్సిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 16కు వాయిదా పడినట్లు స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత ఒక ప్రకటనలో తెలిపారు. 9న మహాశివరాత్రి పర్వదినం మరియు సెలవు దినం కావడంగా రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారు వాయిదా వేసిన ట్లు ఆమె తెలియజేశారు. న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు ఈ విషయాన్ని గమనించా లని ఆమె కోరారు. జాతీయ లోక్‌అదాలత్‌కు సిద్ధపడి ఎక్కువ కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు.

## విద్యార్థుల ఆనందం

కోటబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుపై ఇంటర్ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయన శనివారం నందిగాం మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. అదే మండలం నౌగాం, కల్లాడ, దిమిడిజోల పంచాయతీలకుచెందిన ఇంటర్మీడియెట్ విద్యార్థులు పరీక్షలు ముగించుకుని వస్తుండగా మార్గమధ్యంలో అచ్చెన్నాయుడును చూసి వాహనం వద్దకు వచ్చారు. ఆయనను చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తంచేశారు. అచ్చెన్నాయుడు విద్యార్థులతో ముచ్చటించారు.

## క్షేత్ర అభివృద్ధికి రూ.10వేలు విరాళం

కోటబొమ్మాళి, మార్చి 2 ప్రభాతవార్త

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని శ్రీపంచదామ క్షేత్ర అభివృద్ధి నిమిత్తం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన దుంపల నేతాజీ దంపతులు పది వేల రూపాయలు విరాళం అందజేసినట్లు క్షేత్ర అభివృద్ధి సేవాసంస్థాన్ ఉప్పాడ కనకరాజు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పంచదామ క్షేత్ర సకల దేవి దేవతలు అనుగ్రహం కలగాలని ఆయన కోరారు.

## మెంతిపేట ఎస్సీ కాలనీలో రాజేష్‌కు ఘన స్వాగతం

రాజాం, మార్చి 2 ప్రభాతవార్త



రాజాం పట్టణ పరిధిలో బొబ్బిలిరోడ్డులో ఉన్న 17వ వార్డు మెంతిపేట ఎస్సీ కాలనీలో శనివారం రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ గడపగడపకు పర్యటిస్తూ ప్రజలు ఇబ్బందులను తెలుసుకున్నారు. ఆయనకు వీధిలో ఉన్న మహిళలు, యువకులు, వీధి పెద్దలు బాణసంచా కాలుస్తూ మంగళ వాయిద్యాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. వీధిలో కొందరు యువకులు తమ టీషర్టులకు జగనన్న బొమ్మతో ఉన్న స్టిక్కర్లు అంటించుకుని డాక్టర్ రాజేష్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాజాం పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉందని స్థానిక నాయకులు చెప్పడంతో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి గడపగడపకు పర్యటిస్తున్నానని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ మళ్లీ సంక్షేమ పథకాలు కావాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఆయన వెంట రాజాం పట్టణ వైఎస్సార్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదలకు శాశ్వత భూహక్కు జగనన్న ధ్యేయం

### పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు

కవిటి, మార్చి2ప్రభాతవార్త



పేదలకు శాశ్వత భూహక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అంటూ పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు అన్నారు.ఈమేరకు శనివారంనాడు మండలం మాణిక్యపురం గ్రామములో పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ళ స్థలాలకు సంబందించిన భూహక్కు పత్రాలును అందించే కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భముగా దేవరాజుసాహు మాట్లాడుతూ ప్రతి పేదవాడిని సొంత ఇళ్ళు ఉండేలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఆ దిశగా అర్హులైన ప్రతి పేదవాడిని ఇంటి స్థలంతోపాటు ఇళ్ళు నిర్మించి ఇచ్చే ఘనతకూడా ఆయనకే దక్కిందని అన్నారు.కనుక ప్రజలు ఈ సదావకాన్ని వినియోగించుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో విఆర్ఒ గిరిబాబు,వార్డుమెంబర్లు,పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా రేసులో ఉన్నా

ఇచ్ఛాపురం, మార్చి 2 ప్రభాతవార్త



నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను రేసులో ఉన్నానని డాక్టర్ దుర్గాప్రసాద్ చెప్పారు. కంచిలి బలియాపుట్టుగ కాలనీకి చెందిన విశ్వబ్రాహ్మణ సామాజికవర్గ ఒనకు చెందిన చిత్రాడ దుర్గాప్రసాద్ తండ్రి బాబూరావు సుపరిచితులు. ఇటీవల పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించి వైద్యసేవలు అందించానని, తాను ఎమ్మెల్యేగా రేసులో ఉన్నానని తెలిపారు.

## బూత్‌కమిటీలను వేగవంతం చేయాలి

ఇచ్ఛాపురం, మార్చి 2 ప్రభాతవార్త



నియోజకవర్గంలో బూత్ కమిటీల ఏర్పాటు వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిరియా సాయిరాజ్ అన్నారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కేదారిపురం ఎంపీటీసీ నీలాపు జగదీష్ కుటుంబాన్ని, కొఠారి సర్పంచ్ దుక్క ధనలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. ముచ్చింద్ర పంచాయతీ బెనుగానిపేటలో జగనన్న కాలనీలో 65 మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఆర్.చిట్టిబాబు, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఆశి పురుషోత్తం, సాలిన ఢిల్లీరావు, కారంగి మోహనరావు, దక్కత నూకయ్య, ఉప్పాడ రాజారెడ్డి, సాడి గురుమూర్తి, పిట్ట విశ్వనాథం, లక్ష్మినారాయణ, రంగాల కృష్ణారెడ్డి, బుడ్డ కళ్యాణ్, కాళ్ల సత్యరాజుయాదవ్, కాళ్ల నారాయణ, కాళ్ల దేవరాజు, చల్ల కృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కారంగి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

3-3pg10exHNWMJQE.qxd:3-3pg10exHNWMJQE.qxd 1/1/02 5:50 AM Page 1



# ప్యారిస్ ఒలింపిక్స్‌పైనే భారత బాక్సర్లు ఫోకస్



**న్యూఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్ టార్గెట్‌గా భారత స్టార్ బాక్సర్లు పోటీపడుతున్నారు. ఏడుగురు పురుషులు, ఇద్దరు మహిళలతో కూడిన భారతబాక్సర్ల బృందం వరల్డ్ క్వాలిఫికేషన్ టోర్నమెంట్‌లో తాడోపేడో తేల్చుకోనుంది. మార్చి 3న ఇటలీలో మొదలయ్యే మొదటి క్వాలిఫికేషన్ టోర్నీలో స్టార్ బాక్సర్లు శివథాపా, దీపక్ భోర్లా, నిషాంత్‌దేవ్‌లో తమ పంచ్ పవర్ చూపేందుకు తహతహలాడుతున్నారు.
ఒలింపిక్స్ బాక్సింగ్ విభాగంలో 49 బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఈ టోర్నీలో కనీసం సెమిఫైనల్ చేరినా విశ్వక్రీడల బెర్తు దక్కడం ఖాయం. అయితే భారత బాక్సర్లకు క్వాలిఫికేషన్ రౌండ్‌లో గట్టిపోటీ ఎదురవు తుంది. ఎందుకంటే ఎబుర్లైన్ మార్టినెజ్ (కొలంబియా) జపాన్‌కు చెందిన టొమోయు త్సూబోల్, కజకిస్థాన్‌కు చెందిన సబిర్‌ఖాన్, వెనిజిలాకు చెందిన యోఎల్ ఫినోల్ వంటి హేమాహేమీలు ఈ టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. భారత స్క్వాడ్ మహిళల్లో 60 కిలోల్లో జైస్మినే లంబమోరియా, 66కిలోల బరువున్న అంకుశిత బోరోలున్నారు. 51 కిలోల పురుషుల్లో దీపక్ భోరియా, మహ్మద్ హుసాముద్దీన్ 57 కిలోలు, శివధాపా 63.5 కిలోలు, సంజీత్ 92 కిలోలు, నిశాంత్‌దేవ్ 71 కిలోలు, లక్ష్యచాహర్ 80 కిలోలు, నరేంద్ర బెర్వాల్ 91 ప్లస్ కిలోల విభాగంలో పోటీపడుతున్నారు.




## ఐపిఎల్‌ప్రాక్టీస్‌వల్లే శ్రేయస్‌పై వేటు!

**న్యూఢిల్లీ:** తనకు తగిలిన గాయాన్ని సాకుగా చూపించి రంజీమ్యాచ్‌లకు దూరంగా ఉన్న అయ్యర్ ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తుండటంతో బిసిసిఐ ఆగ్రహానికి గురయ్యాడు. అయ్యర్ ఇంగ్లండ్‌తోజరిగిన రెండు టెస్టుల్లోనూ పాల్గొన్నాడు. గాయం కారణంగా జట్టుకు దూరం అయిన ఆతడికి వార్షిక కాంట్రాక్టులో చోటివ్వకుండా బిసిసిఐ పక్కనపెట్టేసింది. ఇందుకు పలు కారణాలున్నాయి. రంజీ టోర్నీ క్వార్టర్‌ఫైనల్‌లో ముంబయి తరపున ఆడాలని బిసిసిఐ కోరగా ఫిట్‌నెస్‌తోలేనని తెలిపి ఐపిఎల్‌లో తాను కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కోల్‌కత్తాజట్టుతో చేరి ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించింది. బిసిసిఐ సెలక్టర్ చీఫ్ అజిత్ అగార్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడంతో ఆతడికి సెంట్రల్ కాంట్రాక్టు దక్కలేదని తెలుస్తోంది. గాయాన్ని సాకుగా చూపి మ్యాచ్‌లకు దూరంగా ఉన్న అయ్యర్ ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేయడంవల్లనే ఆతడిపై వేటువేసారు. ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను వార్షిక కాంట్రాక్టు ఒప్పందానికి ఈసారి పరిగణనలోకి తీసుకోవడంలేదు. ఆటగాళ్లు జాతీయ జట్టుకుప్రాతినిధ్యం వహించని సమయాల్లో దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలని బిసిసిఐ వెల్లడించింది. రంజీ క్వార్టర్స్‌లో ఆడకపోవడంతో వార్షిక కాంట్రాక్టు కోల్పోయిన శ్రేయస్ తమిళ నాడుతో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది.

## ప్రక్షాళన దిశగా ఆరెంజ్ ఫ్రాంచైజీ
### కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్!




**హైదరాబాద్:** ఐపిఎల్ సందడి మొదలవుతోంది. ఈనెల 22నుంచి ప్రారంభం అయ్యే ఐపిఎల్ 17వ సీజన్‌కు ఫ్రాంచైజీలు కసరత్తులు ముమ్మరంచేసాయి. సిఎస్కె ప్రాక్టీస్ షురూచేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకూడా కీలకనిర్ణయాలు తీసుకుంది. ప్యాట్ కమిన్స్‌కు సారధి బాధ్యతలు అప్పగిస్తోంది. బౌలింగ్ బ్యాటింగ్‌తోపాటు కెప్టెన్సీ సమర్ధంగా నిర్వర్తించే సత్తా ఉన్న కమిన్స్‌కోసం సన్‌రైజర్స్ 20.50 కోట్లు కుమ్మరించింది. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోసన్‌రైజర్స్ ఈస్టరన్‌కేఫ్‌ను మార్క్‌రమ్ గట్టిగా నడిపించినా ఐపిఎల్‌లో సత్తా చాటలేక పోతున్నాడు. గతసీజన్‌లో హైదరాబాద్ పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగున నిలిచింది. మరో వైపు 17వ సీజన్‌ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్‌కు షాక్ తగిలింది. బౌలింగ్ కోచ్ డేల్ స్టెయిన్ ఈసీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. కొత్తకెప్టెన్‌తోపాటు కొత్త బౌలింగ్ కోచ్‌ను మరికొన్ని రోజుల్లో ఆరెంజ్ ఆర్మీ నియమించుకుంటుంది. ఇప్పటికే జట్టులో ఎయిడెన్ మార్క్‌రమ్, అబ్దుల్ సమద్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్, హెన్రిచ్‌క్లాసెన్, మయాంక్‌అగర్వాల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉపేంద్రయాదవ్, నితీష్‌రెడ్డి, షాబాజ్ అహ్మద్, అభిషేక్‌శర్మ, మార్కోజాన్సన్, వాషింగ్టన్ సుందర్; సాన్‌విర్‌సింగ్, భువనేశ్వర్ కుమార్, యాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహుల్‌హక్‌ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, ప్యాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌మహరాజ్‌సింగ్; జాతవేద్ సుబ్రహ్మణియన్‌లుంటారు.



## ఆటకోసం రాజకీయాలకు గంభీర్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 17వ సీజన్‌కుముందు భారత మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ రాజకీయాలకు స్వస్తిచెప్పాడు. ఎంపిగా కొనసాగుతున్న ఆతడు వచ్చే ఎన్నికల్లో పోటీచేయకూడదని నిర్ణయించు కున్నాడు. ఎక్స్‌వేదికగా తనను రాజకీయాల నుంచి ఎన్నికలలో పోటీనుంచి దూరంగా ఉంచాలని బిజెపి పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాకు విజ్ఞప్తి చేసాడు. నన్ను రాజకీయ విధులనుంచి తప్పించాలని గౌరవనీయ జెపినడ్డాను కోరుతున్నా. ఇకపై నేను క్రికెట్‌పై పూర్తిగా దృష్టిసారించాలనుకుంటున్నా. ఎంపిగా ప్రజలకు సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ప్రధానిమోడీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నా జైహింద్ అని గంభీర్ తనపోస్టులో రాసాడు. గత ఎన్నికల్లో గంభీర్ ఉత్తరఢిల్లీనుంచి బిజెపి ఎంపిగా గెలిచాడు.
అప్పటినుంచి ఎంపిగా క్రికెట్‌కోచ్‌గా కొనసాగాడు. లెజెండ్స్‌క్రికెట్ లీగ్‌లో ఆడటమే కాకుండా స్టార్ స్పోర్ట్స్ కామెంట్రేటర్‌గా విధులు నిర్వహించాడు. ఎంపిగా ఉన్న సమయంలో క్రికెట్‌పైనే ఎక్కువ దృష్టిపెట్టాడన్న విమర్శలు ఆతనిపై ఉన్నాయి.

## కిషన్‌వ్యవహారశైలిపై బిసిసిఐ సీరియస్

**న్యూఢిల్లీ:** స్టార్‌క్రికెటర్ ఇషాన్ కిషన్ వ్యవహార శైలిపై బిసిసిఐ సీరియస్‌గా ఉంది. అందువల్లనే ఆతడికి సెంట్రల్ కాంట్రాక్టులో చోటివ్వలేదని తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ప్రయత్నించినా అందుబాటులో లతేకపోవడం తోనే సెంట్రల్ కాంట్రాక్టు ఇవ్వకపోవడానికి ప్రధాన కారణంగా క్రికెట్ వర్గాలు చెపుతున్నాయి. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే వ్యక్తిగత కారణాలతో జట్టు నుంచి బయటకొచ్చేసిన ఇషాన్ దుబాయ్‌లో పార్టీకి వెళ్లడం సెలక్టర్లకు నచ్చలేదు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కైనా అందుబాటులో ఉంటాడని భావిస్తే దానికి దూరంగా ఉన్నాడు. మరోవైపు ఐపిఎల్‌కోసం సిద్ధం అవుతున్న విడియోలు వైరల్ అయ్యాయి. దేశవాళీ క్రికెట్ ఆడాలనిసూచించినా నిర్లక్ష్యంచేసి లీగ్‌కోసం ప్రాక్టీస్‌చేసుకోడం బిసిసిఐకి ఆగ్రహం పెంచింది. అందువల్లనే సెంట్రల్ జాబితాలో స్థానం ఇవ్వలేదని తెలుస్తోంది. జాతీయ జట్టుకు దూరంగా ఉండి మళ్లీ రావాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనన్న రాహుల్‌ద్రవిడ్ సూచలనను కూడా ఇషాన్ పట్టించుకోలేదు. ఇంగ్లండ్ సిరీస్‌కు సంప్రదించినా సరైన స్పందన రాలేదని తెలుస్తోంది. అందువల్లనే ఇషాన్‌కు సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో చోటివ్వలేదని తెలుస్తోంది.

## ఐపిఎల్‌తో రిషబ్‌పంత్ రీఎంట్రీ: గంగూలీ




**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి ఏడాదిపాటు ఆటకు దూరమైన క్రికెటర్ రిషబ్‌పంత్ ఈ ఐపిఎల్‌లో ఆడతాడని ఢిల్లీ కేపిటల్స్ జట్టు డైరెక్టర్ భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ వెల్లడించారు. పంత్‌కు మార్చి 5న జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి అనుమతి లభించే అవకాశం ఉందని, ఆ తర్వాత మార్చి 22నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్‌కోసం జట్టు కెప్టెన్‌పై మేనేజ్‌మెంట్ ఆలోచిస్తుందన్నారు. మార్చి ఐదున పంత్‌కు అనుమతి లభించనివ్వండి వెంటనే జట్టులోచేరతాడు. అప్పుడే కెప్టెన్సీ గురించి మాట్లాడతామని అతడికి సుదీర్ఘమైన కెరీర్ ఉందని, మ్యాచ్‌లవారీగా పంత్ ఆటను చూస్తామని, ఇప్పుడే అంచనా వేయలేమని గంగూలీ అన్నాడు. వికెట్‌కీపింగ్ బాధ్యతలనుంచి తప్పుకుని బ్యాటర్‌గానే పంత్ కొనసాగనున్నాడు. దీనిపై మాట్లాడుతూ జట్టులో అనేకప్రత్యామ్నాయ ఆటగాళ్లు ఉన్నారన్నారు. వికెట్‌కీపింగ్‌లో కుమార్ కశాగ్రా, రిక్కిభుయ్, షాయ్‌హోప్, ట్రిస్టన్‌స్టబ్స్ ఉన్నారు. పంత్‌ఫిట్‌గా తిరిగొస్తే జట్టుకు మరింత బలం అవుతుందని, అన్ని ఫార్మాట్లలోప్రతిభ చూపిన ఆటగాళ్లుమాజట్టులో ఉన్నారన్నాడు. అయినా పంత్ టీమ్‌లో చాలాముఖ్య మైనవాడని, ఆతడు పూర్తిసీజన్ ఆడాలని ఆశిస్తున్నట్లు గంగూలీ అన్నాడు.

---

## గూగుల్ యాక్షన్‌కు కేంద్రం రియాక్షన్..


**న్యూఢిల్లీ, మార్చి 2:** బిల్లింగ్ విధానాలను పాటించకపోవడంపై టెక్ దిగ్గజం 'గూగుల్' కొన్ని భారతీయ కంపెనీల మధ్య ఏర్పడిన వివా దం గురించి చర్చించడానికి ఐటి మంత్రి 'అశ్విని వైష్ణవ్' సోమవారం మార్చి 4 గూగుల్ ప్రతినిధులను ఆహ్వానిం చారు. సర్వీస్ ఫీజు చెల్లింపులపై వివాదాలను పేర్కొం టూ గూగుల్ భారతీయ కంపెనీ 10 యాప్‌ల ను తొలగించడానికి సిద్ధమైంది. ఇందులో భారత్ మ్యాట్రిమోనీ, జాబ్ సెర్చ్ యాప్ నౌక్రి వంటివి కూడా ఉన్నాయి. అయితే గూగుల్ చేపట్టిన ఈ చర్యకు కంపెనీలు కొంత అసహనం వ్యక్తం చేశాయి. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, గూగుల్ అధికారులతో చర్చ జరిపిన తర్వాత సానుకూలమైన ఫలితం రావచ్చని, తప్పకుండా ఈ కంపెనీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి 'అశ్విని వైష్ణవ్' తన ఆశాభావం వెల్లడించారు. భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మాట్రిమోనిడాట్‌కమ్, భారత్ మాట్రిమొని, జోడి వంటి యాప్స్ సంభావ్యతను వివరిస్తూ, భారతదేశ ఇంటర్నెట్‌కు ఇది చీకటి రోజుగా పేర్కొన్నారు. ఒక్క భారత్ మాట్రియోని మాత్రమే 50 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను కలిగి ఉందని ఆయన పేర్కొ న్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా యాప్ డెవలపర్లు నిబంధనలను ఉల్లంఘించినట్లు, ఈ కారణంగానే ఆ యాప్‌లను తొలగించనున్నట్లు స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా భారతీయ మార్కెట్లో 94శాతం




వాటాను కలిగి ఉన్న టెక్ దిగ్గజం త్వరలో ఐటి మంత్రిని కలిసిన తర్వాత ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది తెలుస్తుంది.

### ప్లే స్టోర్ నుంచి నౌకరీ, 99 ఏకర్స్ ఔట్..

**న్యూఢిల్లీ, మార్చి 2:** సర్వీసు ఫీజు చెల్లింపులపై వివాదం తలెత్తిన నేపథ్యంలో, భారత్‌లోని తన ప్లే స్టోర్ నుంచి కొన్ని యాప్‌లను గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే తమ సంస్థకు చెందిన నౌకరీ, నౌకరీ రిక్రూటర్, నౌకరీగల్ఫ్, 99ఏకర్స్, శిక్షా మొబైల్ అప్లికేషన్లను గూగుల్ డీలిస్ట్ చేసినట్లు ఇన్ఫోఎడ్జ్ లిమిటెడ్ శనివారం వెల్లడించింది. 'ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే గూగుల్ మా కంపెనీ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి తొలగించింది. మాతో పాటు ఇతర సంస్థల మొబైల్ అప్లికేషన్లు కూడా ఇదే పరిస్థితి ని ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే మా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్న యూజర్లు యథావిధిగా వాటిని వినియోగించుకోవచ్చు. ఇతర యాప్ స్టోర్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న వారికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. తదుపరి కార్యాచరణపై మేం చర్చలు ప్రారంభించాం. వీలైనంత త్వరగా గూగుల్ ప్లే స్టోర్‌లో మా యాప్‌లను పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటాం' అని బిఎస్‌ఇ ఫైలింగ్ సందర్భంగా ఇన్ఫోఎడ్జ్ వెల్లడించింది. 15-30శాతంగా ఉన్న ఛార్జీల వ్యవస్థను తొలగించాలని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆదేశాలు జారీ చేయడంతో గూగుల్ ప్రస్తుతం 11-26శాతం ఫీజును వసూలుచేస్తోంది. వీటిపై సుప్రీంకోర్టు ఎటువంటి ఊరట ఇవ్వకపోయినా, కొన్ని సంస్థలు ఫీజులు చెల్లించడం లేదని గూగుల్ పేర్కొంది. ఈ మేరకు 10 కంపెనీలపై చర్యలు చేపట్టింది. వాటి మొబైల్ యాప్‌లను ప్లే స్టోర్ నుంచి తొలగిస్తోంది. సుప్రీంకోర్టులో గూగుల్ ప్లే స్టోర్ విధానాలను సవాలు చేస్తున్న సంస్థల్లో మాట్రిమోనిడాట్‌కామ్, షాదీడాట్‌కామ్, ఇన్ఫోఎడ్జ్, అన్‌అకాడమీ, ఆహా, డిస్నీప్లస్ హాట్‌స్టార్, ట్రూలీ మ్యాడ్లీ, క్వాక్‌క్వాక్, స్టేజ్, కుటుంబ్, టెస్ట్‌బుక్ తదితర కంపెనీలు న్నాయి.




## రిలయన్స్, డిస్నీ మధ్య డీల్ ఓకే

**ముంబై, మార్చి 2:** రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీల మధ్య ఒప్పందం కుదిరింది. తమ మీడియా వ్యాపారాలైన వయాకామ్ 18, స్టార్ ఇండియా విలీనానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో విలీనం కానుంది. జాయింట్ వెంచర్‌కు రిలయన్స్ ఇండస్ట్రీస్ నేతృత్వం వహిస్తుంది. ఈ మీడియా వెంచర్‌కు ముఖేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. వాల్ట్ డిస్నీ ఉదయ్ శంకర్ వైస్ చైర్మన్‌గా ఉంటారు. ఈ ఒప్పందానికి నియంత్రణ సంస్థలు, వాటాదారుల నుంచి ఆమోదం లభించాల్సి ఉంది. 2024 చివరి త్రైమాసికంలో గానీ, 2025 తొలి త్రైమాసికానికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. విలీనం తర్వాత సంస్థ దేశంలోని దిగ్గజ వినోద రంగ సంస్థల్లో ఒకటిగా నిలవనుంది. ఈసంస్థకు స్టార్ ఇండియా నుంచి ఎనిమిది భాషల్లో 70 ఛానళ్లు, రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 నుంచి 38 ఛానళ్లు కలిపి మొత్తం 120టెలివిజన్ ఛానెళ్లు ఉన్నాయి. ఇవన్నీ ఒకే గొడుకు కింద కు రానున్నాయి. ఇవి కాకుండా డిస్నీ హాట్‌స్టార్, జియో సినిమా పేరుతో రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఉండనున్నాయి. భారత వినోద పరిశ్రమలో సరికొత్త శకానికి ఈ ఒప్పందం ద్వారా నాంది పలికినట్లు అయిందని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. తమ వ్యాపారాభివృద్ధితో పాటు దేశంలోని ప్రేక్షకులకు సరసమైన ధరకే కంటెంట్‌ను అందించడం వీలు పడుతుందని చెప్పారు.




## 98% వెనక్కి వచ్చిన రూ.2వేల నోట్లు

**ముంబై, మార్చి 2:** మే 19, 2023 నాటికి చెలామణిలో ఉన్న రూ.2వేల నోట్లలో 97.62శాతం బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రూ.2వేల నోట్ల ఉపసంహారణ 2023 మే 19న ప్రకటించారు. ఆ సమయంలో రూ.3.56 లక్షల కోట్ల విలువైన రెండువేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఫిబ్రవరి 29, 2024 సమయానికి చెలామణిలో ఉన్న మొత్తం నోట్ల విలువ రూ.8,470 కోట్లకు తగ్గిందని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ బ్యాంకు తన క్లీన్ నోట్ పాలసీలో భాగంగా అధిక విలువ కలిగిన నోట్లను చెలామణి నుంచి ఉపసంహారించుకుంటున్నట్లు ప్రకటించింది. రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడానికి, లేదా మార్చుకునే సదుపాయం అక్టోబర్ 7, 2023 వరకు దేశంలోని అన్ని బ్యాంకు బ్రాంచ్‌లలో అందుబాటులో ఉంది. అక్టోబర్ 9, 2023 నుంచి ఆర్‌బిఐ ఇష్యూ కార్యాలయాలు వ్యక్తులు, సంస్థల నుంచి రూ.2వేలు బ్యాంకు నోట్లను వారి బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేయడానికి కూడా స్వీకరిస్తున్నాయని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఇంకా దేశంలోని ప్రజలు తమ బ్యాంకు ఖాతాలకు క్రెడిట్ కోసం దేశంలోని ఏ పోస్టాఫీసు నుంచి అయినా, ఏదైనా ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా రూ.2వేల నోట్లను పంపుతున్నారని తెలిపింది. 2016లో రూ.500, రూ.1000 నోట్ల చట్టబద్ధమైన టెండర్ స్థితిని ఉపసంహారించుకున్న తర్వాత ఆర్థిక వ్యవస్థ కరెన్సీ అవసరాన్ని త్వరగా తీర్చడానికి ఆర్‌బిఐ నవంబరు 2016లో రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టింది. ఇతర డినామినేషన్లలోని నోట్లు తగిన పరిమాణంలో అందుబాటులోకి వచ్చిన తర్వాత రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టాలనే లక్ష్యం నెరవేరింది. 2018-19లో రూ.2వేల నోట్ల ముద్రణ నిలిచిపోయింది. ఇక నుంచి 2వేల రూపాయల నోట్లు చట్టబద్ధంగా కొనసాగుతున్నాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది.



# వాణిజ్యం

## అనంత్ మాటలకు ముఖేశ్ కన్నీటిపర్యంతం

**ముంబై, మార్చి 2:** భారత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ-వెడ్డింగ్ వేడుకలు గ్రాండ్‌గా జరుగుతున్నాయి. తొలిరోజు ఈవెంట్‌లో అనంత్ అంబానీ మాట్లాడారు. ఈ సందర్భంగా తన ఆరోగ్య సమస్యల గురించి చెబుతుండగా ముఖేశ్ తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. తన కోసం ఈ ముందస్తు పెళ్లి వేడుకలను మరింత ప్రత్యేకంగా చేసేందుకు తన కుటుంబం చాలా కష్టపడిందని అనంత్ తెలిపారు. 'నా జీవితం పూర్తిగా పూలపాన్పు కాదు. ఎన్నో ముళ్లు గుచ్చుకున్న బాధనూ అనుభవించా. చిన్నప్పటి నుంచి చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నా. కానీ ఆ బాధను నేను మర్చిపోయేలా నా తల్లిదండ్రులు నాకు ఎల్లప్పుడు అండగా నిలిచారు. అనుకున్నది సాధించేలా నన్ను ప్రోత్సహించారు' అని చెప్పారు. కుమారుడి మాటలకు ముఖేశ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యా లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.



## 6% పెరిగిన బుల్లెట్ హోల్‌సేల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మార్చి 2:** ఐషర్ మోటార్స్‌లో భాగమైన ప్రముఖ లగ్జరీ బైకుల తయారీ కంపెనీ రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలపరంగా కీలక మైలురాయిని చేరినట్లు ప్రకటించింది. ఫిబ్రవరిలో హోల్‌సేల్ అమ్మకాల్లో 6శాతం వృద్ధితో 75,935 యూనిట్లను నమోదు చేసినట్లు కంపెనీ తెలిపింది. గత యేడాది ఇదే కాలంలో 71,544 యూనిట్ల అమ్మకాలను జరిపినట్లు అధికారులు తెలిపారు. దేశీయ విక్రయాలు ఫిబ్రవరిలో 5శాతం వృద్ధితో 67,922 యూనిట్లుగా నమోదు కాగా, ఇది గత యేడాది ఇదే నెలలో 64,436యూనిట్లుగా ఉంది. ఫిబ్రవరి 2023లో ఎగుమతులు 7,108యూనిట్లతో పోలిస్తే ప్రస్తుతం 13శాతం పెరిగి 8,013 యూనిట్లకు చేరుకున్నాయి. కంపెనీ సిఇఒ బి గోవిందరాజన్ మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా అమ్మ కాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా కొత్త మోడళ్లను లాంచ్ చేయడం, వాటి పని తీరు బాగా ఉండ డం వల్ల ప్రస్తుత మోటార్ సైకిళ్ల బుకింగ్‌లు, రిటైల్‌లలో బలమైన వృద్ధి జరిగిందని అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో అమ్మకాల పరంగా ఆశాజనకంగా ఉన్నాము, వచ్చే యేడాదిలో కూడా ఈ సానుకూల అమ్మకాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.